ఆదివారం గత వారం రోజుల్లో జరిగిన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 329 పేజీలు: 16 వెల: 6.50

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# జిల్లాల పునర్విభజనకు ఓకే

## కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

## 17 జిల్లాలలో మార్పు, 9 జిల్లాలు యధాతథం

## కొత్త రెవెన్యూ డివిజన్లుగా బనగానపల్లె, అడ్డరోడ్డు

## అన్నమయ్యజిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్పు

## మచిలీపట్నం-హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ రోడ్డు నిర్మాణం

## మౌలికవసతులకు రూ.3లక్షల కోట్ల వ్యయం

## కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్



సోమవారం మీడియా సమావేశంలో కేబినెట్ నిర్ణయాలు వెల్లడిస్తున్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టామని, మౌలిక వసతుల కోసం దాదాపు రూ.3లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీవరకు రోడ్డువెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత ప్రభుత్వం >>2

# అన్ని ఆలయాల్లో శ్రీవారి సేవకుల విధానం



SRI NARA CHANDRABABU NAIDU

## మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్య, ఆరోగ్యశాఖలు కలిసి పని చేయాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షి ంచారు. రెవెన్యూ, వ్యవ సాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాల యాల్లో సేవలు చేసే వారిని గుర్తించి వారి జాబితాను సిద్ధం >>2

## ప్రభుత్వ సలహాదారులుగా డా.మంతెన, శ్రీధర్



సత్యనారాయణరాజు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వైద్య రంగంలో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు. మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గరచేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మ తలకు ఉపశమనమార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన ప్రకృతి చికిత్సాలయం ద్వారా వేలాది మందికి సేవ లందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు >>2

# తిరుమలలో తెలంగాణ సిఎం రేవంత్

**తిరుపతి, డిసెంబరు 29 ప్రభాతవార్త:** తిరుమల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఎపి మంత్రులు కింజరపు అచ్చంనాయుడు, పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి స్వాగతం పలికన వారిలో వున్నారు.

# టోకెన్‌లుంటేనే 'వైకుంఠం'లోకి

## ఉత్తరద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు, అసంఖ్యాక ప్రజలతో కిక్కిరిసిన తిరుమల



ముక్కోటి ఏకాదశికి సర్వాంగసుందరంగా ముస్తాబైన తిరుమల ఆలయం

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో ఆనందనిలయం ఆనుకునే ఉన్న మోక్షమార్గం వైకుంఠవాకిలి దర్శనాలకు సామాన్యభక్తులు పడిగాపులు కాస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో జారీచేసిన టోకెన్లు అందుకున్న భక్తులను స్లాట్‌ల వారీగా తిరుమలకు సోమవారం మధ్యాహ్నం నుండి అనుమతించినా వారందరూ తెల్లవారుజామున 3గంటలు స్లాట్ కలిగిన భక్తులను రాత్రి 11గంటల తరువాత కృష్ణతేజ కూడలినుండి వైకుంఠమ్-2లోనికి అనుమతించారు. కాగా మంగళవారం ఉదయం 12గంటల తరువాత దర్శనాలు కలిగిన స్లాట్ భక్తులను ఏటిజిహెచ్ కూడలి క్యూలైన్ల నుండి అనుమతించనున్నారు.నేటి రాత్రి దర్శన స్లాట్‌లు కలిగిన భక్తులను శిలాతోరణం కూడలి నుండి అనుమతించి నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లు మీదుగా వైకుంఠమ్‌లోనికి అనుమతించి ఆలయంలోకి చేరుకునేలా చూస్తారు. ఈ మధ్యలో క్యూలైన్లలో భక్తులు కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. >>2





సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు

### రెండు మండలాలతో రెవెన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు.

### ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి

**విజయవాడ, డిసెంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి:** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందని వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె గంగవరం మండలాలతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైసీఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్లు అయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యథావిధిగా రెవెన్యూ కార్యాలయం,( ఆర్డీవో ), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ప్రజలకు ఇది పెద్ద శుభవార్త అని పేర్కొన్నారు.

# జిల్లాల పునర్విభజనకు ఓకే

>> మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా మహనీయుల పేర్లను పెడుతున్నామన్నారు. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగినాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ,కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలాగా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.







తిరుమలలో పుష్పాలంకరణను తిలకిస్తున్న ఇఓ అనికుమార్ సింఘాల్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న టిటిడి ఛైర్మన్ నాయుడు, తిరుమలేశుని తెపోత్సవం

# టోకెన్‌లుంటేనే 'వైకుంఠం'లోకి

>> నిరంతరంగా మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు అల్పాహారం, కాఫీ, పాలు, అన్నప్రసాదాలు పంపిణీకి టిటిడి ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, పోలీసులు సిద్ధమయ్యారు. కాగా సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టు మెంట్లలో ఉన్న భక్తులకు ప్రశాంతంగా సాయంత్రం వరకు సర్వదర్శనం కల్పించారు. రాత్రి 7గంటల తరువాత పూర్తిగా క్యూలైన్ల లోనికి, కంపార్టుమెంట్లలోని భక్తులను అనుమతించలేదు. సాయంత్రం వరకు 37వేలమంది భక్తులకు మహాలఘువిధానంలో దర్శనం చేయించారు. ఆన్‌లైన్‌లో తొలిమూ దురోజులు నేడు, రేపు, ఎల్లుండి(30, 31, జనవరి1)కి సంబంధించి జారీచేసిన 1.79లక్షల టోకెన్లు కలిగిన భక్తులకే ఆలయంలోనికి అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు చేరుకున్నా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ దరిదాపులకు కూడా రానీయడంలేదు. తిరుమలకొండపై పూర్తిగా పోలీసులమయంగా మార్చేసిన టిటిడి సామాన్యభక్తులను ఎక్కడికక్కడ కట్టడిచేసేందుకు సిద్ధమయ్యారు. సోమవారం రాత్రికి సామాన్యభక్తులు లేక కొండ బోసిపోయింది.

**భారీగా తిరుపతిలోనే మకాంవేసిన భక్తులు:** తిరుమలేశుని ఆలయంలో ధనుర్మాసంలో నేటి నుండి జనవరి 8వరకు పదిరోజుల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులు నేడు, రేపు, ఎల్లుండి వరకు పూర్తిగా టోకెన్ ఉన్న భక్తులకే దర్శనాలు కల్పిస్తారు. అందుకు తగ్గట్లు టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లుచేశారు. సౌకర్యాలు కల్పించారు. అయితే షరామాములుగానే తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా తిరుపతికి చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ప్రైవేట్ వాహనాల్లో, మినీ లారీల్లో, వ్యాన్‌లలో ముందుగానే తిరుపతికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అయితే వీరెవరికీ జనవరి 7వతేదీ వరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు లేకపోవడంతో మరో 72గంటల వరకు పడిగాపులు కాయాల్సిన పరిస్థితితప్పదు. పైగా తమిళనాడు నుండి వచ్చిన భక్తులు తమవెంట బియ్యం బస్తాలు, గ్యాస్‌స్టౌవ్‌లు, ప్లేట్లు అన్నీ తెచ్చుకుని ఇక్కడే వంటవార్పు కూడా చేసుకునే విధంగా తయారయ్యారు. దీంతో చాలావరకు తిరుపతిలోనే భక్తులు మకాం పెట్టేశారు. ఇప్పటికే తిరుపతిలో నిండిన భక్తులతో చిన్నాచితకా లాడ్జీలు కూడా గదులు పూర్తిగా నిండిపోయాయి. 50వేలమందికిపైగా తిరుపతిలోని ఆయా కేంద్రాల వద్ద తమతమ లగేజీలతో చేరుకున్నారు. అశేషసంఖ్యలో భక్తులు రోడ్లపైనే, ఖాళీస్థలాల్లో తిష్టవేశారు. వీళ్ళంతా వారే స్వయంగా వెంట తెచ్చుకున్న భోజనాలు, అల్పాహారం, తాగునీరుపై ఆధారపడ్డారు. సోమవారం సాయంత్రానికి తిరుపతి నగరంలో బయటినుండి వచ్చిన భక్తులతో కిటకిటగా మారిపోయింది. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోకముందే తిరుపతిలో సామాన్యభక్తులకు కష్టాలు తప్పలేదు. తొలినుండి తిరుపతి, తిరుమలలో జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ప్రణాళికాబద్ధంగా పోలీసు భద్రత కల్పించడంతో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మారింది. అయితే టిటిడి అధికారులు చేసిన భారీ ఎత్తున ప్రచార ప్రకటనలు మాత్రం సామాన్యభక్తులకు చేరలేదనేది అర్థమవుతుంది.

**తిరుమలలో భారీగా విఐపిలు:** ధనుర్మాసంలో తిరుమల ఏడుకొండల వేంకన్న ఆలయంలో వేకువజామున వైకుంఠద్వార దర్శనం తెరచుకోవడంతో ,రాజ్యాంగపరిధిలోని విఐపిలు సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా జడ్జిలు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబంతో రావడం, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు భారీగా సోమవారం రాత్రికి తిరుమలకు చేరుకున్నారు. వీరందరికీ పద్మావతి అతిథిగృహాల ప్రాంతం, చివరకు నందకం, వకుళమాత విశ్రాంతి గృహాలు, నారాయణగిరి విశ్రాంతి భవనాలు కూడా గదులు కేటాయించడం విశేషం. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన పలువురు న్యాయమూర్తులు, మంత్రులు, డిప్యూటీ స్పీకర్లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, టిటిడి బోర్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులు, ఎంఎల్‌సిలు భారీసంఖ్యలో తిరుమలలో ఉన్నారు. వివిఐపిలకు కూడా సామాన్యభక్తుల గదులు కేటాయించడం మరీ టిటిడి వసతి కల్పన అధికారులకు చీవాట్లు తప్పలేదు. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు విఐపిలను సంతృప్తిపరిచేలా కార్యాచరణ అమలుచేశారు.

**తెల్లవారుజామున తెరచుకున్న వైకుంఠద్వారాలు:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాన్ని వేకువజామున 1.45గంటలకు శాస్త్రోక్తంగా తెరిచారు. ముందుగా స్వామివారికి ఏకాంతంగా నిత్యకైంకర్యాలు నిర్వహించి ,ప్రోటోకాల్ ప్రముఖులను అనుమతించారు. ఆ తరువాత మంత్రులు, ప్రజాప్రతినిధులను ఉదయం 4.30గంటలకు దర్శనాలు పూర్తిచేయించారు. ఉదయం 5గంటలకు టోకెన్ కలిగిన భక్తులను ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనం కల్పించారు. టిటిడి భారీగా ఏర్పాట్లుచేసింది.

## వారం - వర్జ్యం

**30-12-2025, మంగళవారం**

**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, పుష్యమాసం, దక్షిణాయణం**

**హేమంత ఋతువు, శుక్లపక్షం**

దశమి ఉ.7.50, ఏకాదశి తె.5.01

భరణి రా.3.56, పూర్వాషాఢ కార్తె

వర్జ్యం : మ.2.42-4.08

దు.ఉ.8,50-9.35

శుభసమయం : ఉ.6.30-7.30

రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సకుటుంబ సమేతంగా దూర ప్రాంత ప్రయాణాలు చేస్తారు. మొంకితనం కన్నా సర్దుకుపోవటమే మేలు.

**వృషభం:** వ్యక్తిగత సమస్యల నుండి బయట పడతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్త్రలాభం.

**మిథునం:** నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. ఎదుటివారి విషయంలో జోక్యం వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:** రాజకీయం, పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు ధనలాభం.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు ముమ్మరం చేస్తారు. వస్తు కొనుగోలు.

**తుల :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు. ఆస్తివివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు.

**వృశ్చికం:** దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతులు, విదేశీపర్యటనలు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహనసౌఖ్యం.

**మకరం:** నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారితీస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. సోదరుల కలయిక.

**మీనం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఈయేడాది నేరాలు తగ్గుముఖం

### చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. ఏపీలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినప్పటికీ అనుకున్న లక్ష్యాలకు చేరలేదన్నారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. గ్రామస్థాయిలో పోలీసులు చేపట్టిన చర్యలతో మహిళలపై హింస, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని వివరించారు. సైబర్ క్రైమ్స్ బాగా పెరిగాయని వెల్లడించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ , గంజాయిని ఇతర రాష్ట్రాల నుంచి రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్ రేట్ చాలా తగ్గిందన్నారు. మహిళలకు రక్షణ, మత్తుపదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతికత ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసుల చర్యలు ఉంటాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2రోజుల వర్క్‌షాపు ఉంటుంది. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. కీలక కేసులు కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేదించారో వివరిస్తాం. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే, వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు. సురక్షి తమని కొందరు మావోయిస్టులు ఏపీలోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల నియంత్రణకు ప్రాధాన్యమిచ్చామన్నారు.

**హిడ్మా ఎన్ కౌంటర్‌ను పోలీస్‌శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేం:** హిడ్మా ఎన్ కౌంటర్‌ను పోలీస్‌శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకలైట్ల కార్యకలాపాలపై దృష్టి పెట్టామని డీజీపీ తెలిపారు. ఇటీవల కీలక వ్యక్తులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని.. అనేక మందిని అరెస్టు చేసి జైలుకు పంపామన్నారు. సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఏపీ పోలీసులకు ప్రధాన సవాలు అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్, గంజాయి వేరే రాష్ట్రాల నుంచి రవాణా తగ్గించటంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన ప్రజలకు ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోతే డబ్బు రికవరీ అసాధ్యంగా మారుతోందని వివరించారు. పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్‌లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్‌గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్ షాపు ఉంటుందని డీజీపీ వివరించారు. ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. చట్టానికి అందరూ సమానమేనని వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. **పేకాట క్లబ్బుల నిర్వాహకులపై పీడీ యాక్ట్‌లు:** పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్‌లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్ గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పేకాట క్లబ్‌లు నిర్వహించడం నేరమని అందుకే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు. పేకాట క్లబ్బులు హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని జూదాలు నిర్వహించకూడదన్నారు. ఇటీవల నిందితులను రోడ్లపై నడిపంచడంపై డీజీపీ స్పందించారు. కోర్టులో హాజరు పరిచే సమయానికి పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో లేవని.. దీంతో కొన్ని చోట్ల నిందితులను నడిపిస్తూ కోర్టుకు తీసుకువెళుతున్నారని వివరణ ఇచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలనే లక్ష్యంతోనే పోలీసులు పని చేస్తున్నారని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## 'అనంత'టిడిపి అధ్యక్షుడిగా బాలరాజు బాధ్యతలు

**అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పూల నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన కార్యదర్శి, ఇతర జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కార్యాలయానికి వచ్చారు. ముందుగా కార్యాలయంలో పూల నాగరాజు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపన అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు పూల నాగరాజు, శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుని స్థానంలో కూర్చుని బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆయనకు బాధ్యతలు అప్పజెప్పాడు. అనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు పూల నాగరాజు తొలి సంతకం నూతన కార్యాలయం ఏర్పాటు కోసం చేశారు. జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం నిర్మించే ప్రతిపాదన ఉన్న నేపథ్యంలో స్థల సేకరణ, ఇతర వాటి కోసం కలెక్టర్ ను కలిసేందుకు తొలి సంతకంపై ఆ పత్రం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు అధ్యక్ష, కారదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు, టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులును కలిశారు. అలాగే కమ్మభవన్ లో పార్టీ సీనియర్ నాయకులు సరిపుటి సూర్యనారాయణ, నాగన్న ఇతర పెద్దలతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.

## గ్రామ పంచాయతీల విభజన, విలీనానికి తాత్కాలిక బ్రేక్

### కోర్టు కేసులు, జనగణన, పాలకవర్గ పదవీకాలం ప్రధాన కారణాలు

### రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీల విభజన, విలీన ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసే దిశగా ప్రభుత్వం కీలక న్ణియం తీసుకునే అవకాశం ఉంది. పంచాయితీల పాలకవర్గాల పదవీకాలం ముగియక ముందే విలీన ప్రతిపాదనలపై కీలక సవరణలు తీసుకురావాల్సిన పరిస్థితి కానీ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, అలాగే రాబోయే జనగణన ప్రక్రియను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అయితే, పంచాయితీ పాలకవర్గాల పదవీకాలం ఇంకా కొనసాగుతుండటం వల్ల మధ్యలో విలీనాలు చేపట్టడం సరైంది కాదన్న అభిప్రాయం. పలు పరిపాలనా, చట్టపరమైన సవరణలు పరిశీలనలో ఉండటం ఈ అన్ని అంశాలను సమీక్షించిన తర్వాతే...విభజన లేదా విలీన ప్రక్రియను కొంతకాలం నిలిపివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప ్పటికే కొన్ని గ్రామపంచాయితీలు విభజన లేదా విలీనానికి సంబంధించి తీర్మానాలు కూడా ఆమోదించాయి. ఆయా తీర్మానాలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో పంచాయితీకమీషనర్ కార్యాలయానికి పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ఫైళ్ళను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం...రెండు రోజుల్లో గ్రామపంచాయితీల విభజన, విలీన ప్రక్రియ వాయిదాకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పంచాయితీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విభజన, విలీన ప్రక్రియపై మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం ఇవ్వనున్నట్లు సమాచారం. అలాగే గ్రామీణ పరిపాలనలో మార్పులు, సిఫార్సుల అమలు, చట్టపరమైన సవరణలపై కూడా సమీక్ష జరిగే అవకాశం ఉంది.

## ప్రభుత్వ సలహాదారులుగా డా.మంతెన, శ్రీధర్

>> వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్‌కు కూడా కీలక పదవి:** ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్‌రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్ర సారం, ప్రజలతో ప్రభుత్వకార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్‌రావు ప్రముఖ కార్టూనిస్ట్‌గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు.ఓ దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు. మంతెన సత్యనారాయణ రాజు, పోచం పల్లి శ్రీధర్‌రావు ఇద్దరూ రెండేళ్లపాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహద పడతాయని భావిస్తున్నారు.

## అన్ని ఆలయాల్లో శ్రీవారి సేవకుల విధానం

>> చేయాలన్నారు. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రొత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే.కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి. **ధాన్యం కొనుగోళ్లలో ఫిర్యాదులు రాకూడదు:** భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. క్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల

# 3 నుంచి 'తెలుగువారి అనురాగసంగమం'

గుంటూరులో మూడురోజులపాటు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు - 20 ఎకరాల విస్తీర్ణంలో ఐదు ప్రధాన వేదికలు - వేదికల ద్వారాలకు మహాకవులు, కళాకారుల పేర్లు - శ్రీసత్యసాయి స్పిరిట్యువల్ సిటీలో భారీ ఏర్పాట్లు - హాజరుకానున్న మారిషస్ అధ్యక్షుడు, 52 దేశాల నుంచి ప్రతినిధులు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషకు పెద్దపీట వేయడం ప్రభుత్వం, ప్రజల బాధ్యత. దీని దృష్టిలో పెట్టుకుని తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్ లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షి స్తున్నారు. 10 ఎకరాల్లో 5 వేదికలు: మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శనల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 52 దేశాలతో పాటు మన దేశంలోని వివిధ తెలుగు సంఘాలకు ఆహ్వానాలు పంపారు. రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం: ఈనాడు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు పేరుతో "రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం" ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పుస్తకాలు, హస్తకళలు, ప్రాచీన తెలుగు వైభవానికి సంబంధించిన అంశాలు ఉంచుతారు. ప్రధానవేదిక ప్రాంగణం ముందు భాగంలో రామోజీరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేదిక ద్వారాలకు కళాకారుల పేర్లు: అందుబాటులో ఉన్న మొత్తం ఐదు సభా వేదికల ద్వారాలకు సినారె, దాశరథి, దాసరి నారాయణరావు తదితర తెలుగు కవులు, కళాకారులు, సినీ దిగ్గజాల పేర్లను పెడుతున్నారు. భోజన శాలలకు డొక్కా సీతమ్మ, పింగళి వెంకయ్య, డాక్టర్ పి.వి.జె.రాజు వంటి ఎందరో మహనీయుల పేరిట ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. జనవరి 4వ తేదీన మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ఈ కార్యక్రమానికి హాజరై మంచి సందేశం ఇస్తారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. మారిషస్‌లో ఎక్కువమంది తెలుగువారు ఉండడంతో ఆహ్వానించామని గజల్ శ్రీనివాస్ చెప్పారు. అంతేకాకుండా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పూర్వపు సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులు, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి నలుగురు గవర్నర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్రాల ఎంపీలు సైతం హాజరవుతారని గజల్ వివరించారు. తెలుగుభాష అభ్యున్నతి, పరిరక్షణకు విశేష కృషి చేసిన సంస్థలు, ప్రతిభావంతులకు 80 పూర్ణకుంభ పురస్కారాలు, 40 విశిష్ట పురస్కారాలతో పాటు జీవన సాఫల్య పురస్కారాలనూ ప్రదానం చేయనున్నారు. వెయ్యిమంది కవులతో అమరావతికి సహస్ర కవితా నీరాజనం సమర్పించనున్నారు. దీనికితోడు పండితులతో సైతం అవధానం సాగనుండటం విశేషం. మొత్తం 25,000 మందితో కార్యక్రమాలు: వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో తెలుగు భాషపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు.



ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్

## మారిషస్ దేశాధ్యక్షుడు శ్రీ ధరమ్ గోకుల్ రాక

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ, గుంటూరు ప్రాంగణంలో జరుగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు మారిషస్ దేశాధ్యక్షులు శ్రీ ధరమ్ గోకుల్ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. 4 జనవరి 2026 ఉదయం 10 గంటలకు జరిగే తెలుగు వెలుగు సభకు ముఖ్య అతిథిగా సతీ సమేతంగా విచ్చేసి తెలుగు మహా సభలలో ఆయన సందేశం ఇవ్వనున్నారు. ప్రపంచ తెలుగు మహా సభలకు ఒక దేశాధ్యక్షులు రావడం ఇదే ప్రథమమని, మన ఆంధ్ర ప్రదేశ్ కు ఇది ఎంతో గౌరవమని డా.గజల్ శ్రీనివాస్ అన్నారు.



## జనవరి 10న పిఎస్ఎల్‌వి సి - 62 రాకెట్ ప్రయోగం

### - షార్‌లో ప్రారంభమైన సన్నాహాలు



రాకెట్‌ను అనుసంధానిస్తున్న దృశ్యం

**సూళ్లూరుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త** ఒకపక్క విజయాలు, మరోపక్క విజయ పరంపరలు.. ఇలా ఇస్రో ఘనకీర్తి దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రయోగ విజయాల స్ఫూర్తితో ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట వేదికగా జనవరి 10వ తేదీన పిఎస్ఎల్‌వి సి-62 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్2 విజయం తర్వాత చేపడుతున్న మరో ప్రయోగమిది. ఈ ప్రయోగం డిసెంబర్ చివరి వారంలోనే జరగాల్సి ఉన్నప్పటికీ ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం కొంత ఆలస్యంగా జరగడంతో ప్రస్తుత పిఎస్ఎల్‌వి సి-62 ప్రయోగం జనవరి 10వ తేదీకి వాయిదా పడింది. ఈ ప్రయోగం ద్వారా ఇఓఎస్ ఎన్1 ఉపగ్రహంతో పాటు ఓ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహం, అమెరికాకు చెందిన మరో చిన్న ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌వి సి-62 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇఓఎస్ ఎన్1 ఉపగ్రహం వ్యవసాయం, వాతావరణం, భూపరిశీలన, నీటి వనరుల అన్వేషణ తదితర అంశాలపై అధ్యయనం చేసి డేటాను భూమికి చేరవేస్తుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని వ్యాబ్ (వెహికల్ అసెంబుల్ బిల్డింగ్) మూడు దశలకు సంబంధించి అనుసంధాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 26వ తేదీన బెంగళూరు నుంచి శాటిలైట్ భారీ భద్రత నడుమ శ్రీహరికోటకు చేరుకుంది. శాటిలైట్ ప్రిపరేషన్ బిల్డింగ్‌లో ఉంచి తుది పరీక్షలు ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు అయిన వెంటనే రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. నూతన సంవత్సరంలో ఇస్రో ప్రప్రథమంగా చేపడుతున్న మరో ప్రయోగం ఇది.



రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) 2025పై సమావేశమైన మంత్రివర్గ ఉప సంఘం

## న్యాయశాఖ మరింత పటిష్టం

### ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం చర్యలు : మంత్రి ఫరూక్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) 2025" ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది.సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు.సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు.. న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమావేశంలో మాట్లాడుతూ . కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమైన, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం 2025" ( ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ )పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు.అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షి ంచి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షి ంచడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుమంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుపరి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి సూచించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉప సంఘానికి తెలియ జేయాలని కార్యదర్శి ని ఆదేశించారు.

## యేడాది కావస్తున్నా, తిరుపతిలో 'వైకుంఠ' తొక్కిసలాట కేసులో ఏమి తేల్చారో?

### - తప్పిదాలపై ఇంకా స్తబ్దుగా కమిషన్ నివేదికలు!

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది జనవరిలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు కల్పించే సమయంలో 2025 జనవరి8వతేదీ రాత్రి తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఎవరి తప్పిదమనేది నేటికీ మిస్టరీ తేలడం లేదు. ఈ ఘటనలో అప్పట్లో ఏకంగా తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల కౌంటర్ల ప్రాంతంలో బందోబస్తు విధుల్లో ఉన్న తిరుపతి నగరక్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి ఎస్వీగోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిని అదేరోజు సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఇంకా అక్కడ విధుల్లో ఉన్న అప్పటి టిటిడి జెఇఓ గౌతమి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ శ్రీధర్‌పై తక్షణం బదిలీ వేటుపడింది. ఆ తరువాత ఈ తొక్కిసలాటఘటనకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే కారణమని పలువురు క్షతగాత్రులైన బాధితులు స్విమ్స్,రుయా ఆస్పత్రుల్లో చికిత్స పొందిన సమయంలోనే సిఎం చంద్రబాబుకు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ఘటనలో జనవరి 8వతేదీ రాత్రి విశాఖ పట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్ల పాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని (47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45)అర్థాంతరంగా ప్రాణాలుయకోల్పోయిన ఉదంతం విదితమే. మరో 50మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఈ విషాద ఘటన జనవరిలో దక్షిణ భారతదేశంలోనే పెద్ద దుమారం రేపింది. ఈ కేసులో కీలక విషయాలు వెలుగులోకి తీసుకురావడానికి, ఇంకా బాధ్యులైన పోలీస్, రెవెన్యూ, టిటిడి విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తిని విచారణ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. ఆయన నేతృత్వంలోని కొందరు సిబ్బంది ఏకంగా ఐదునెలలు తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్ నుండి విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, అప్పటి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహారచారి, పూర్వ జెఇఓ గౌతమి, పూర్వ సివిఎస్ఓ శ్రీదర్‌లను పలు దఫాలుగా విచారణ చేశారు. దీనిపై ప్రత్యేక నివేదిక రూపొందించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణాలు తీసిందనేది బాధితుల ఆరోపణలు. విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి ఎదుట తమ వాదన వినిపించారు. ఈ ఏడాది జనవరిలో వైకుంఠద్వార దర్శన టోకెన్లకోసం తెలుగు రాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్రల నుండి భారీగా భక్తులు తరలివచ్చిన సంగతి తెలిసిందే.

## అంటువ్యాధుల నియంత్రణకు రాష్ట్ర స్థాయి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంటువ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఈ టాస్క్ ఫోర్స్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

మొత్తం 24 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. జాతీయ స్థాయి వైద్య సంస్థ నిపుణులు, రాష్ట్ర పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, వ్యవసాయ శాఖ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో అంటువ్యాధులు (డెంగీ, మలేరియా, డయేరియా టీబీ, లెప్రసీ)ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు, అకస్మాత్తుగా వ్యాధులు వ్యాప్తి చెందిన సందర్భాలలో తక్షణమే చేపట్టవలసిన నియంత్రణ చర్యలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి వ్యూహాత్మక ప్రణాళిక (స్ట్రాటజిక్ ప్లాన్) రూపొందిస్తుంది. ఆసుపత్రుల సన్నద్ధత, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ విధులు , తదితర అంశాల గురించి ఈ ప్రణాళికలో పొందుపరచనున్నారు . ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై రాష్ట్రంలో అంటువ్యాధుల కేసుల స్థితిగతులు, అమలవుతున్న నియంత్రణ చర్యలు, ఇతర సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తుంది.

## సిఎం చంద్రబాబునాయుడుకి మా ప్రాంత ప్రజానీకం ఆజన్మాంతం రుణపడి ఉంటాం

### : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 29,** ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా ప్రజలకు తాను వెన్నంటి ఉంటానంటూ ఆవేదనను గుర్తించి.. కలువాయి, రాపూరు, సైదాపురం, మండలాలను యధావిధిగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తూ.. నిరుద్యోగ యువతకు భరోసాగా.. కృష్ణపట్నం పోర్టు, పారిశ్రామికవాడల పరిధిలోని చిల్లకూరు, గూడూరు, కోట మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో విలీనం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నేటి మంత్రివ్గ సమావేశం ద్వారా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం. నెల్లూరు జిల్లా ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ చారిత్రాత్మక నిర్ణయం చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.

## స్థానిక ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ కావాలి : ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త** అతిత్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు వన్‌సైడ్ కావాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కీలకం అన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన పాదాభివందనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు అధిష్టానం తప్పక గుర్తింపు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో మరే ఇతర నియోజకవర్గానికి లేనివిధంగా సిఎం చంద్రబాబునాయుడు పదవులు సైతం కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, స ంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు చేస్తున్న మంచిని వివరించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు 2024తర్వాత అనే రీతిలో సిఎం చంద్రబాబు చొరవ చూపుతూ కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మలచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

## కొత్త సంవత్సరం సందర్భంగా మద్యం విక్రయ సమయాల పొడిగింపునకు అనుమతి

**విజయవాడ డిసెంబర్ 31. ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ , ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదికను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతులను అనుసరించి ఏ4 మద్యం దుకాణాలు డిసెంబర్ 31, 2025, జనవరి 1, 2026 రాత్రుల్లో అర్ధరాత్రి 12.00 గంటల వరకు మద్యం విక్రయించవచ్చు. అలాగే 2బీ (బార్లు), సి 1 (ఇన్‌హౌస్), ఈపిఐ(ఈవెంట్ పర్మిట్), టీడీ1 (ఇన్‌హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం విక్రయించడానికి, రెస్టారెంట్ సర్వీస్‌లకు అనుమతి పొందాయి. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలులో ఉన్న విధానానికి అనుగుణంగా ఈ సడలింపు ఇవ్వబడిందని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం లేదా అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులలో స్పష్టం చేసింది.

# తిరుమల సమాచారం

## గోవిందనామస్మరణలతో మార్మోగిన కొండ



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం భక్తులు తరలి రావడంతో మంగళవారం ఉదయం గోవిందనామస్మరణలతో తిరుమల మార్మోగింది. ఆన్‌లైన్‌లో ఇప్పటికే టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు రావడంతో స్లాట్ల వారీగా అనుమతించారు. ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్న భక్తులు భక్తితో పులకించారు. టిటిడి అత్యుత్సాహం, ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంతో చాలావరకు భక్తులు దర్శనానికి రావడానికి సాహసం చేయలేదు,క్యూలైన్లను, భక్తులను క్రమబద్ధీకరించడంతో ప్రశాంతంగా దర్శనాలు చేసుకునేలా చూస్తున్నారు. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు దర్శనానంతరం ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు.

## అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం ముందు తిరుమలకు వచ్చిన ప్రముఖులు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణారెడ్డి, కర్నాటకమంత్రి మల్లికార్జున, ఎంపి డాక్టర్ ప్రభమల్లికార్జున, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,చాంపియన్ చిత్రం బృందం రోషన్,మహేశ్, అనస్వరరాజన్, మాజీ ఎంపి లింగయ్య వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పటిష్ట వ్యూహం.. పక్కాప్రణాళికలతో ప్రశాంతంగా తిరుమల

### - వైకుంఠ ద్వార దర్శనాలకు భక్తులు సిద్ధం



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం జారీచేసిన ఆన్‌లైన్ టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకోవడంతో అంతటా ప్రశాంతవాతావరణం నెలకొంది. సోమవారం రాత్రికి నేటి ఉదయం ఇడిప్ స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులు చేరు కోవడంతో వారంతా వైకుంఠమ్ 2క్యూలైన్లోకి వెళ్ళారు. ఈ క్యూలైన్లను సోమవారం రాత్రి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణతో కలిసి అనేక ప్రాంతాలను తనిఖీ చేశారు. భక్తులను నియంత్రించడమేగాక ప్రశాంతావాతావరణం నెలకొల్పారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తిరుమలకు భారీగా చేరుకున్నారు. సాయంత్రం 6గంటలకు వణికిస్తున్న చలికి సామాన్యభక్తులు గోవింద గోవింద నామంతో ఆలయం వద్ద అలంకరణలతో ముగ్ధులయ్యారు. తిరుమల,తిరుపతిలో పక్కావ్యూహంతో, పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు,పోలీసు అధికారులు కసరత్తుతో వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించి , క్యూలైన్లు ఏర్పాటు, పోలీసు,టిటిడి విజిలెన్స్ సిబ్బంది నియామకంతో భక్తులకు సాఫీగా క్యూలైన్లోనికి చేరుకుంటున్నారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించేలా చూస్తున్నారు. ఎక్కడా ఏ చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంలో చాలావరకు భక్తులు ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకోలేక దర్శనానికి రావడానికి సాహసం చేయలేదనేది తెలుస్తోంది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తొలినుండి పక్కా వ్యూహంతో క్యూలైన్లను, భక్తులను క్రమబద్ధీకరించడంలో అంతా సాఫీగా నడుస్తోంది.విఐపిలు భారీగానే తరలిరావడంతో గదులు దొరకని భక్తులు ఆలయం ముందు భాగంలో, ప్రత్యేక షెడ్లలో వసతిపొందారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం. 112/2025-26 తేది: 22.12.2025
అనకాపల్లి (R&B) డివిజన్‌లో 01 పని కొరకు రూ.3.81 లక్షల మొత్తానికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ యొక్క జారీ తేది: 31.12.2025 మ.3.00గం. నుండి 19.01.2026 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి.
DIPR.NO. 18559/CL/ADVT/1/1/2022-23 తేదీ: 29.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.08/2025-26, తేది: 26.12.2025
గ్రా.నీ.స & పా. శాఖ, పర్యవేక్షక ఇంజనీరు వారిచే పెందుర్తి మండలం, పినగాడి గ్రామానికి చెందిన వేపగుంట జంక్షన్ నుండి పినగాడి జంక్షన్ వరకు రోడ్డు విస్తరణలో మేగాద్రిగెడ్డ వంతెన నుండి పినగాడి గ్రామనివాసాల వరకు పైపులైన్లు, వాల్వ్‌ల మార్పు చేయుట కొరకు అంచనా విలువ: రూ.44.00 లక్షలతో టెండర్లు పిలువబడమైనది. టెండరు షెడ్యూళ్ల లభ్యత చివరి తేది: 05.01.2026, సా.4.00 గం.ల వరకు. వివరాలు: http://www.apeprocurement.gov.in, ఫోన్: 9100120800.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, విశాఖపట్నం
DIPR.No.18569/CL/Advt/1/1/2022-23, తేది: 29.12.2025

PUB/1674
పత్రికా ప్రకటన
భారత ప్రభుత్వం
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
రైల్వే భద్రతా కమిషన్
29.12.2025న విజయవాడ (BZA) డివిజన్ యొక్క VSKP BZA సెక్షన్‌లో ఎలమంచిలి (YLM) స్టేషన్ వద్ద TR NO 18189 (TATA-ERS) UP ఎక్స్‌ప్రెస్‌పై అగ్ని సంఘటనకు సంబంధించిన విషయమై చట్టబద్ధమైన విచారణ చేపట్టబడుతుంది.
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి సికింద్రాబాద్, దక్షిణ మధ్య రైల్వే రైలు భద్రతా కమిషనర్ శ్రీమతి మాధవి, పై సంఘటనకు సంబంధించిన చట్టబద్ధమైన విచారణను 31.12.2025 మరియు 01.01.2026న "ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్ (ETTC), విజయవాడ" వద్ద నిర్వర్తిస్తారు.
పై ప్రమాదానికి సంబంధించిన ఎరుకగల ప్రజానీక సభ్యులు మరియు అక్కడితో సంబంధించిన ఆ విషయాలతో తెలిసినవారు మరియు సాక్ష్యం ఇవ్వదలచిన కోర్కెగల వారు విచారణ యొక్క తేదీన పై ప్రదేశం వద్ద ఆ విధంగా చేయవచ్చును. లేదా ఈ క్రింది అధికారయుత చిరునామాకు ఆమెకు లిఖితపూర్వకంగా వ్రాయవచ్చును.
ది కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, సౌత్ సెంట్రల్ సర్కిల్, రైల్ నిర్మాణ్ భవన్, సరోజినీ దేవీ రోడ్, సికింద్రాబాద్ 500025 లేదా వారిని ఫోన్ నంబర్ 040-27820104 పై కాంటాక్ట్ చేయవచ్చును.
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
వారిచే జారీ చేయబడింది
దక్షిణ మధ్య రైల్వే
A2130

AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD.
Project Office, Rayapudi, Amaravati, AP - 522 237
Employment Notification No.2/2025, Dt. 29.12.2025
Notification is hereby issued for engagement of services in AGICL, Amaravati on contract basis. Online application is available in the APCRDA & AGICL website in careers tab and can be submitted from dt.30.12.2025 to dt.18.01.2026. For further details, please visit https://crda.ap.gov.in & www.agicl.org

| Sl. No | Name of the Post | Nos |
|---|---|---|
| 1 | Chief Financial Officer | 1 |
| 2 | Company Secretary | 1 |
| 3 | Chief Business Officer | 1 |
| 4 | Investment Lead | 1 |
| 5 | Sr. Executives- Investment Promotion | 2 |
| 6 | Executive- Investment Promotion | 2 |
| 7 | Finance Expert | 1 |
| 8 | PPP Expert | 1 |
| 9 | Manager Marketing | 1 |
| 10 | Sr. Exe (Content writer, Advertisement and Communication - PR) | 3 |

Sd/- Managing Director, AGICL, Amaravati.

30-12 pg4.qxd:30-12 pg4.qxd 1/1/02 5:56 AM Page 1



వార్త

వినడంలో మనిషి తొందరపడాలి. కానీ మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

# మేధో వలసలను ఆపలేమా!

కొందర్ని తమ దేశం బహిష్కరించవచ్చు. ఒక దేశాన్ని కొందరు తృణీకరించవచ్చు. కానీ మేధస్సు లేమితనం మందకొడి జనం ఉన్నంత కాలం ఆయా దేశాలు మన జాలవు. ఇలాంటివి గుర్తించిన పాలకులు మాత్రం ఇతర దేశాల నుంచి మేధావులను తెచ్చుకుంటుంటాయి. ప్రపంచంలో ఈ అంశాలపై చిత్ర విచిత్రమైన పరిస్థితులు దాపురించాయి. తాజాగా పాకిస్థాన్ నుంచి మేధో వలస ప్రారంభమైంది. తాజా అంశాలను పరిశీలిస్తే పాకిస్థాన్ నుంచి మేధావులు తమ సొంత దేశాలకుతిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఆ దేశంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులను బేరీజు వేసుకుని డాక్టర్లు, ఇంజినీర్లు, అక్కౌంటెంట్లు అక్కడ ఉండలేక వేరే దేశాలకు లేదా తమ సొంత దేశాలకు వెళ్తున్నారన్న సమాచారం లభించింది. గత రెండేళ్లుగా చాపకింద నీరులా వలసలు ప్రారంభమయ్యాయి. ఫలానా కారణం అని చెప్పకుండా మంచి ఆఫర్లు వచ్చాయనో, మానసికంగా అక్కడ ఉండలేకపోతున్నామనే భావనతో బయటికి వచ్చేస్తున్నారు. ఇంటి బెంగ మరి కొందరికి. పాకిస్థాన్‌లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం, రాజకీయ అస్థిరత, భవితపై అపనమ్మకంతో 'పాక్‌కు స్వస్తి చెబుతున్నాయి. గత రెండేళ్ల కాలంలో పాకిస్థాన్ నుంచి ఐదువేల మందికి పైగా డాక్టర్లు,11వేల మంది ఇంజినీర్లు, 13వేల మంది అక్కౌంటెంట్లు తరలివెళ్లిపోయారు. మేధస్సు కలిగిన విదేశీయులను మాత్రమే అమెరికా ఉంచుకోవాలనుకుంటోంది. అలాంటి సుగుణాలేమీ లేని వారిని నజరానాలు ఇచ్చి మరీ పంపేస్తోంది. కాగా పాక్ నుంచి ఖాళీ చేస్తున్న మేధో యువత కారణంగా దేశ భవిత ప్రశ్నార్థకమవుతోంది.వీటితోపాటు సౌదీ అరేబియా సంగతి చూద్దాం. ఈ యేడాది అత్యధికంగా భారతీయులను స్వదేశానికి డిపోర్ట్ చేసిన ఘనత ఆదేశానిది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఇటీవల రాజ్యసభకు సమర్పించిన నివేదిక ఎన్నో సంచలన వివరాలను బయటపెట్టింది. 2025లో ప్రపంచ చిత్రపటంలోని 81 దేశాలు దాదాపు 24,600 మందిభారతీయులను ఇంటికి పంపేసింది. బతిమాలో, బామాలో హెచ్చరించో బెదిరించో అన్నది ఇక్కడ అప్రస్తుతం. సౌదీ అరేబియా నుంచి 11 వేల మంది భారతీయులు ఏమయితేనేం వెనక్కి వచ్చేసారు. అమెరికా నుంచి డిపోర్ట్ అయిన భారతీయులు 3,800మంది. అందరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే కాదు,విద్యార్థులు ప్రైవేట్ ఉద్యోగులూ ఉన్నారు. సైబర్ ముఠాలతో సంబంధముండి కేసుల్లో చిక్కుకున్న 1,469 మందిని నిర్దాక్షిణ్యంగా భారత్‌కు పంపేసింది.వీరిలో ఎక్కువమంది తెలుగువారే ఉండటం దురదృష్టకరం. వీసా కాలపరిమితి తీరడం, లేదా పొడిగింపు అనుమతి, వెసులుబాటుల్లేక, అనధికార ఉద్యోగాలు చేస్తూ దొరికి పోయిన వారు స్వగ్రామాలకు తిరిగి రావాల్సి వచ్చింది. గల్ఫ్‌దేశాల నుంచి ఇలా వచ్చిన వారిలో ఎక్కువమంది విద్యార్థులు. ఈ యేడాది యుకె 170 మందిని, ఆస్ట్రేలియా 114 మంది, రష్యా 82 మంది, అమెరికా 45 మంది భారతీయుల్ని మాత్రమే భారత్‌కు పంపేసింది. కానీ 'డాలర్ డ్రీమ్స్'లో పడి దొడ్డిదారిన ఆయా దేశాల్లోకి వెళ్లిన వారికి తిప్పలు తప్పడంలేదు. ఇలాంటివి ఎవరూ ప్రోత్సహించకూడదు. ఇటీవల అమెరికాఅధ్యక్షుడు భారతీయుల్ని వెనక్కి పంపిన విధానంలో భారతీయులు ఆక్రోశం చెందారు. అక్రమ వలసలపై కఠిన చర్యల కారణంగా తమ ఉనికిని బయటకు తెలియకుండా కాలక్షేపం చేసినవారు కూడా అమెరికా విదేశాంగ శాఖకు దొరికిపోయారు.ప్రత్యేక సైనిక విమానంలో 'డిపోర్టు'చేసింది. కొన్ని సందర్భాల్లో వలసదారులు కాళ్లకు సంకెళ్లు తప్పలేదు. అంత అమానవీయ పరిస్థితులలో బయటపడ్డారు. ఇంటిముఖం చూశారు. పాకిస్థాన్ మనకు దాయాది దేశమైనందున ఇటీవల పహల్గాం ఉగ్రవాదదాడి అనంతరం ఆ దేశం ఇతరత్రా భారత్ అనుకూల దేశాల నుంచే కాక దాదాపు ఎక్కువ దేశాలు పాక్‌ను పక్కన పెట్టాయి. ఆ దేశం ఆర్థిక చక్రం మందకొడిగా తిరుగుతోంది. ఎవరు ఎలాఆదుకున్నా గట్టెక్కే పరిస్థితి లేదు. ఇలాంటి స్థితిలో భారత్ పాక్‌ల మధ్య ఎలాంటిస్థాయి యుద్ధమొచ్చినా పాకిస్థాన్ ఏమవుతుందో అంచనా చేయగలిగిన మేధావులే వలస వెళ్లిపోతున్నారు.దీనివలన పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ముప్పు తప్పదనే అంచనాలున్నాయి. ఈ వలసలతో ఆరోగ్యం, ఇంజినీరింగ్ ఫైనాన్స్ వంటి కీలక రంగాలు బాగా దెబ్బతిన్నాయి.పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పైచిందులేస్తూ వ్యవహరిస్తున్న తీరు కూడా అక్కడ మనుగడ సాగిస్తున్న మేధావులలో ఆగ్రహం వ్యక్తమైంది.రాబోయేకాలంలో అక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకుని వల సల బాటపట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్థాన్ తరచుగా జరిగే ఇంటర్నేట్ షట్‌డౌన్‌ల కారణంగా యేటా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. దాంతో దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ముఖ్యంగా వైట్‌కాలర్ ఉద్యోగుల నుంచి భవిష్యత్ కోసం పాకిస్థాన్‌ను వీడాలని నిర్ణయించుకున్నారు. ఒకానొక దశలో ఈ వలసలపై వ్యాఖ్యానిస్తూ పాక్ ఆర్మీచీఫ్ ఆర్మీజనరల్ ఆఫ్ పాకిస్థాన్ మునీర్ వ్యాఖ్యలు ఎంతోవ్యంగ్యంగా వినవస్తుతున్నాయి. ఈ బ్రెయిన్ డ్రెయిన్‌ను అంతర్జాతీయ సమాజానికి పాక్ఇస్తున్న బహుమతి అనే ధోరణిలో 'బ్రెయిన్ డ్రెయిన్'గా అభివర్ణిస్తుంటే మేధావి వర్గాలు మునీర్ అహంభావపు మాటల్ని నిరసిస్తున్నారు.కొసమెరుపు ఏమిటంటే పాక్ నుంచి వైట్‌కాలర్, అసంఘటిత నైపుణ్య కార్మికులతోపాటు బిచ్చగాళ్లు కూడా ఆ దేశంలో ఉండటానికి ఇష్టపడటం లేదు.

పూలకు సూర్యకాంతి ఎంత ముఖ్యమో, మానవాళికి చిరునవ్వు అంతముఖ్యం.



అడిసన్

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



జియోర్జ్ ఎలియట్

# ప్రజావాక్కు



## సమన్వయమే సుసంపన్న పాలన

ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ప్రధానమంత్రి ఆలోచనాత్మకమైనదిగా, దిశానిర్దేశకంగా ప్రశంసించడం దేశ పరిపాలనా వ్యవస్థలో సహకార సమాఖ్య భావన ఎంత కీలకమోమరోసారి స్పష్టంచేసింది.కేంద్రం–రాష్ట్రాల మధ్య బలమైన అనుసంధానం ఉన్నప్పుడే పాలన ఫలప్రదంగా ఉంటుందన్న సత్యాన్ని ఈ సమావేశం ప్రతిబింబించింది. ప్రధాన కార్యదర్శులు రాష్ట్రపరిపాలనకు మెదడు లాంటవారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే విధానాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే బాధ్యత వారిపైనే ఉంటుంది. ఈ నేపథ్యంలో వారితో నేరుగా సంభాషణ జరపడం ద్వారా, కేంద్రంఆదేశాలకే పరిమితంకాకుండా,భాగస్వామ్య పాలన వైపు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. సమావేశాల్లో పాలనా సంస్కరణలు, సేవల సమర్థ పంపిణీ, పరిపాలనా సామర్థ్యం వృద్ధి వంటి అంశాలపై జరిగిన చర్చలు కాలానికి తగినవే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

తెలుగు రాష్ట్రాలప్రభుత్వాలు ప్రయాణికుల రక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను నిరంతరము పర్యవేక్షి స్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనా లపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి.ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.ప్రభుత్వాలు రోడ్డుప్రమాదాలు పున రావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పు డు తనిఖీలు చేపటాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలనుఅతిక్రమిస్తున్నపైవేటుట్రావెల్స్ యాజమాన్యలను కఠినం గా శిక్షి ంచాలి. ప్రభుత్వాలు సురక్షి త రవాణాకై రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి.

- కె.రామకృష్ణ, నల్గొండజిల్లా

## వైభవం రావాలి !

దేశవ్యాప్తంగా 2024 -25 విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని ప్రభుత్వ పాఠశాలలు 5149 ఉన్నట్లు, వీటిలో అత్యధికంగా తెలంగాణాలోనే 2081 ఉన్నట్లుగా కేంద్ర విద్యాశాఖ ఇటీవల పార్లమెంటుకు సమర్పించిన ఓ నివేదికలో పేర్కొంది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలకు వైభవం వచ్చేలా చేయాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

## న్యూ ఇయర్ వేడుకలలో అప్రమత్తంగా ఉండాలి

యువత డిసెంబర్ 31రాత్రి సంబరాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2025లో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2026 నూతన సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగు పెట్టాలని యువత ఆశిస్తూ నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటారు. సంబరాల సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి. అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడే అవకాశాలు ఉంటాయి.వీటన్నిటిని దృష్టిలోపెట్టుకుని యువత బాధ్యతగా శాంతియుతంగా సంబరాలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకునేలా చూడాలి.

- మిద్దె సురేష్,నాగర్ కర్నూల్ జిల్లా

## ఉపాధి హామీ స్ఫూర్తి పోకూడదు

సామ్రాజ్యవాద విధానం అవలంబించే నేటి ప్రపంచంలో చుక్కానిలా తీసుకొచ్చిన ఉపాధిహామీ స్ఫూర్తి పోకూడదు అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలుడ్యూరబుల్ అస్సెట్స్ మీద దృష్టి పెట్టాలి. పండ్ల తోటలు మీద దృష్టి పెట్టాలి. తెలంగాణలో పండ్ల తోటల వృద్ధి, కూరగాయాల తోటలు అభివృద్ధి చేయాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఏ లక్ష్యం తో ని అయితే ఉపాధి హామీ ప్రవేశ పెట్టబడిందో ఆ లక్ష్యం చేరాలి. ఇప్పుడు రాష్ట్రాలు చేయాల్సింది ఏమిటి సంక్షేమం పేరుతో అప్పులు తెచ్చి పప్పు బెల్లంలాగా పంచకుండా 40 శాతం నిధులు కేటా యించి పలవంతమైన ఉపాధి హామీ తెలంగాణలో సాధ్యం అని చూపాలి. ఇలా చేయడం వల్ల రైతులు లేదా కూలీల జీవన ప్రమాణ స్థాయిలు పెంచవచ్చు..

- భారత అవినాష్, జనగామ

## పెరుగుతున్న వాయు కాలుష్యం

దేశంలో మహా నగరాలు వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుని ఉన్నాయి. దేశరాజధాని అందులో ప్రధానంగా ఉంది. పౌరులు తమ సొంత జీవన ప్రదేశాలను విడిచి వెళ్లలేరు. నివారణ చర్యలుకాగితాలమీదే ఉన్నంతకాలం వ్యక్తులబాధ్యత ,ఇంగితం ఉండదు. ప్రకృతి రక్షణ, అవసరాల నియంత్రణ మరచిపోతే తెలియకుండానే హానికర వాయువులు ప్రవేశించి వింత వ్యాధులు ప్రబలి, వైద్యానికి నోచుకొని దుస్థితి వస్తుంది. ఇది ఏ రీతిలో మనిషికి గొప్పతనం. అభివృద్ధి చేసే దిశలో ఏ రంగమైన దాని ప్రతికూలతలు సమాంతరంగా చూడాల్సిందే. ఈ విషయంలో ఆచరణ వివక్ష రహితంగా ఆదేశాలు ఉండాలి.

- బి. మేఘనాదం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భార్యలకు పదవులు, భర్తలకు అధికారాలు!

*గత మూడు పర్యాలుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా, గతంలో సుచేతా కృపాలాని, శీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, వసుంధర రాజే, ఉమాభారతి, రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అంతెందుకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం సీతక్క,కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి, స్వతహాగా నిర్ణయాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవం గాదా! కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారినీ స్వంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికి నిదర్శనమో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు. క్రమంగా అర్థమవుతుంటాయి. వారికీ ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజ్యాంగం వరంగా ఎవరి హక్కులను కాలరాయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతిఒక్కరిపైఉన్నది. ఇకనైనా మార్పురావాలి.*

డా.పోలం సైదులు

గ్రామపంచాయతీలకు సర్పంచ్ నియామకాలు జరిగిపోయాయి. డిసెంబర్ 22న అధికారికంగా ప్రమాణస్వీకారాలుచేసి గ్రామ నూతన పాలకుల కొలువుదీరారు.1992లో 73వ రాజ్యాంగ సవరణ, ఆర్టికల్ 243డి ప్రకారం స్థానిక సంస్థల్లో మహిళలకు33శాతం రిజర్వేషన్ కల్పించగా, దానిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నివిభాగాల్లో మహిళా రిజర్వేషన్ 50శాతానికి పెంచి అమలు చేస్తున్నారు. దీని వల్ల సగంమంది మహిళలు గ్రామపంచాయతీలకు నాయకత్వం వహిస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 6వేలకుపైగా మహిళలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. అందులో జనరల్ స్థానాలలో 2446, బీసీ మహిళల స్థానాలు 942,ఎస్సీ మహిళల స్థానాలు 908, ఎస్టీ మహిళలు 1434 స్థానాలు పొందగా, అందులో అత్యధికంగా నల్గొండజిల్లాలో 404 మహిళా సర్పంచ్ స్థానాలుండడం గమనార్హం. పూర్వం ఆడవారంటే వంటింటికే పరిమితం, వారిపై చులకన భావన ఉండేది. అలాగే ఆడశిశువులను కనడానికి, చదివించడానికి శ్రద్ధ వహించేవారుకాదు. అలాంటి వివక్షత నుండి కాలక్రమేణా వచ్చిన మార్పుల వలన నేడు మహిళలు అన్నిరంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు పొందుతున్నప్పటికి ఇంకా అక్కడక్కడా కొంత వివక్షతకు గురవుతున్నారనడంలో నిజం లేకపోలేదు. ఆనాడు భారతీయ మెదటి మహిళా అధ్యాపకురాలుగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే మొదలుకొని, నేటి వాస్తవిక సమాజంలో ఎందరో మహామణుల కృషి ఫలితంగా నేడు వారికంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకోవడమే గాకుండా 'మాకెవరుసాటి మాకు మేమేసాటి' అనేలా మగవారుచేసే ప్రతిపనిని చేస్తూ నిరూపిస్తున్న తరుణం. ఒక్కరంగంలో కాకుండా ప్రతిరంగంలోకి ప్రవేశించి మహిళసత్తా అంటే ఏంటోనని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శమహిళలెందరో ఉన్నారు. అలాగే సాహిత్యరంగంలో సైతం ఎందరో మహిళలు ఎన్నో రచనలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుంటున్న దాఖలాలున్నాయి. ఇవియే కాకుండా విభిన్నరంగాలలో మహిళామణులు తమకంటూ ఒకస్థానాన్ని ఏర్పరచుకొని మేముసైతం అనిచెప్పే సందర్భంలో ప్రస్తుత మహిళలోకమున్నది. ప్రత్యేకంగా పాలకవర్గంలో మహిళామూర్తులు ఆదర్శవంతమైన పాలన గావించి తమ ధైర్యసాహసాలను చెప్పకనే చెప్పడం జరిగింది. అలాంటి సందర్భంలో గ్రామీణప్రాంతాలలో దానికి విరుద్ధంగా జరుగుతుందని చెప్పడంలో ఎలాంటి అబద్ధం లేదు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ల కారణంగా ఎన్నికైన మహిళా వార్డుమెంబర్లు, సర్పంచులు, రాజకీయ నాయకులు అవకాశం రాకపోవడంతో వారిభార్యలను, తల్లులను ఎన్నికల బరిలో దిగబెట్టి, ఆయా స్థానాలను చేజిక్కించుకోవడం జరిగింది. కానీ వారిని కేవలం సంతకాలకే పరిమితం చేసి,వారిస్థానాలలో భార్యచాటు భర్తలా అధికారాలను చెలాయించడం జరుగుతుందంటే మహిళలకు మగవారిచ్చే గౌరవం ఏపాటిదో తెలియకనే తెలుస్తుంది. కార్యాలయాలలో ఎన్నికకాబడిన మహిళామణులున్నా కూడా ఏదైనా అవసర నిమిత్తం వెళ్లితే, ముందుగా వారిభర్తను లేదా కుమారుడిని కలిసి విషయంచెప్పి అనుమతి తీసుకుంటేగానీ పనికానీ పరిస్థితి దాపురించిందంటే అతిశయోక్తిలేదు. బయటి ప్రపంచానికి మగవారికి సమానంగా గౌరవిస్తున్నట్లు చట్టాలు చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో చేసేపని దేనికిసూచియో అర్థంకానీ పరిస్థితి. ఎందరో ఆదర్శ మహిళలు పోరాడి,



రాజ్యాంగపరంగా వారికంటూ స్థానాలుండాలని పోరాడితే ఇలాంటి అవకాశాలు పొందడం జరిగింది. కానీ చివరికి అధికార చెలాయింపు, నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ వారికీ లేకపోవడమనేది బాధాకరం. ప్రస్తుత సమాజంలో చాలా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నదంటే కారణం ఆ కుటుంబ బాధ్యతలను మహిళామణులు లేదా భార్యభర్తలిద్దరు కలిసి చూసుకోవడ మనేది నగ్నసత్యం.అలాంటి తరుణంలో పూర్తిగా నిర్ణయ బాధ్యతలు వారికే ఇస్తే గ్రామాన్ని సైతం బాగుపరుస్తారు కదా! ఎందుకీ ఈ ఆడచాటు మగపెత్తనం?అనే అనుమానం కలగకమానదు. అంటే రాజ్యాంగపరంగా వారికంటూ అవకాశాలిస్తూ,వాటిని మగవారు చేతులోకి తీసుకోవడం సరైనపద్ధతేనా? ప్రభుత్వాలు వీటిపైదృష్టి కేంద్రీకరించి సరైనచర్యలు తీసుకోని,వారికీ ప్రత్యేక శిక్షణలిస్తూ, స్వతహాగా నిర్ణయం తీసుకునేలా, వారితరుపున మగపెత్తనం లేకుండే విధంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఇలాచేయని యెడల స్థానిక సంస్థలలో ఆడవారికి ప్రత్యేక రిజర్వేషన్స్‌వలన ఎలాంటి ఫలితం లేదని గ్రహించాలి. కావున ఎన్నికలలో గెలిచిన మహిళలకు పూర్తిగా స్వేచ్ఛ ఉండేలా, వారిపై వారి కుటుంబ సభ్యుల నియంత్రణ లేకుండేలా, కార్యాలయాలలో ఆడచాటు మగపెత్తనం ఉండకుండా చర్యలు తీసుకుంటూ మహిళలకు వచ్చిన రిజర్వేషన్స్‌ను గౌరవిస్తూ, సహకరించే విధంగా ప్రభుత్వాలు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంటికి దీపం ఇల్లాలు' అంటారు. ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళల నిర్ణయాలే శిరో ధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయనడం సైతం జగమెరిగిన సత్యం.వారికి పూర్తి స్వేచ్ఛనిస్తే రుజువు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ ప్రధానిగా పగ్గాలుచేపట్టి, ఒక మహిళాశక్తి ఏంటో నిరూపించలేదా? ప్రతిభా పాటిల్ దేశప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి)గా విధులు నిర్వహిస్తే, ప్రస్తుతం ద్రౌపదిముర్ము విధులు నిర్వహించడంలేదా? గతంలో సుష్మాస్వరాజ్ ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయ లేదా? నిర్మలా సీతారామన్ ప్రస్తుత దేశ ఆర్థికమంత్రిగా సేవలందించడం లేదా? గత మూడు పర్యాలుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా, గతంలో సుచేతా కృపాలాని, శీలాదీక్షిత్,మాయావతి, జయ లలిత, వసుంధర రాజే, ఉమాభారతి,రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అంతెందుకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం సీతక్క,కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు.అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరోఉన్నారు.ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి, స్వతహాగా నిర్ణయాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవంగాదా!కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారినీ సొంత నిర్ణయాలుతీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికి నిదర్శనమో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు. క్రమంగా అర్థమవుతుంటాయి. వారికీ ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజ్యాంగం పరంగా ఎవరి హక్కులను కాలరాయ కుండా చూసుకో

# పర్యావరణ పరిరక్షణ ఎన్నికల ప్రచారాస్త్రం కావాలి

మహమ్మద్ ఆరిఫ్

దేశ, రాష్ట్ర పాలకులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ప్రత్యేకంగా సమ్మిట్‌లు నిర్వహిస్తూ ప్రపంచ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామిక వేత్తలతో ఉదారంగా వ్యవహరిస్తున్నారు. వందలు, వేల ఎకరాలు కేటాయిస్తున్నారు. అందుకోసం వ్యవసాయ భూములు, నివాస స్థలాలను సేకరించడమే కాకుండా అడవులనూ అప్పనంగా అప్పగించేస్తున్నారు. దీంతో పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతున్నది. అభివృద్ధి పర్యావరణ పరిరక్షణను సరిసమానంగా చూడకపోవడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. పరిస్థితులు మరింత దిగజారుతుండడంతో ప్రజలు ఇప్పుడిప్పుడే మేల్కొంటున్నారు. అయితే అధికారంలోకి రావడానికి హామీల వరద పారించే జాతీయ, ప్రాంతీయ పార్టీలు పర్యావరణ పరిరక్షణను ఎన్నికల్లో ప్రధాన హామీగా ఎందుకు ప్రకటించడంలేదు అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతున్నది.ప్రపంచ టాప్ టెన్ కాలుష్యనగరాల్లో ఐదు నుంచి ఏడువరకు నగరాలు భారత దేశంలోనే ఉండడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ నగరాల్లో నమోదవుతున్న ఏక్యూఐ స్థాయిలు ప్రజారోగ్యానికి తీవ్రముప్పుగా పరిణమిస్తున్నాయి.పారిశ్రామిక కాలుష్యం వల్ల రాజస్థాన్‌లోని బివాడిలో 300 నుంచి 400 మధ్య ఏక్యూఐ నమోదు అవుతున్నది. దేశ రాజధాని ఢిల్లీలో అయితే శీతాకాలంలో ఏక్యూఐ 400నుంచి 500వరకు చేరుకుంటున్నది. వాహనాల పొగ, నిర్మాణ ధూళి, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే పొగమంచు ఆ నగర గాలిని ప్రమాదకరంగా మారుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్, నోయిడా నగరాల్లో కూడా ఏక్యూఐ తరచూ 250 నుంచి 350 మధ్య ఉంటున్నది. హర్యానాలోని గురుగ్రామ్, ఫరీదాబాద్ నగరాల్లో వేగవంతమైన పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా ఏక్యూఐ 200 నుంచి 300 మధ్య కొనసాగుతున్నది. దీంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నా.. పాలకులు తగినంత చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ప్రపంచంలోనే అతి పురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళి పర్వతాలపై కేంద్ర నిర్ణయాలు, వాటిని సుప్రీం కోర్టు ఆమోదించడం ఇటీవల తీవ్ర చర్చనీయాంశమైంది. ఆరావళి పర్వతాలు ఉత్తర భారతానికి ఊపిరితిత్తుల్లాంటివి. ఈ కొండలు రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల్లో వాతావరణ సమతుల్యను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి.అయితే గనుల తవ్వకాలు, నిర్మాణ ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో జరుగుతున్న మార్పులు పర్యావరణవేత్తలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణానికి జరుగుతున్న హానిని గుర్తించిన ప్రజలు రాజస్థాన్ లోని జైపూర్, ఉదయ్‌పూర్, హర్యానాలోని గురుగ్రామ్‌లో శాంతియుత నిరసనలు చేపట్టారు.ముఖ్యంగా జెన్ జీ (యువత) బయటకు వచ్చి నిరసనలు తెలపడమే కాకుండా సేవ్ ఆరావళి హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంచేస్తూ నిరసన తెలుపుతున్నది. వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా మహమ్మారిలా విస్తరిస్తున్నది. శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, పిల్లల్లో అస్తమ కేసులు పెరుగుతున్నాయి. నగరాల్లో పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. అయితే ఇవన్నీ ఎన్నికల రాజకీయాల్లో పెద్ద అంశాలుగా మారడం లేదు. రోడ్లు, వంతెనలు, పరిశ్రమల అభివృద్ధి గురించి పెద్ద హామీలు వినిపిస్తున్నాయే కానీ ఆ అభివృద్ధి వల్ల వచ్చే కాలుష్యాన్ని ఎలా నియంత్రిస్తామన్న స్పష్టమైన ప్రణాళికలు కనిపించడం లేదు. రైతు, ఉద్యోగం, కులం, మతం వంటి అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుండగా పర్యావరణం ప్రభావం చూపే అంశంగా రాజకీయ నేతలు భావించడం లేదు.పర్యావరణ పరిరక్షణ ఫలితాలు ఐదేళ్లలో కనిపించవు. అవి దీర్ఘకాలంలో మాత్రమే తెలుస్తాయి. అవి ప్రజలను ఎలా ప్రభావితం చేయగలుగుతాయి అనే ప్రశ్నలు రాజకీయ నాయకుల నుంచే వినిపిస్తున్నాయి.అందుకే ఐదేళ్లలో ఫలితం చూపించలేని హామీలపై రాజకీయ పార్టీలు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంత మందికి రుణమాఫీ చేస్తాం? ఎన్ని ఉచిత పథకాలు ఇస్తాం? ఏకులానికి ఎంత రిజర్వేషన్ కల్పిస్తాం? అనేఅంశాలపై ఉన్న శ్రద్ధ,మీ పిల్లలకు స్వచ్ఛమైన గాలిని, కలుషితం లేని నీటిని అందిస్తాం అనే అంశాలు రాజకీయ పార్టీలకు, నాయకులకు కనిపించడంలేదు. అయితే ఐదేళ్ల కాలపరిమితితో ఆలోచించే నేతలకు దీర్ఘకాలిక దృష్టి లేకపోవడం అసలు సమస్య. అంతేకాకుండా పారిశ్రామికవేత్తల విరాళాలపై నడిచే రాజకీయ వ్యవస్థ. పర్యావరణ చట్టాలను కఠినతరం చేయడానికి వెనకాడుతున్నది. ప్రజల డిమాండ్లలో మార్పు వస్తేనే.. రాజకీయ పార్టీల ప్రాధాన్యతల్లో మార్పు వస్తుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలతో కూడిన స్పష్టమైన హామీలు ఇచ్చే నేతలు, పార్టీలకు ప్రజలు మద్దతు తెలిపితే రాజకీయ పార్టీలు,నాయకుల్లోనూ మార్పు వచ్చే అవకాశముంటుంది. తద్వారా పర్యావరణ పరిరక్షణ జరిగి.. భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుంది.ఓటర్లు ప్రశ్నిస్తేనే రాజకీయాలు మారుతాయి. అయితే ఆ మార్పు ఆలస్యమైతే దాని మూల్యం దేశమొత్తం చెల్లించాల్సి ఉంటుంది.అయితే అభివృద్ధి, పర్యావరణం రెండూ పరస్పర విరుద్ధమైనవి కావని రాజకీయ వ్యవస్థ గ్రహించాల్సిన

# ఆరావళి శ్రేణిని రక్షించే దిశగా కేంద్రం

డా.ఎ. భాగ్యరాజ్

భూమి చరిత్రకే సాక్ష్యం ఆరావళి పర్వత శ్రేణులు. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన పర్వత వ్యవస్థలలో ఒకటి. హిమాలయాలకన్నా పురాతనమైనవి ఆరావళి పర్వతాలని సుమారు 250 కోట్ల ఏళ్ల క్రితం ఏర్పడ్డాయని చెబుతారు. ఇవి గుజరాత్‌లో ప్రారంభమై రాజస్థాన్, హర్యానా మీదుగా ఢిల్లీవరకు సుమారు 700కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. థార్ ఎడారిలోని ఇసుక తుఫానులు, ఎడారి విస్తరణ గంగా మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, యుపి వ్యాపించకుండా ఇవి సహజ రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలో అత్యధిక కాలుష్యం ఉన్నప్రాంతాలకు ఇవి 'గ్రీన్ లంగ్స్' లాంటవి. ఇవి గాలి నాణ్యతను పెంచడమే కాకుండా భూగర్భజల మట్టాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆరావళి శ్రేణి కేవలం సహజ అవరోధమే కాదు. వ్యవసాయం, జీవనోపాధికి మద్దతు ఇచ్చే చంబల్, సబర్మతి వంటి ప్రధాన నదులకు కూడా మూలం. ఈ పర్వతాలు రాగి, జింక్, సీసం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మకరానా పాలరాయి వంటి ఖనిజాలకు నిలయం. తాజ్ మహల్ నిర్మాణానికి వాడిన రాయి కూడా ఇక్కడిదే.అందుకే మైనింగ్ మాఫియా దృష్టి ఈ పర్వతాలపై ఉంది. వాటిని కాపాడాల్సిన కేంద్రం రూల్స్ మార్చి మైనింగ్ మాఫియాకు సహకరిస్తోందన్న విమర్శలను ఎదుర్కొంటోంది. చుట్టుపక్కల ప్రాంతం కంటే కనీసం 200 మీటర్ల ఎత్తులో ఉన్న భూస్వరూపాలను మాత్రమే ఆరావళిలో భాగంగా పరిగణిస్తారని పేర్కొంటూ సుప్రీంకోర్టు నిర్వచనాన్ని ఆమోదించింది. దీనితో ప్రజల్లో వ్యతిరేకత రావడంతో కేంద్రప్రభుత్వం డిసెంబరు 24న ఆరావళి పర్యావరణ వ్యవస్థ దీర్ఘకాలిక రక్షణకు పర్వతశ్రేణిలో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయడంపై పూర్తి నిషేధాన్ని ప్రకటించింది. ఆందోళనకు కారణాలు ప్రపంచంలోని అత్యంత పురాతనమైన పర్వతాల్లో తొంబై శాతం పర్వతాల కేటగిరీలోకి రావని అటవీశాఖ, కేంద్రం తేల్చేసింది. అక్కడ మైనింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పర్యావరణవేత్తలు, కాంగ్రెస్ ఇతర పార్టీలు, అక్కడి ప్రజలుఆందోళన చేపట్టారు. సమాచారం వేగంగా తెలుసుకునే శక్తి, సోషల్ మీడియా ప్రభావం, ప్రశ్నించే ధైర్యం, అధికారాన్ని భయపడని తత్వం, ఈ తరం యువకులల్లోనేఉంది, అందుకే ఫలితం అందరి సహకారంతో కేంద్రం దిగివచ్చింది. సుప్రీం కోర్టుఎం.సి.మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2002) కేసు తీర్పు



లో ఆరవళి పర్వతవ్యవస్థ మొత్తం మైనింగ్కు పూర్తిగా నిషేధం అని చెప్పింది. 2009 తీర్పులో ఫరీదాబాద్- గురుగ్రామ్-మేవాట్ ప్రాంతాల్లో ఆరవళి శ్రేణిలో మైనింగ్ను పూర్తిగా నిషేధిస్తూ కోర్టు పర్యావరణ హానిని తీవ్రంగా ఖండించింది.అంటే చట్టం ప్రకారం ఆరవళి రక్షి త భూభాగం. కానీ గత నవంబర్ నెలలో ఆరావళి పరిరక్షణపై సుప్రీంకోర్టు వరుస విచారణలు చేపట్టింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్ను అరికట్టడంలో విఫలమైనందుకు రాజస్థాన్,హర్యా నా ప్రభుత్వాలపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.శాస్త్రీ యంగా పర్వతాల సరిహద్దులు నిర్ధారించే వరకు కొత్త మైనింగ్ లీజులు ఇవ్వకూడదని స్పష్టంచేసింది. కేంద్ర ప్రభు త్వం ప్రతిపాదించిన 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తుఉంటే అది పర్వతం కాదు అనే వాదనను కోర్టు సమర్థిస్తూ, కొన్ని షరతులు పెట్టింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినేలా ఏ నిర్ణయం ఉండకూడదని చెప్పింది. మైనింగ్ వల్ల ఇప్పటికే మాయమైన 31 కొండల విషయంలో కోర్టు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆప్రాంతాల్లో తిరిగి అడవులను పెంచాలని ఆదేశించింది. ఆర్థిక ప్రయోజనాల కంటే పర్యావరణ రక్షణే ప్రాధాన్యతని, ఆరావళి ధ్వంసమైతే ఉత్తర భారత దేశానికి నీటి ఎద్దడి ఎడారీకరణ ముప్పు తప్పదని హెచ్చరించింది. కానీ ఈతీర్పు ప్రకృతికి విరుద్ధమైనది. చుట్టుపక్కల ప్రాంతం కంటే కనీసం 100మీటర్ల ఎత్తులో ఉన్న భూస్వరూపాలను మాత్రమే ఆరావళిలో భాగంగా పరిగణిస్తారని పేర్కొంటూ సుప్రీం కోర్టు ఇటీవల ఒక కొత్త నిర్వచనాన్ని ఆమోదించింది. కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో కూడిన ప్రయత్నాల ద్వారా దృఢమైన రక్షణలో ఉన్నాయని, ఇందులో అన్ని రాష్ట్రాలలో ఆరావళి పర్వత శ్రేణిపూర్తి శాస్త్రీయ మ్యాపింగ్, మైనింగ్ కార్యకలాపాలపై స్థూల స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా,రక్షి త ఆవా సాలు, జలవనరులు, పులుల కారిడార్లు వంటి పర్యావరణ సున్నితమైన ప్రాంతాలలో మైనింగ్ను కఠినంగా నిషేధించ డం వంటివి ఉన్నాయని చెబుతోంది. పారిశ్రామికవేత్తలపైన ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదు. ఆరావళి ప్రాంతం సున్న పురాయి, పాలరాయి, ఇసుకరాయి, రాగి, జింక్ టంగ్స్టన్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంది. చారిత్రాత్మకంగా ఈ వనరులు ఈ ప్రాంతాన్ని ఒక మైనింగ్ కేంద్రంగా మార్చాయి. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలకు,నిర్మాణ అవసరాలకు దోహదపడింది. 1975 నుండి 2019 మధ్య రాజస్థాన్లోని ఆరావళి శ్రేణి కొండలలో 7.6 (5,772.7 చదరపు కిలోమీటర్లు) కోల్పోయింది, ఈ నష్టంలో గణనీయమైన భాగం అక్రమ క్వారీయింగ్ వల్లే జరిగింది. ఆరావళి పర్వతాలని కాపాడటం అంటే మన నీటిని కాపాడటం, మన ఊపిరిని కాపాడటం, భారతదేశ భవిష్యత్తును కాపాడటం, ఆరావళి పర్వతాలు కూలితే మనభవిష్యత్తు ప్రశ్నార్థక కమోతుంది.

30-12Pg5.qxd:30-12Pg5.qxd 1/1/02 5:59 AM Page 1





# మహారాష్ట్రలో పవార్ గ్రూపులు ఒకే బాట!

## స్థానిక ఎన్నికల్లో కలిసే పోటీ అంటున్న నేతలు

**ముంబయి, డిసెంబరు 29:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన పవార్ కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రిచించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని అజిత్ పవార్ స్వయంగా ప్రకటించారు. పవార్ పరివార్ (కుటుంబం) మళ్లీ కలిసింది అని ప్రకటించారు. జనవరి 15న జరగబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు పవార్ ఫ్యామిలీ కూడా ఒక్కటి కావడంతో మహా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. మహారాష్ట్రలో తమ పట్టును నిరూపించుకోవడం కోసమే అటు పవార్ కుటుంబ ఇటు ఠాక్రే కుటుంబాలు ఒక్కటి అయ్యాయి. నిజానికి ముంబయి మున్సిపల్ ఎన్నికలే కాకుండా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో శివసేనకు మంచి పట్టు ఉన్న సంగతి తెలిసిందే. శివసేన చీలిపోయిన తర్వాత మహారాష్ట్ర సీఎంగా ఏక్‌నాథ్‌షిండే రావడం తదనంతరం ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ బిజెపికి మద్దతు పలికి ఉప ముఖ్యమంత్రిపోస్టు రాబట్టుకోవడం వంటిపరిణామాలనేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో అనిశ్చితి నెలకొంది. మరోపక్క బిజెపి బలపడుతున్నదని గ్రహించిన ఈరెండు పార్టీలు తమ మద్దతులేకుండా గెలిచే అవకాశం వారికి ఇవ్వకుండా ఉండేందుకే మళ్లీ ఈ గ్రూపులన్నీ ఒక్కటి అవుతున్నట్లు కనిపిస్తోంది. ఇక కాంగ్రెస్ పరిస్థితి చెప్పాల్సి వస్తే ఇప్పటికీ ఆ పార్టీకి మరింతగా ఆక్సిజన్ అందాల్సి ఉంది. స్థానిక ఎన్నికల్లో పట్టును నిలుపుకుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికలనాటికి కొంత మెరుగుపడుతుందన్న భావన ఆపార్టీ కేడర్‌లోనే వ్యక్తం అవుతోంది.

# ఆరావళి.. పాత ఉత్తర్వులపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ఆరావళి పర్వతాలకు సంబంధించి గతంలో జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. స్థానిక భూమి ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకుమించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాసనం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జె.కె. మహేశ్వరి, ఎ.జి. మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆరావళి పర్వతాలకు సంబంధించి నిపుణుల కమిటీ నివేదికతోపాటు సుప్రీంకోర్టు పరిశీలనలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని గమనించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం, సిఫార్సులు లేదా న్యాయపరమైన ఆదేశాలను అమలు చేయడానికి ముందు మరింత స్పష్టత అవసరమని పేర్కొంది. పర్యావరణ కార్యదర్శి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశించింది.

నాలుగు రాష్ట్రాల సిఎస్‌లను ఈ కమిటీలో సభ్యులుగా నియమించుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ ముప్పునకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. కొత్త కమిటీ నివేదిక వచ్చే వరకు నవంబరు 20న ఇచ్చిన తీర్పును నిలిపివేస్తున్నట్లు న ర్వో... న్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది. ఈ అంశంపై తగిన వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, హర్యానాల రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసఇంది. ఈ "కమిటీ సిఫార్సులు, ఈ కోర్టు ఆదేశాలను నిలిపివేయడం అవసరమని తాము భావిస్తున్నాం. ఈ కొత్త కమిటిని ఏర్పాటు చేసే వరకు ఈ స్టే అమలులో ఉంటుంది" అని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ ఎజి మసిహ్ సభ్యులుగా ఉన్న త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు తాజా తీర్పును కేంద్ర ప్రభుత్వం స్వాగతించింది.



**పర్యావరణ కార్యదర్శి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు**

**సభ్యులుగా ఢిల్లీ, హార్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల సిఎస్‌లు**

**త్రిసభ్య ధర్మాసనం ఆదేశాలు**

**కేంద్రం, 4 రాష్ట్రాలకు నోటీసులు**

**విచారణ జనవరి 21కి వాయిదా**

ఆరావళి పర్వతాల పరిరక్షణకు కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పునరుద్ఘాటించారు.

ఆరావళి పర్వతాల సమస్యను అధ్యయనం చేసేందుకు కొత్త కమిటీని నియమించడాన్ని ఆయన స్వాగతించారు.

సుప్రీం నిర్ణయంపై అటు కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని

రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లోట్, ఎంపి జైరాం రమేష్ తెలిపారు.

# భారత ప్రభుత్వానికి లలిత్‌మోడీ క్షమాపణలు..



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** మనీలాండరింగ్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ బ్రిటన్‌కు పరారైన ఐపిఎల్ ఫౌండర్ లలిత్ మోడీ భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పారు. ఇటీవల విజయ్ మాల్యాతో కలిసి చేసుకున్న పార్టీలో లలిత్ మోడీ మాట్లాడుతూ తాము అతిపెద్ద పలాయన వాదులమంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. దీంతో లలిత్‌మోడీ, విజయ్‌మాల్యా దేశాన్ని మోసం చేసి, పారిపోవడమే కాకుండా విదేశాల్లో భారత్‌ను బహిరంగంగా అపహాస్యం చేస్తున్నారని నెటిజన్లు మండిపడ్డారు. దీనిపై లలిత్‌మోడీ స్పందిస్తూ తాను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని తనకు భారత ప్రభుత్వం అంటే చాలా గౌరవం ఉందని పేర్కొన్నారు. కాగా బ్యాంకులను మోసం చేసిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ దేశం నుంచి పరారై లండన్‌లో ఉంటున్న విజయ్ మాల్యా 70వ పుట్టినరోజు ఇటీవల జరిగింది. దీనికి హాజరైనా లలిత్ మోడీ మాల్యాతో వీడియో తీసుకుంటూ తాము అతిపెద్ద పలాయనవాదులుగా నిలిచామని వ్యాఖ్యానించారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ 'లెట్స్ బ్రేక్ ద ఇంటర్నెట్ డౌన్ ఇన్ ఇండియా ఎగెయిన్' అని క్యాప్షన్ పెట్టారు. లలిత్ మోడీ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

# సెంగార్‌ను విడుదల చేయొద్దు

## ఉన్నావ్ అత్యాచార కేసులో ఢిల్లీ హైకోర్టు - ఉత్తర్వులపై సుప్రీం స్టే

**- అతడికి మరణశిక్ష విధించాలని బాధితురాలి డిమాండ్**



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** 2017 ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సింగ్ సెంగార్‌కు జీవిత ఖైదును నిలిపివేసి, బెయిల్ మంజూరు చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. 'ఒక దోషి లేదా విచారణలో ఉన్న వ్యక్తిని విడుదల చేసేటప్పుడు, ఆ వ్యక్తులను విచారించకుండా ఈ కోర్టు సాధారణంగా అటువంటి ఉత్వర్వులను నిలిపివేయదని తమకు తెలుసు. కానీ, ప్రత్యేక నేరానికి దోషిగా తేలిన వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని, ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తున్నాం" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. సిబిఐ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ కుల్దీప్ సెంగార్‌కు నోటీసు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. వివాదాస్పద ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సెంగార్ కస్టడీలోనే ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెంగార్‌కు మరణశిక్ష విధించాలి: అత్యాచార బాధితురాలు ఉన్నావ్ అత్యాచార కేసులో దోషిగా తేలిన ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు మరణశిక్ష విధించాలని అత్యాచార బాధితురాలు డిమాండ్ చేశారు. అప్పుడే తన తండ్రికి న్యాయం జరుగుతుందని అన్నారు.

ఇప్పటి వరకు తన తండ్రికి అంత్యక్రియల తంతు నిర్వహించలేదని చెప్పారు. సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే విధించిన అనంతరం బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ... 'నా తండ్రి 2018లో చంపబడ్డారు, అప్పటి నుంచి ఆయన ఆత్మకు శాంతి లభించలేదు. హంతకులను, అత్యాచారానికి పాల్పడిన వారిని ఉరితీసినప్పుడే నా తండ్రి ఆత్మకు శాంతి లభిస్తుంది. అప్పుడే నా తండ్రికి న్యాయం జరుగుతుంది' అని ఆమె అన్నారు. తనకు సుప్రీంకోర్టుపై నమ్మకం ఉంది, న్యాయం చేస్తుందని నమ్ముతున్నానని పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ..

## ఏకంగా రూ.3.7 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

**ముంబయి, డిసెంబర్ 29:** డిజిటల్ అరెస్ట్.. ఈ మధ్య చాలా మందిని భయపెడుతోన్న తీవ్ర సమస్య ఇది. దీనిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఈ తరహా సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా ముంబయిలోనూ మరో ఘటన వెలుగుచూసింది. డిజిటల్ అరెస్ట్ అంటూ ఓ మహిళను భయపెట్టిన కేటుగాళ్లు ఏకంగా సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ చేపట్టారు. ఆమె నుంచి రూ.3.7 కోట్లు కాజేశారు. వివరాల్లోకి వెళితే ముంబయిలోని అంధేరీ వెస్ట్ ప్రాంతంలో నివాసముంటున్న 68 ఏళ్ల మహిళకు ఈ ఏడాది ఆగస్టులో ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత నుంచి వరుసగా పోలీసులు, సిబిఐ అధికారులంటూ పలువురు ఆమెకు వాట్సప్, వీడియో కాల్స్ చేశారు. ఆమె ఆధార్‌కార్డును ఉపయోగించి ఓ బ్యాంకు ఖాతా తెరిచినట్లు నిందితులు తెలిపారు. ఆ ఖాతాతో రూ.6 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిపినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదైందంటూ ఓ డిజిటల్ కాపీని పంపించారు. అందులో సిబిఐ లోగో, ఇతరత్రా వివరాలు ఉండటంతో నిజమేనని నమ్మిన బాధితురాలు వారు అడిగినట్లుగా తన సొంత బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర ఆస్తుల గురించి చెప్పారు. ఈ కేసులో డిజిటల్ అరెస్టు చేశామని నమ్మించిన నిందితులు ఆన్‌లైన్‌లో విచారణకు హాజరవ్వాలని బెదిరించారు. కొన్ని రోజుల తర్వాత సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరుతో ఓ వ్యక్తి ఆమెను విచారించి ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తున్నట్లు చెప్పాడు. అంతేకాదు వెరిఫికేషన్ కోసం తన వద్ద ఉన్న డబ్బంతా సిబిఐకి డిపాజిట్ చేయాలని న్యాయమూర్తిగా నటించిన వ్యక్తి ఆదేశించాడు. బాధితురాలు చేసేది లేక పలు బ్యాంకు ఖాతాలకు డబ్బు ట్రాన్‌ఫర్ చేశారు. ఇలా ఈ ఏడాది అక్టోబర్ వరకు పలు దఫాలుగా దాదాపు 3.71 కోట్ల వరకు బదిలీ చేశారు. ఆ మొత్తాన్ని వెరిఫై చేసి తిరిగి అప్పగిస్తామని ఆమెను నమ్మించిన కేటుగాళ్లు ఆ తర్వాత కాంటాక్ట్ కట్ చేశారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతోకేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుజరాత్‌లోని ఓ వ్యక్తి ఈ పనిచేసినట్లు గుర్తించిన పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# మెక్సికోలో పట్టాలు తప్పిన ప్యాసింజర్

## 13 మంది మృతి, 98 మందికి తీవ్రగాయాలు



**మెక్సికోసిటీ, డిసెంబరు 29:** మెక్సికోలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఒక్సాకాలో ఇంటర్‌ఓషియానిక్ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 13 మంది దుర్మరణం చెందారు. మరో 98 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సుమారు 250 మంది ప్రయాణికులు, 9 మంది సిబ్బందితో ఆదివారం బయల్దేరిన రైలు ఆసెన్సియాన్ ఎల్క్సాస్టెల్ సమీపంలోని నిజాండా వద్ద పట్టాలు తప్పిందని అధికారులు వెల్లడించారు. రైలు పట్టాలు తప్పిందని సమాచారం అందుకున్న మెక్సికన్ ఆర్మీ, సివిల్ ప్రొటెక్షన్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ప్రయాణికులను వెలికితీశారు. వారిలో 139 మంది సురక్షితంగా బయటపడ్డారని, 98 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. కాగా, రైలు ప్రమాదంపై మెక్సికో ప్రెసిడెంట్ క్లాడియా షిన్బామ్ పార్డో విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సహాయం చేసేందుకు ఉన్నతాధికారులను ఘటనాస్థలికి పంపించినట్లు పేర్కొన్నారు. రైలు ప్రమాదంపై ఒక్సాకా గవర్నర్ సాలోమన్ జారా క్రూజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఫెడరల్ ఏజెన్సీలతో కలిసి సహాయక చర్యలు, వైద్య సేవలు సమన్వయం చేసుకుంటామని తెలిపారు. రైలు ప్రమాదంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని మెక్సికో అటార్నీ జనరల్ ఎర్నేస్టినా గోడోయ్ రామోస్ తెలిపారు.

# చికెన్‌నెక్ పొరపాటును సరిచేయాల్సిందే!

## ఈశా ఫౌండేషన్ సద్గురు జగ్గీవాసుదేవ్



**బెంగళూరు,డిసెంబరు 29:** దేశ విభజన సమయంలో ఏర్పడిన సిలిగురి కారిడార్(చికెన్‌నెక్) 78 ఏళ్ల నాటి ఒక అసాధారణ పొరపాటు అని, దశాబ్దాల క్రితమే దాన్ని సరిదిద్దాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. బెంగళూరులోని సద్గురు సన్నిధిలో జరిగిన ఒక సత్సంగ్‌లో, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం సిలిగురి కారిడార్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను ఆయన సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. దేశ సార్వభౌమాధికారానికి బహిరంగ ముప్పు పొంచి ఉన్నందున, ఆ చికెన్‌నెక్‌ను పోషించి ఏనుగుగా మార్చాల్సిన సమయం వచ్చిందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధం తర్వాత వచ్చిన అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయిందని సద్గురు పేర్కొన్నారు. 1946-47లో మనకు ఆ అధికారం లేకపోయి ఉండొచ్చు, కానీ 1972లో మనకు పూర్తి అధికారం ఉంది. అయినా మనం ఆ పని చేయలేదని ఆయన గుర్తుచేశారు. దేశ ప్రాదేశిక సమగ్రతను బలోపేతం చేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాలు బలహీనంగా ఉంటే నిలబడలేవు. కోడిలా ఉంటే సరిపోదు, ఏనుగులా ఎదగాలి. దానికి పోషణ అవసరం కావచ్చు, కొన్నిసార్లు స్టెరాయిడ్లు కూడా అవసరం కావచ్చు. ఏది అవసరమైతే అది చేయాలని సద్గురు వ్యాఖ్యానించారు. ప్రపంచంలో సరిహద్దులు లేకపోవడం ఒక ఆదర్శమే అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో అది ఆచరణ సాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ పొరపాటుకు తగిన దిద్దుబాటు చర్యలు జరగాలని ఆయన స్పష్టం చేశారు.

## హిందీలో మాట్లాడుతోందని కన్నకూతుర్ని హత్య చేసిన తల్లి

**ముంబై, డిసెంబరు 29:** మాతృభాషలో కాకుండా హిందీలో కుమార్తె మాట్లాడటంపై తల్లి ఆగ్రహించి ఆ చిన్నారి గొంతునొక్కి హత్య చేసింది. తొలుత గుండెపోటుతో ఆ బాలిక మరణించినట్లుగా నమ్మించేందుకు తల్లి ప్రయత్నించింది. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ గురుసంకల్ప్ హౌసింగ్ సొసైటీలో నివసిస్తున్న 30 ఏళ్ల మహిళకు ఆరేళ్ల కుమార్తె ఉన్నది. ఆ చిన్నారికి చిన్నప్పటి నుంచి మాటలకు సంబంధించిన సమస్య ఉన్నది. ఈ నేపథ్యంలో ఆ బాలిక మరాఠీ బదులు ఎక్కువగా హిందీలో మాట్లాడుతున్నది. బాలిక తల్లి దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. పలుమార్లు భర్తకు ఫిర్యాదు చేసింది. అయితే మరాఠీ బదులు ఎక్కువగా హిందీలో మాట్లాడుతున్నదన్న కోపంతో కుమార్తెను హత్య చేసేందుకు ఆమె ప్లాన్ వేసింది. ఈనెల 23న రాత్రి వేళ గొంతునొక్కి చంపింది. పని నుంచి ఇంటికి తిరిగి వచ్చిన మహిళ భర్త కుమార్తె అచేతనంగా ఉండటాన్ని గమనించాడు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ బాలిక అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. గుండెపోటు కారణం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు పోలీసులకు

ఈ సమాచారం తెలిసింది. అయితే చిన్నారి మరణంపై పోలీస్ అధికారికి అనుమానం కలిగింది. దీంతో ప్రత్యేక పోస్ట్‌మార్టం పరీక్షకు ఆదేశించారు. ఊపిరాడకపోవడంతో ఆ బాలిక మరణించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి తల్లిదండ్రులను పోలీసులు ప్రశ్నించారు. ఆరు గంటల పాటు విచారణ తర్వాత కుమార్తెను హత్య చేసినట్లు తల్లి అంగీకరించిందని,

ఆమెను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఆ మహిళ మానసిక చికిత్స పొందుతున్నట్లు తెలిసిందని వెల్లడించారు.

# సంక్షిప్తంగా..

## బంగ్లా చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ పొరుగుదేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. అస్సాంలో కాంగ్రెస్ ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు.

## చైనా - తైవాన్ మధ్య ఉద్రిక్తతలు..



**బీజింగ్, డిసెంబరు 29:** తైవాన్‌ను రక్షించేందుకు అవసరమైతే తాము రంగంలోకి దిగుతామని జపాన్ ప్రధాని సనాయె తకాయిచి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఉద్రిక్తతలను రాజేశాయి. తాజగా చైనా దళాలు తైవాన్‌ను చుట్టుముట్టి భారీ ఎత్తున యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించాయి. ఇప్పటికే ఆ దేశ వాయుసేన, నేవీ, రాకెట్ ఫోర్స్ దళాలు తైవాన్ సమీపంలోకి తరలించే పనిలో బీజింగ్ నిమగ్నమైంది. తాజాగా చైనాకు చెందిన పిఎల్‌ఎ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సీనియర్ కర్నల్ షి యీ మాట్లాడుతూ తాము 'జస్టిసన మిషన్ 2025' పేరిట తైవాన్ జలసంధిలో యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించారు. సముద్ర, గగనతల యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకోవడం, ద్వీప సమూహాల బయట బ్లాకేడ్స్ నిర్వహించడం వంటివి చేయనున్నట్లు చెప్పారు.

## కువైట్‌లో వీసా, రెసిడెన్సీ అనుమతుల కోసం ఇ సర్వీస్ ప్రారంభం



**కువైట్ సిటీ, డిసెంబరు 29:** విదేశీ కార్మికులకు వీసా, నివాస విధానాలను సరళీకృతం చేయడానికి కువైట్ కొత్త ఎలక్ట్రానిక్ సేవలను ప్రారంభించింది. విదేశీ ఉద్యోగులకు త్వరిత, మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇకపై వీసా పునరుద్ధరణ, రెసిడెన్సీ పర్మిట్ల బదలీ వంటి సేవల కోసం విదేశీయులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా.. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే పొందవచ్చని తెలియజేసింది. జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెసిడెన్సీ సమన్వయంతో ఈ సేవలను అభివృద్ధి చేసినట్లు జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్ అధికారులు పేర్కొన్నారు. ఈ నూతన సంస్కరణలను కువైట్ ఇమిగ్రేషన్ వ్యవస్థ పరిశీలిస్తోందన్నారు.

## రేబిస్ భయంతో 200 మందికి టీకాలు!




**లక్నో, డిసెంబర్ 29:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బుదౌన్ జిల్లాలో రేబిస్ వ్యాధి కలకలం సృష్టించింది. పిప్రౌలి గ్రామంలో రేబిస్ వ్యాధితో ఓ గేదె మృతిచెందడం భయాందోళనలకు గురిచేసింది. దీంతో ముందు జాగ్రత్తగా ఆ గ్రామంలోని 200 మందికి యాంటీ రేబిస్ టీకాలు వేశారు. పిప్రౌలి గ్రామంలో ఈనెల 23వ తేదీన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు భోజనంలో రైతా వడ్డించారు. అయితే ఆ రైతా తయారీకి వాడిన పాలు మొత్తం అదే గ్రామానికి చెందిన ఓ గేదెవి. ఆ గేదెను కొద్దిరోజుల ముందు ఓ కుక్క కరిచింది. ఈ క్రమంలోనే ఈనెల 26వ తేదీన ఆ గేదె అకస్మాత్తా మరణించింది. అయితే గేదె మరణించడానికి ముందు దానిలో రేబిస్ లక్షణాలు కనిపించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు.

# బలోచ్ వేర్పాటు గ్రూపుల దాడుల్లో 15 మంది పాక్ సైనికులు మృతి

**రావల్పిండి, డిసెంబరు 29:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్నాయి. బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈనెల 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ ప్రతినిధి జీయంద్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. మరోసారి ఈనెల 25న చైనాపాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు ది బలూచిస్థాన్ పోస్ట్ పేర్కొంది. మరోవైపు, ఈనెల 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు. నసీరాబాద్ జిల్లాలో పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్రం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.

30-12Pg6exHMNWJQE.qxd:30-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:01 AM Page 1



# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలెన్నో!

● సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ ● వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ ● అమరావతి మహానగర నిర్మాణంలో కీలక అడుగులు ● స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్ ● గాడిన పడిన విద్యుత్ రంగం ● క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌కు రంగం సిద్ధం ● విశాఖ ఐఐసి సదస్సులో పెట్టుబడుల వరద ● అద్భుతాలను సాధిస్తున్న ప్రభుత్వం




విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025లో అద్భుత విజయాలను సాధించింది. చేసిన ప్రతివాగ్దానాన్ని కార్యచరణలోకి తీసుకుని వచ్చి ప్రగతి పథంలో ముందుకు సాగిపోతుంది. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీటను వేస్తూ. ఆర్థికంగా విధ్వంస స్థితిలో ఉన్న వ్యవస్థను వికాసం వైపుకు నడిపిస్తుంది. ఎన్నికల ప్రణాళిక చేసిన వాగ్దానం మేరకు ఈ ఏడాదిలో సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ చేసింది.




## కూటమి ప్రభుత్వ విజయాల పరంపర...

1. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్
2. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం
3. స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం.
4. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం
5. అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ
6. దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ
7. ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు
8. మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు
9. నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
10. ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ది
11. అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు
12. గీత కార్మికులకు 10శాతం మద్యం షాపుల కేటాయింపు
13. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
14. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం.
15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు
16. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మోజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు
17. పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు
18. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ
19. మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ
20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు
21. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు
22. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర. డోర్ టు డోర్ కలెక్షన్
23. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం
24. కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు
25. సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
26. 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు
27. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్
28. విశాఖ ఐటీ హబ్, గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన
29. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం
30. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు
31. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్
32. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు
33. గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం
34. రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం




35. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్
36. పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ
37. రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం.
38. 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు
39. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు
40. పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు వేగంగా వెలిగొండ పనులు
41. రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ
42. మార్కెట్ ఇంటర్వెన్షన్ పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం
43. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.... పెరిగిన మూలధన వ్యయం
44. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, నాలా చట్టం రద్దు
45. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి
46. గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో... డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ
47. విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
48. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు
49. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా ముస్తాబు కార్యక్రమం
50. గాడిన పడిన విద్యుత్ రంగం: ట్రూ డౌన్ కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ... ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు
51. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు.
52. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్, బీసీలకు రూ.20 వేల అదనపు సాయం
53. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయిడ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
54. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4
55. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి
56. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు
57. కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, మోదీ గారి సహకారం
58. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు, స్టీల్ ప్లాంట్‌కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం
59. లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు.
60. కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య

ఇవన్ని ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు. మొత్తం 18 నెలల పాలనలో ప్రభుత్వం అద్భుతాలనే చేసింది. అమరావతి మహానగరాన్ని శరవేగంతో నిర్మిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్దిష్ట వ్యవధిలో ముందుకు నడుస్తోంది. డిప్యూటీ పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌తో కలిసి సమిష్టిగా రాష్ట్రాభివృద్ధి వ్యూహాత్మకం సిఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు.



## ఢిల్లీ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో తన వ్యక్తిగత హక్కులను (పర్సనాలిటీ రైట్స్) కాపాడుతూ న్యాయస్థానం ఇచ్చిన రక్షణ ఉత్తర్వులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. ఇటీవల జూనియర్ ఎన్టీఆర్‌కు సంబంధించిన పర్సనాలిటీ హక్కుల పరిరక్షణ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆయన అనుమతి లేకుండా ఆయన పేరు, చిత్రం, వాయిస్ వంటివాటిని వాణిజ్యపరంగా గానీ, ఇతర అవసరాలకు గానీ దుర్వినియోగం చేయకుండా ఈ ఉత్తర్వులు నిరోధిస్తాయి. ఈ న్యాయపోరాటంలో తనకు మద్దతుగా నిలిచిన సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ బాలజానకి శ్రీనివాసన్, డాక్టర్ అల్కా డాకర్‌లతో పాటు రైట్స్ అండ్ మార్క్స్ సంస్థకు చెందిన రాజేందర్, ఆయన బృందానికి కూడా ఎన్టీఆర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి నిరంతర మద్దతుకు తాను ఎంతో రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై నోడల్ ఏజెన్సీ సమావేశం

**పలువురు హెచ్ఓడిలు గైర్హాజరు**

**మంత్రి డిఎస్ బివి స్వామి ఆగ్రహం**

సచివాలయం, డిసెంబరు 29 ప్రభాతవార్త: షెడ్యూల్డ్ కులాల సప్లయి నిధుల వినియోగంపై సోమవారం వెలగపూడి సచివాలయంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి దూల బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. హెచ్ఓడిలు సమావేశానికి రాకపోవడం బలహీన వర్గాల ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. హెచ్ఓడిలు సమావేశానికి ఎందుకు రారు? సాంఘీక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా? హెచ్ఓడిలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ సమావేశానికి హాజరు కావాలి. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 100శాతం ఖర్చు చేయాలి, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దళితవాడలో సబ్ ప్లాన్ నిధుల సక్రమంగా వినియోగం జరగాలని ఈ విషయాలపై ఆయా జిల్లా కలెక్టర్లకు సంబంధం అధికారులు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల అభివృద్ధి కోసం కోట్లాది నిధులు కేటాయిస్తుంటే ఖర్చు చేయడంలో కొన్ని శాఖల నుండి ఆ నిధులు రాబట్టటంలో సంబంధిత శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని దానికి ఉన్నతాధికారులు బాధ్యత వహించాలని సూచించారు.



## నేడు రామతీర్థంలో ఉత్తర ద్వార దర్శనం

**సాధు పరిషత్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ**

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబరు 29 ప్రభాత వార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 30వ తేదీ మంగళవారం భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు దేవస్థానం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి ఉత్తర ద్వారం బయట, లోపల క్యూలైన్లకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉత్తర ద్వారం గుండా సీతారాములను దర్శనం చేసుకునేందుకు మంగళవారం ఉదయం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారం వద్ద పల్లకిలో ఉంచనున్నారు. ఆ సమయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని గర్భగుడి దర్శనానికి వెళ్ళవచ్చు. ఏడున్నర గంటల తర్వాత ఆ ఉత్సవ విగ్రహాలను అర్చకులు ఊరేగింపు చేస్తారు. అలాగే బోడికొండ మెట్ల వద్ద మెట్ల ఉత్సవం కూడా జరగనున్నది. మెట్ల ఉత్సవానంతరం సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో వేలాదిమందితో బోడికొండ గిరిప్రదక్షిణ జరగనున్నది. దేవస్థాన అధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, సాధు పరిషత్ సభ్యులు, భక్తులు మెట్ల ఉత్సవంలో భాగంగా బోడికొండ మెట్లకు పూజ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, లోకం ప్రసాద్ దంపతులతో పాటు సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద, దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు, అర్చకులు, అధికార విపక్ష రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు హాజరు కానున్నారు. సుమారు 9 కిలోమీటర్ల దూరం ఉన్న గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులు కాలినట్టు పయనించి తిరిగి దేవాలయానికి చేరుకొని సీతారాములను దర్శించుకుంటారు. గిరిప్రదక్షిణ ఊరేగింపులో భాగంగా పలు సంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం దేవస్థానం వెనుక వైపున ఖాళీ ఆవరణలో భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించేందుకు అధికారులు రామతీర్థం సేవ పరిషత్, సేవా సంఘం ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలతో పాటు, గిరిప్రదక్షిణ కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భోగాపురం రూరల్ సీఐ బి.రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ బందోబస్తు ఏర్పాట్లను చేశారు.



## టిడిపి నేత సాయిబాబా కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. సాయిబాబా మృతి పార్టీకి... వ్యక్తిగతంగా తనకు తీరని లోటని అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు సోమవారం సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్‌తో, తనతో సాయిబాబాకు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా సాయిబాబా అందరికీ సుపరిచితులని సిఎం కొనియాడారు. ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లిన సమయంలో ముందుగా వచ్చి స్వాగతం పలుకుతారని, అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపిన సిఎం... అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అభిమానులు, బంధుమిత్రులు అశ్రునయనాల మధ్య సాయిబాబా అంత్యక్రియలు ముగిశాయి. సాయిబాబా పాడెను దివంగత ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ మోసారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కిన నర్సింహులు, తెలంగాణ టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు భారీగా హాజరై పిన్నమనేని సాయిబాబాకు నివాళి అర్పించారు.



సాయిబాబా పాడె మోస్తున్న ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, తదితరులు

## కోట్లు డ్రా చేసుకున్నారు... విచారణ జరిపించండి

● జిల్లా కలెక్టర్‌కు పెద్దారెడ్డి ఫిర్యాదు ● తాడిపత్రిలో ప్రభాకర్‌రెడ్డి పోలీస్‌ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చేశారని ఆరోపణ

అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో: తాడిపత్రి నియోకవర్గంలో ఫోర్జరీ సంతకాలు చేసి కోట్లల్లో డ్రా చేసుకున్నారని, దీనిపై పూర్తి విచారణ జరిపించాలని వైసిపి నేత తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పలువురు ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచుల ప్రమేయం ఎక్కడా లేకుండా ఒక్క తాడిపత్రి మండలంలోనే రూ.కోటి నుంచి రెండు కోట్ల వరకు ఇలా అక్రమంగా బిల్లులు చేసుకున్నారని తాడిపత్రి నియోజకవర్గం మొత్తం మీద రూ.5 కోట్ల వరకు బిల్లులు చేసుకున్నారని పెద్దారెడ్డి ఆరోపించారు. తాడిపత్రిలో ఒక ప్రత్యేక విధానం నడుస్తోందని, ప్రభాకర్‌రెడ్డి పోలీస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చి వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని ఒక దీవిగా ప్రకటిస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కళాశాలల నిర్మాణాలను పిపిపి విధానంలో చేపడితే తాడిపత్రిలో మాత్రం జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా అన్ని పిపిపి విధానంలోనే తీసుకొచ్చారని పెద్దారెడ్డి ఆరోపించారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎంపిటిసిలకు, సర్పంచులకు తెలియకుండా నిధులు కాజేశారని ఆయన ఆరోపించారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులను కూడా నియమించుకుని ఇష్టానుసారం నిధులను డ్రా చేశారని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అక్రమాలన్ని బయటికి వస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ సంతకాలు చేసి బిల్లులు స్వాహా ఉదంతంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కల్తీ మద్యం కేసులో ముగిసిన నిందితుల కస్టడీ

● కన్ఫెషన్ ఫామ్‌లో సంతకం పెట్టడానికి నిరాకరించిన నిందితులు ● తర్జన భర్జన పడ్డ ఎక్సైజ్ అధికారులు



మదనపల్లెక్రైమ్, డిసెంబరు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధన్ రావుతో పాటు జగన్మోహన్, శ్రీనివాసరావు, రమేష్, అష్రఫ్ ఆలీలను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. మూడు రోజుల పాటు అనుమతి కోరుతూ కస్టడీ తీసుకోగా సోమవారం ఉదయం 10 గంటలకు కస్టడీ సమయం ముగిసింది. ఆ వెంటనే వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉంది.

ఈ కేసులో మొత్తం 33 మంది నిందితులు ఉండగా, ఇప్పటికే 25 మందికి కస్టడి విచారణ పూర్తి చేశారు. ప్రస్తుతం కస్టడీకి తీసుకున్న 5 మంది నిందితుల వద్ద స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన అనంతరం తిరిగి వారిన సకాలంలో కోర్టులో హాజరు పరచి, సబ్ జైలుకు తరలించాల్సి ఉంది. అయితే ఎ1 నిందితుడు జనార్ధనరావుతో సహా మరో నలుగురు నిందితులు స్టేట్ మెంట్లలో సంతకాలు పెట్టడానికి నిరాకరించినట్లు తెలిసింది. దీంతో సోమవారం ఉదయం 10 గంటలకే కస్టడీ సమయం ముగిసినప్పటికీ మధ్యాహ్నం 12:30 గంటల వరకూ నిందితులు ఎక్సైజ్ స్టేషన్ లోనే ఉండుపోవాల్సి రావడంతో ఎక్సైజ్ పోలీసులు మల్ల గుల్లాలు పడ్డారు. ఎక్సైజ్ పోలీసులు వారికి ఇష్టం వచ్చినట్లు నివేదిక సిద్ధం చేసుకోవడం, విచారణలో తాము చెప్పని విషయాలను కూడా నివేదికలో చేర్చడంతో సంతకం పెట్టడానికి నిందితులు నిరాకరించినట్లు సమాచారం. కస్టడీ సమయం ముగిసిపోవడం, జనార్ధనరావుతో పాటు మిగతా నిందితులు సంతకాలు పెట్టమని తిరగబడటంతో ఎక్సైజ్ పోలీసులకు ఏం చేయాలో దిక్కు తోచక తలలు పట్టుకున్నారు. తరువాత ఏమి చేసుకున్నారో ఏమో మధ్యాహ్నం 1గంట తరువాత నిందితులను ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు అనంతరం కోర్టుకు తరలించారు.



## రెచ్చగొట్టినా... ఓర్పుగా వెళ్తాం

● వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతకు ఓటమి ఖాయం

● రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

● జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు

అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో: రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం బి.యాలేరులో రౌడీ షీటర్ బండి పరుశురామ్‌ను రెచ్చగొడుతూ పరిటాల కుటుంబం పావుగా వాడుకుంటోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం బి.యాలేరు బాధితులు, వైసిపి నాయకులతో కలిసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్‌లను కలిసి ఫిర్యాదు చేశారు. మజ్జిగ లింగ హత్య విషయం జిల్లా పాకిందని, రాజకీయంగా ఆశపడి నాగరాజు భూమిని లాక్కుని ఇప్పిస్తామని ఆశ కల్పించి బండి పరుశురామ్ దుర్మార్గంగా ఆరోపణలు చేస్తూ రెచ్చగొడుతున్నారని, ఎంత రెచ్చగొట్టినా తాము ఓర్పుగానే వెళ్తామన్నారు. పరిటాల కుటుంబం అరాచకం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని, తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సేవ కోసం వందల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత దౌర్జన్యాలు, ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. ఆత్మకూరు మండలం సిద్దరాంపురంలో కురుబ బాలన్న మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారని ఆయన ఆరోపించారు.

శింగంపల్లిలో శేఖరప్ప మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారని, తోపుదుర్తిలోనూ కురుబ కులస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీత ఓటమి కోసం కురుబ కులస్తులంతా కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని ద్వేషించడానికి సమయం కేటాయించకుండా రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని, 70 శాతం పూర్తి అయిన పిఎబిఆర్ పైప్‌లైన్లు పూర్తి చేసి ఆత్మకూరు, అనంతపుం రూరల్ మండలాలకు తాగునీరు ఇప్పించాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అడ్వకేట్ నాగిరెడ్డి, న్యాయవాది నాగన్న, వైసిపి నాయకులు గోపాల్‌రెడ్డి, రాప్తాడు రామాంజినేయులు, ఆత్మకూరు, రాప్తాడు మండలాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

30-12P g7exHMNWJQE.qxd:30-12P g7exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1



# వైసిపి నేతల అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● జిరాయితీ భూమి కబ్జాకు యత్నం.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి ● కోసువారిపల్లిలో వైసిపి నాయకుడి భూ దందా ● వారసత్వ భూమిపై కన్నేసిన వైసిపీ నేత ● డాక్యుమెంట్ల పేరుతో అడవుల్లోకి పిలిపించి బెదిరింపులు ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు ● మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి





విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన సుధీర్ నేడు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 573లో 9.98 సెంట్ల భూమి తమ కుటుంబానికి ఉంది. తమ పెదనాన్న వారి అవసరాల కోసం 4.9 సెంట్ల భూమిని కొందరు నాగులబ్బ కుమారులు (వెంకటరమణ, జనార్దన, చంద్రశేఖర), మరొకరికి విక్రయించారు. అయితే వారు తమకు ఇచ్చినవి కాకుండా 1.60 సెంట్లు తమ భూమిని ఆక్రమించారు. తాము తహసీల్దార్ ద్వారా సర్వే చేయించగా 1.60 సెంట్ల అదనపు భూమి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అయినప్పటికీ వారు భూమిని ఇవ్వడంలో నిరాకరిస్తున్నారు. ఈ వ్యక్తులు వైసిపి నాయకులు కావడం వలన గత 5 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఎపి అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

విశాఖపట్నంకు చెందిన చంద్రశేఖర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. శ్రీకాకుళం జిల్లా పొన్నం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 121-4లోని జిరాయితీ మెట్టు భూమిపై కోర్టు తీర్పు మేరకు 10092023న రిజిస్ట్రేషన్ జరిగి, రెవిన్యూ రికార్డులు తమ పేరున ఉన్నాయి. అయినప్పటికీ భూమికి సంబంధం లేని గంటా ఉపేంద్ర, అతని అనుచరులైన వైసీపీ నేతలు నీలంశెట్టి రామకృష్ణ (సర్పంచ్), రావాడ మోహన రావు (ఎంపిటిసి) అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకుని అక్రమ కబ్జా ప్రయత్నాలను నిలిపివేసి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.

అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి, యం. మురళి మోహన్ రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని సర్వే నెం. 436, 436/హెచ్ (1.46 ఎకరాలు) ప్రభుత్వ గయాలు భూమి, ఇది తరతరాలుగా గ్రామస్తుల అవసరాలకు ఉపయోగపడుతోంది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నేత పూస గౌరిశంకర్ రెడ్డి ఈ భూమిని అక్రమంగా తన ఖాతాలో ఎక్కించుకుని భూమి తనదేనంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నాడు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన కురువ శివరాముడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా సంక్రమించిన పొలాన్ని తమ చిన్నాన మోసపూరితంగా తండ్రితో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ వివాదంపై తాము నలుగురు అన్నదమ్ములు ఆదోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో విభాగాల కేసు (ఓ.ఎస్.నం.77/2022) దాఖలు చేయగా కేసు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ఈ సందర్భంలో ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన వైసీపీ నేత ఎస్. సురేందర్ రెడ్డి కోర్టు డాక్యుమెంట్లు అవసరమని చెప్పి ఖాళీ అగ్రిమెంట్ పేపర్లపై సంతకాలు చేయించుకొని ఫోటోలు తీసుకున్నాడు. అనంతరం ఆ పత్రాలు తిరిగి ఇవ్వమని అడిగితే ఆస్తి దక్కదని, ప్రాణహాని చేస్తానని బెదిరించాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని, సంబంధిత వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

విజయవాడకు చెందిన దుర్గ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం మండలం చంద్రగూడెం గ్రామం హారిన్య గార్డెన్స్-1 వెంచర్‌లోని ప్లాటు నెం.3 (ఎ.0-11 సెంట్లు)ను దస్తావేజు నెం.7032/2022, తేది 0812 2022 ద్వారా శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి. నాగేష్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే భూమిని తనకు అప్పగించకపోవడంతో పాటు, మల్లె సాగు చేసి వస్తున్న ఆదాయాన్ని వారే అనుభవిస్తున్నారు. తరువాత విచారణలో అదే భూమిని మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

విజయవాడకు చెందిన మేరీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 7వ డివిజన్ పరిధిలోని స్థిర ఆస్తిలో ఆరుగురు అన్నదమ్ములకు చట్టబద్ధంగా వాటాలు ఉండగా ప్రతి ఒక్కరికి 18 1/2 గజాల భూమి వాటాగా వచ్చింది. అయితే తమ పెద్దమ్మ వారు వైసీపీ కార్యకర్తలు పరస కృష్ణకు డబ్బులు ఇచ్చి, తమ వాటా భూమిలో అక్రమంగా పునాదులు తవ్వుతూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. విషయం ప్రశ్నించగా "మీకు దిక్కు ఉన్న చోటు చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను నిలిపివేసి తమ భూమిని అప్పగించి న్యాయం చేయాలని కోరారు.

అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి మండలం కాసులారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 143/1లో మొత్తం 2.97 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిలో జగనన్న కాలనీ కోసం ప్రభుత్వం కొంత భాగం కొనుగోలు చేసినప్పటికీ ఆ భూమి ఇళ్ల నిర్మాణానికి అనుకూలం కానిది కావడంతో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఈ నేపథ్యంలో 800 కుటుంబాలు తీవ్ర నివాస సమస్యను ఎదుర్కొంటున్నాయి. కావున జగనన్న కాలనీకి నిరుపయోగంగా ఉన్న ఈ భూమికి ప్రత్యామ్నాయంగా అనుకూలమైన స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని కోరాడు.

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన గంగమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భర్తకు 2.40 ఎకరాల భూమికి డి-పట్టా మంజూరు అయింది. అయితే తాము నివాసం మారడంతో ఆధార పత్రాలు కోల్పోవడం జరిగింది. 1999లో భర్త మృతి చెందడంతో నలుగురు సంతానంతో జీవనాధారం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వెంకటాచలం, చాకలి నభిరాజు అనే వ్యక్తులు తమ భూమిపై అక్రమంగా పట్టాలు చేయించుకున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



## సిఎంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎపిజెఎసి అమరావతి నాయకులు

సచివాలయం, డిసెంబరు 29 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులతో మరియు ముఖ్యమంత్రితో అక్టోబర్ 18న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా జీవోలు విడుదల చేయడం పట్ల ముందుగా ముఖ్యమంత్రికి ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ తరుపున చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి సంగీతరావులు సోమవారం సచివాలయంలో ముందుస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఏపివిఆర్‌వో సంఘ క్యాలెండర్ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం. రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుగుణమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్రరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 6 నుండి 18 వరకు సారస్

● మస్కట్ తయారీ ● విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వేదికలుగా ఉండేలా చర్యలు ● సారస్ ప్రదర్శనపై సమీక్ష

గుంటూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త: సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శనను జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణను గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షి ంచాలని జిల్లా కలెక్టర్ అన్నారు. చిన్నారుల క్రీడా వినోదానికి అవసరగు అమ్యూజి మెంట్ పార్క్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను, రద్దీ రీత్యా తీసుకోవలసిన చర్యలు పోలీసు శాఖ తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ ఫుడ్ కోర్టులు ఉంటాయని, ఆహార పదార్థాలు తయారీలో ఎటువంటి కలుషితం జరగరాదని, నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండరాదని, దీనిని జిల్లా పౌర సరఫరాల అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ..

దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షి త, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగోనలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్‌గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.



## టిప్పర్ ఢీకొని బాలుడు మృతి

సైదాపురం (నెల్లూరు), డిసెంబరు 29 ప్రభాతవార్త: సైదాపురం మండల కేంద్రమైన సైదాపురంలో టిప్పర్ ఢీకొని ఐదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు రాపూరు మండలంలోని పులిగిలపాడు గ్రామ సమీపంలో ఉన్న పీఎల్ఆర్ క్రషర్ నుంచి కంకర లోడ్‌తో సైదాపురం మీదుగా గూడూరుకు వస్తున్న టిప్పర్ సైదాపురం కేంద్రం లోని గిరిజన కాలనీ నందు ఆదినారాయణ, సుష్మ దంపతుల కుమారుడు దీక్షత్(5) అనే బాలుడు రోడ్డు మీదకు వస్తుండగా అదుపు తప్పి ఢీకొంది. ఈ ప్రమాదం లో దీక్షత్‌పై టిప్పర్ దూసుకెళ్లడంతో పొట్టలో పేగులు బయటకు రావడంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం చోటుచేసుకుంది. దీంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్ మునిప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాలుడిని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై కాంతి కుమార్ తెలిపారు.

## కల్తీ మద్యం మరణాలన్నీ జగన్ రెడ్డి హత్యలే

● మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి 29 మంది చనిపోయిన ఘటన ముమ్మాటికీ జగన్ రెడ్డి హత్యలేనని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా కల్తీ, దోపిడీ, అవినీతే. 2019-24 మధ్య కాలంలో జరిగినన్ని అక్రమాలు ప్రపంచంలో ఎక్కడా ఏ నాయకుడూ చేసి ఉండదు. మద్యం వ్యాపారం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. అడ్డగోలుగా రేట్లు పెంచి ప్రజల్ని కల్తీకి అలవాటు చేశారు. ధరల బాదుడుతో ప్రజలు నాటు సారాకు అలవాటు పడ్డారు. అక్కడ సారా వ్యాపారం చేసింది కూడా వైసీపీ నేతలేనన్నారు. జగన్ రెడ్డి పాలనలో జరిగిన అక్రమాలన్నీ విచారణలో బయటకొస్తున్నాయి. జంగారెడ్డిగూడెంలో 29 మంది పేద కుటుంబాలను నాశనం చేశాడు. కల్తీ సారా వలనే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు చెబుతుంటే.. కనీసం విచారణ కూడా జరపలేదు. పైగా అవన్నీ సాధారణ మరణాలేనని, నెలకు సగటున 90 మంది వరకు చనిపోతున్నారంటూ అసెంబ్లీలో సమాధానం చెప్పిడి జగన్‌రెడ్డి నీతి మాలిన రాజకీయానికి నిదర్శనం. నాటి కేసును మసిపూసి మారేడు కాయ చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నించినప్పటికీ.. సిట్ విచారణలో అన్నీ బయటకొస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి తీసుకొచ్చిన కల్తీ బ్రాండ్లను నిషేధించి, నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ధరలు అందుబాటులో ఉంచాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ.99 బ్రాండ్లు తీసుకొచ్చాం. అదే సమయంలో మద్యం క్వాలిటీకి ప్రాధాన్యమిచ్చి 13 స్థాయిల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. కల్తీని నిరోధించడం కోసం సురక్ష యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ ట్రేస్ చేసేలా వ్యవస్థను రూపొందించాం. రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు జగన్ రెడ్డి అండ్ కో కుట్రలు సిగ్గుచేటు. తప్పు చేసినోళ్లను వదిలిపెట్టబోం. తప్పుడు ప్రచారం చేస్తే తాట తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# విషం చిమ్ముతున్న కర్మాగారాలు

● మానవ నిషేధిత ప్రాంతంగా మారుతున్న ఆటోనగర్ ● ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రజానీకం ● కలెక్టర్ వద్దకు పరుగులుపెట్టిన ప్రజాప్రతినిధులు ● ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకు ఫిర్యాదులు ● కెమికల్ కర్మాగారాల సందర్శనకు వెళ్ళి వాంతులు చేసుకున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ● ఏకగ్రీవంగా ఆమోదమైన రూ.96.58 కోట్ల చారిత్రాత్మక బడ్జెట్





కలెక్టర్ లక్ష్మీశాకు కాలుష్య సమస్యలను విన్నవిస్తున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

జగ్గయ్యపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త: సిమెంట్ పరిశ్రమలు వస్తుంటే యువతకు ఉద్యోగ, ఉపాధులు కూడా వస్తున్నాయని పడిన ఆనందం నాలుగు దశాబ్దాల కాలంగా ఆవిరవుతూనే ఉంది. కేవలం ధూళి కాలుష్యం సృష్టించే సిమెంట్ ఫ్యాక్టరీలు ఎంత బూడిదను ఇండ్లపై, పొలాలపై, ప్రజలపై వర్షిస్తున్నా గత 40 ఏండ్లుగా ప్రజలు భరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం కెమికల్ ఫార్మా కంపెనీలు ఇంకో అడుగు ముందుకు వేసి భూగర్భ జలాలను విషంగా మార్చి ప్రజలను రకరకాల రోగాలతో, అకాల మరణాలను ప్రాప్తింపజేస్తూ జగ్గయ్యపేటను వైతరిణి నదిలా మారి కోరలు చాస్తూ ప్రాణాలను బలితీసుకుంటున్న భయానక పరిస్థితులపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో కార్యాచరణతో కూడిన ఉద్యమం ఊపిరిపోసుకుంటోంది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని ఆటోనగర్‌లో వెలిసిన కెమికల్ ఫ్యాక్టరీలు నరక లోకాన్ని తలపింపజేస్తున్నాయి. ఇక్కడి బోరు పంపుల్లో వచ్చేది నీరు కాదు రసాయనం. ఈ రసాయాన్ని పోలిన నీరు తాగిన మేకలు చనిపోయి వాటి యజమానులు గగ్గోలు పెట్టినా పట్టించుకున్న నాథులు లేరు. దాదాపు 25 చిన్న పరిశ్రమలు మూతపడి పోయినా ఏమి జరుగు తోందని పరిశీలించిన పాలకులు లేరు. ఇక్కడి నీటిని మొక్కలు పోసిన గంటల వ్యవధిలోనే అవి వాడి, మాడి రాలిపోతున్నా ఎవరికీ పట్టలేదు. దాదాపు ఏడెనిమిదేండ్ల క్రితం కాలుష్యంపై పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు, ప్రజాఫిర్యాదులను గమనించిన ఒక మహిళా సబ్‌కలెక్టర్ ఆకస్మిక తనిఖీచేసి రెండు ఫార్మా కంపెనీలను మూసివేసి మూడ కంపెనీలకు నోటీసులు జారీచేశారు. ప్రజలకు మేలు జరుగుతుందని చిగురించిన ఆశలు సబ్‌కలెక్టర్ బదిలీతో ఛిద్రం అయిపోయాయి. అధికారులు, నాయకులు రావటం కంపెనీల్లోని అసాంఘిక పనులు, పర్యావరణానికి, జీవకోటికి హానికలిగించే అంశాలను చూసి వెళ్ళిపోతుండటం సహజ కృత్యంగా మారిపోయింది. జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డైయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారంటే పరిస్థితులు ఎంత ప్రమాదకరంగా రూపాంతరం చెందాయో అర్థం అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెలలో కాలుష్య సమస్యలపై చైతన్యవంతులైన పలువురు విద్యావంతులు, కార్మికులు, సామాజిక సేవికులు ఉద్యమం చేపట్టనిదే కాలుష్యం తగ్గదని నిర్ణయించుకుని రంగంలోకి దిగారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. దీంతో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, కమిషనర్ ఆటోనగర్ సందర్శనకు వెళ్ళారు. అక్కడ నెలకున్న పరిస్థితులు చూసి అవాక్కయ్యారు. చైర్మన్ రాఘవేంద్ర బోర్ పంపులో వచ్చిన నీటిని వాసనచూసి వాంతులు చేసుకున్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ఫోన్‌లో పరిస్థితిని విన్నవించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కాలుష్యం సృష్టించే కంపెనీలను మూసివేయాలని, పూర్తిస్థాయిలో కాలుష్యం నివారించాలని కోరుతూ తీర్మానం చేశారు. తీర్మానం ప్రతులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌తో కలిసి చైర్మన్ రాఘవేంద్ర పలువురు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను కలుసుకుని విన్నవించారు. కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు. ఎలాంటి ప్రాథమిక అనుమతులు కూడా లేకుండా ఏవిధంగా ఈ కంపెనీలు నడుస్తున్నాయనే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేకపోయారు. ఆందోళన కార్యక్రమంలో ధరణికోట వెంకటరమణ, గద్దె నాని, భాస్కర్, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రూ.96.58 కోట్ల చారిత్రాత్మక బడ్జెట్ ఆమోదం

సోమవారం జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారిగా రూ.96.58 కోట్ల చారిత్రాత్మక బడ్జెట్‌ను ఆమోదించారు. పట్టణంలో పలు గ్రాంట్లరూపంలో మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైన్లకు పలు గ్రాంట్ల ద్వారా ఈఏడాది దాదాపు రూ.100 కోట్ల పనులకు ప్రభుత్వం నుండి గ్రీన్‌సిగ్నల్ రావటంతో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు హర్షాతిరేఖలు వ్యక్తపర్చారు. ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపి కౌన్సిలర్ వట్టెం మనోహర్ పలు విమర్శలు చేస్తూ చైర్మన్, కమిషనర్‌లకు తన వైఖరిని తెలియజేస్తూ లిఖితపూరకంగా లేఖను సమర్పించారు. టిడిపి, జనసేన కౌన్సిలర్లు అభివృద్ధి పనులు త్వరితగతిన చేయాలని పలు సూచనలిచ్చారు. నిధుల మంజూరుకు ఎంఎల్‌ఏ రాజగోపాల్ అందించిన సహకారం అద్వితీయమని చైర్మన్ రాఘవేంద్ర సంతోషం వ్యక్తంచేశారు.

## దుర్గమ్మవారి ఆలయానికి పెరిగిన ఆదాయం

- వెంట్రుకల వేలంతో పెరిగిన ఆదాయం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 29 ప్రభాతవార్త: దుర్గమ్మవారి భక్తులు సమర్పించిన వెంట్రుకలను వేలం వేయగా భారీగా ఆదాయం సమకూరిందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సోమవారం నిర్వహించిన వేలంలో ఇఓ, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి అధికారులు పాల్గొన్నారు. తణుకుకె చెందిన వి రవీంద్రనాథ్ ఎక్కువ టెండర్ దక్కించుకున్నారని ఇఓ తెలిపారు. 2026-27తో పోలిస్తే 77.96శాతం పెరుగుదలతో రు.10,10,00,000ల ఆదాయం వచ్చిందని, 2027-28 సంవత్సరానికి రు.11,11,00,00లకు టెండర్ ఆమోదించామని 80.08శాతం అధికంగా వేలం ద్వారా సమకూరిందన్నారు.



వేలం ప్రక్రియ నిర్వహిస్తున్న దృశ్యం



### దుర్గమ్మవారి ఆలయానికి విరాళాలు

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళం విజయవాడకు చెందిన సి చిన్న పుల్లారెడ్డి, వారి కుటుంబసభ్యులు అందించారు. విజయవాడకు చెందిన మరో దాత కొక్కిలిగడ్డ జగన్‌మోహన్‌రావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. విజయవాడకి చెందిన ఇంకో దాత మల్లెల సూర్యనారాయణ కుటుంబసభ్యులు మల్లెల కల్పకాంబ పేరిట రు.1,11,111ల విరాళం అందించారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

### దుర్గమ్మ వారి సేవలో త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి

దుర్గమ్మవారిని త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.అమరనాథ్‌గౌడ్ తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## 'స్వచ్ఛ సర్వేక్షణ్- అవార్డుల సాధనే లక్ష్యం

● నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రతపై దృష్టి ● నాలుగు నెలల పాటు ప్రత్యేక డ్రైవ్





విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: కొత్త ఏడాదిలో నగరాలు,పట్టణాలు స్వచ్ఛతను సంతరించు కోనున్నాయి. జనవరి నుంచి నాలుగు నెలల పాటు పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పుర, నగర పాలక సంస్థలు పనిచేయనున్నాయి. క్రమ పద్ధతిలో పరి శుభ్రతను పెంచాలని బావిస్తు న్నాయి. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం జాతీయ సా ్థయిలో ఏటా ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ఈ సారి రాష్ట్రానికి ఎక్కువ వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఘనవ్యర్థాల నిర్వహణ నుంచి పరిశుభ్రత వరకు ఒక్కో నగరం,పట్టణం వివిధ విభాగాల్లో మొత్తం 10,000 మార్కులు సాధించేలా వాటి మధ్య అంతర్గత పోటీ పెడుతున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు స్వచ్ఛ కార్యక్రమాలను సమీక్షిస్తారు.గత ఏడాది ఐదు నగరపాలక సంస్థలు, ఆరు పురపాలక సంఘాలు స్వచ్ఛ సర్వేక్షణ్-2025 అవార్డులు సాధించాయి. ఈసారి మరిన్ని అవార్డులు దక్కాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యాచరణ రూపొందిం చింది. ముఖ్యమంత్రి సైతం నెలలో మూడో శనివారం స్వచ ్ఛ కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛత ప్రాధాన్యం వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం ఏటా డిసెంబరు నుంచి పుర, నగరపాలక సంస్థలు హడావుడిగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రణాళిక లోపించడంతో నాలుగైదు నగరాలు, పట్టణాలే వీటిని దకి ్కంచు కుంటున్నాయి. ఈ సారి అన్ని నగరాలు, పట్టణాలకు ఇందులో భాగం కల్పిస్తున్నారు. కేంద్రం నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించేలా సన్నద్ధం చేస్తున్నారు. ఏటా ఏప్రిల్‌లో కేంద్ర అధికార బృందాలు రాష్ట్రంలో పర్యటించి స్వచ్ఛ కార్యక్రమా లను పరిశీలిస్తుం టాయి. నిర్దేశించిన ప్రమాణాల మేరకు పనులు చేస్తున్నారో లేదో అధికారులు విశ్లేషిస్తారు. ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తారు. ఢిల్లీ నుంచే ప్రజలకు నేరుగా ఫోన్లు చేసి తెలుసుకుంటారు. ప్రత్యక్ష పరిశీలన, ఫోన్ల ద్వారా చేసే ప్రజాభిప్రాయ సేవకణ ఆధారంగా మార్కులు కేటాయించి అవార్డులకు ఎంపిక చేస్తారు.

### అంతర్గత పోటీలతో ఫలితాలు

స్వచ్ఛ కార్యక్రమాలపై పుర, నగరపాలక సంస్థల మధ్య అంతర్గత పోటీ వల్ల మంచి ఫలితాలు వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక ్తం చేస్తున్నారు. కేంద్ర బృదాలు క్షేత్రస్థాయిలో పరిశీలించే అంశాల ఆధారంగా నగరాలు, పట్టణాలను తీర్చి దిద్దనున్నారు. 12 విభాగాల్లో మార్కులు కేటాయించ నున్నా రు. ఏప్రిల్ నాటికి నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాల అమలుతో కేంద్ర బృందాలు పరిశీలనలో మార్కులు సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

30-12pg10.qxd:30-12pg10.qxd 1/1/02 6:07 AM Page 1



# సబలెంకా సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ నెంబర్ వన్ అరియానా సబలెంకా ఓటమిపాలైంది. 50 సంవత్సరాల క్రితం మాజీ గ్రాండ్‌స్లామ్ విజేత బాబీ రిగ్స్‌పై బిల్లీ జీన్ కింగ్ సాధించిన ప్రసిద్ధ విజయానికి ఆధునిక పోటీగా అభివర్ణించబడిన బాటిల్ ఆఫ్ ది సెక్సెస్ మ్యాచ్‌లో నిక్ కిర్గియోస్ 6-3, 6-3 తేడాతో అరియానా సబలెంకాను ఓడించాడు. పాయింట్ కు ఒక సర్వ్ అనే నియమం అమలులో ఉండటంతో, ఇద్దరు ఆటగాళ్లు కీలకమైన క్షణాల్లో తమ డెలివరీలలో తడబడ్డారు. కిర్గియోస్ 4-3 ఆధిక్యం కోసం బ్రేక్ చేసి ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ సెట్‌లో 1-3 తేడాతో వెనుకబడిన తర్వాత ఈ అసాధారణ ఆస్ట్రేలియన్ పట్టుదలతో ప్రయత్నించాడు. బెలారసియన్ సబలెంకా లాంగ్ షాట్ పంపిన తర్వాత అతను పట్టుదలతో 3-3తో స్కోరు సాధించాడు.

# టి 20ల్లో 8 వికెట్లు తీసిన తొలి బౌలర్ సోనమ్

**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఎడమచేతి వాటం, మహిళా స్పిన్నర్ సోనమ్ యేషే తన పేరును లిఖించుకుంది, మహిళల, పురుషుల అంతర్జాతీయ లేదా ఇతర టీ20 మ్యాచ్‌లో 8 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచింది. మయన్మార్‌తో జరిగిన మూడో టీ20 సందర్భంగా 22 ఏళ్ల యెషే ఈ మైలురాయిని సాధించింది. సోనమ్ తన నాలుగు ఓవర్లలో ఏడు వికెట్లకు 8 పరుగులు ఇచ్చి, భూటాన్ 9 వికెట్లకు 127 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించగా, మయన్మార్‌ను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇక ఈ సిరీస్ చాలా ఏకపక్షంగా సాగింది, నాలుగు మ్యాచ్‌లలో సోనమ్ మొత్తం 12 వికెట్లు పడగొట్టింది. చివరి మ్యాచ్ సోమవారం జరగనుంది. మహిళల క్రికెట్‌లో, ఇండోనేషియాకు చెందిన రోహ్మాలియా బెంచ్‌మార్క్‌గా మిగిలిపోయింది. ఆమె 2024లో మంగోలియాపై 0కి అసాధారణమైన 7 వికెట్లు పడగొట్టింది.



మహిళల టీ20లు మహిళల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఫ్రెడెరిక్ ఓవర్‌డిజ్క్ (నెదర్లాండ్స్-ఫ్రాన్స్‌కు 7/3), అలిసన్ స్టాక్స్ (పెరూ-అర్జెంటీనాకు 7/3), మరియు సమంతి దునుకెడెనియా (చెక్ రిపబ్లిక్‌పై సైప్రస్‌కు 15/7) ఏడు వికెట్లు పడగొట్టారు, మొత్తం మీద మహిళల T20 మ్యాచ్‌లలో ఇలాంటివి నాలుగు అదనంగా నమోదయ్యాయి. సోనమ్ ప్రదర్శనకు ముందు, పురుషుల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 7 వికెట్లు రెండుసార్లు మాత్రమే రికార్డైంది. సయాజ్రుల్ ఇద్రస్ (2023లో చైనాపై మలేషియాకు 8 వికెట్లకు 7), అలీ దావూద్ (2025లో భూటాన్‌పై బహ్రెయిన్‌కు 19 వికెట్లకు 7) క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు పడగొట్టిన వారిగా నిలిచారు. అలాగే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో కూడా 7 వికెట్లు కేవలం రెండుసార్లు మాత్రమే నమోదయ్యాయి. కాలిన్ అకెర్మాన్ (లీసెస్టర్‌షైర్ తరపున 2019లో బర్మింగ్‌హామ్ బేర్స్‌పై 18కి 7) మరియు టాస్కిన్ అహ్మద్ (2025లో ఢాకా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దర్బార్ రాజ్‌షాహి తరపున 19కి 7)గా రికార్డు చోటు చేసుకుంది.



# ప్రపంచ వేదికపై భారత్ జైత్ర యాత్ర

**క్రికెట్ నుంచి చెస్ వరకు విజయాలు 2025**

**న్యూఢిల్లీ:** మరో 48 గంటల్లో ముగియనున్న 2025 సంవత్సరం భారత క్రీడా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ ఏడాదిలో వివిధ క్రీడల్లో మన యువ అథ్లెట్లు సాధించిన విజయాలు ప్రపంచ దేశాలను భారత్ వైపు తిరిగి చూసేలా చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో పరుగుల వర్షం కురిపించడం నుంచి, చదరంగం బోర్డుపై ప్రపంచ దిగ్గజాలను మట్టికరిపించడం వరకు భారత యువత తమ అజేయమైన ప్రతిభను చాటుతోంది. ఎంతోమంది యువ భారతీయ అథ్లెట్లు ప్రపంచ వేదికపై తమ ముద్ర వేయడమే కాకుండా, భారత క్రీడారంగం గురించి లోకం ఆలోచించే విధానాన్నే మార్చేశారు. క్రికెట్‌లో ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మాత్రే తదితరులు సంచలన ఆటతీరుతో వార్తల్లో నిలిచారు. కేవలం 14 ఏళ్ల వయస్సులోనే ఐపీఎల్ వేలంలో కోట్లు పలికి చరిత్ర సృష్టించిన సూర్య ఇప్పుడు భారత అండర్ 19 జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో కూడా యువ బ్యాటర్లు తమదైన ముద్ర వేస్తున్నారు. దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ఎంతోమంది కుర్రాళ్లు ఇప్పుడు జాతీయ జట్టులో కీలక ఆటగాళ్లుగా మారుతున్నారు. ఇక చెస్‌లో భారత్ ఇప్పుడు ప్రపంచ అగ్రగామిగా ఎదిగింది. భారత చెస్‌లో మరో సరికొత్త సంచలనం దివ్య దేశ్‌ముఖ్. గ్రాండ్ మాస్టర్ దివ్య మహిళల వరల్డ్ కప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించింది. ఫిడే మహిళల వరల్డ్‌కప్2025లో 19 ఏళ్ల ఈ యువతి అద్భుత విజయం సాధించి ఫైనల్లో సీనియర్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపిని ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. దీంతో కేవలం వరల్డ్‌కప్ గెలిచిన అత్యంత పిన్న చెస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. గ్రాండ్‌మాస్టర్ హోదా పొందకముందే ఈ ఘనత సాధించిన అరుదైన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పింది. ఆమె ఓవరాల్‌గా భారత్‌లో 88వ, మహిళల్లో 44వ గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచింది. అలాగే ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్2026కు అర్హత సాధించింది. ఇక గ్రాండ్‌మాస్టర్ డి. గుకేష్ సాధించిన విజయాలు అద్వితీయం. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అతి పిన్న వయస్సులో సంచలనాలు సృష్టించిన గుకేష్, ప్రజ్ఞానంద వంటి వారు రష్యా, అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పాడుతున్నారు. ఇతర క్రీడల్లో మెరుపులు: కేవలం క్రికెట్, చెస్ మాత్రమే కాదు, బ్యాడ్మింటన్, షూటింగ్, అథ్లెటిక్స్‌లో కూడా భారత యువత అద్భుతాలు చేస్తోంది. ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి నాకౌట్‌కు చేరిన ఇరిగేసి అర్జున్ రాపిడ్ రౌండ్ రాబిన్ దశలోనూ కార్ల్‌సన్‌కు ఓటమిని రుచి చూపించాడు. ఇక పారా ఆర్చర్ శీతల్ దేవి వరల్డ్ ఆర్చరీ పారా చాంపియన్‌షిప్స్ టైటిల్ గెలుచుకుంది. షూటర్ సామ్రాట్ రాణా ఐఎస్‌ఎస్‌ఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో విజయం సాధించి ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. పారా అథ్లెట్ సుమిత్ ఆంటిల్, అథ్లెట్ అనిమేశ్ కుజూర్ కూడా ఈ ఏడాది చెప్పుకోదగ్గ విజయాలు సాధించారు. అలాగే టీమ్ ఈవెంట్లలో భారత్ తొలిసారిగా మహిళల క్రికెట్ వన్డే వరల్డ్‌కప్ గెలిచింది. ఖోఖోలో పురుషులు, మహిళలు, కబడ్డీలో పురుషులు, మహిళల జట్లు చాంపియన్లుగా నిలిచాయి. మహిళల అంధుల క్రికెట్ జట్టు కూడా టీ20 వరల్డ్‌కప్ గెలిచి భారత క్రీడా వైభవాన్ని ప్రపంచానికి చాటింది.



## టాటా ఓపెన్ గోల్ఫ్‌లో ఒకే షాట్‌తో ఉత్కంఠ విజయం

### సంధుకు ఏడు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** రెండు వారాల క్రితం సీజన్‌లో ఆరో విజయం తర్వాత 2025 పిజిటిఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్ కిరీటాన్ని ఇప్పటికే పొందిన యువరాజ్ సంధు, టాటా ఓపెన్ 2025లో వన్‌స్ట్రోక్ విజయంతో మరో టైటిల్‌ను సాధించి సీజన్‌లో రికార్డు స్థాయిలో ఏడు టైటిళ్లను కైవసం చేసుకున్నాడు. బెల్దిహ్, గోల్మురి గోల్ఫ్ కోర్సులలో జరిగిన పిజిటిఐ సీజన్ ముగింపులో, ఓవర్‌నైట్ జాయింట్ లీడర్ అయిన 28 ఏళ్ల యువరాజ్ (67-64-68-65) చివరి రౌండ్ స్కోరును ఆరు అండర్ 65తో ముగించాడు. చివరి హోల్‌లో అతని మ్యాచ్ విన్నింగ్ బర్డీ ద్వారా ఈ వారం మొత్తం 20అండర్ 264తో హైలైట్ చేయబడింది. దీంతో ఒకే సీజన్‌లో అత్యధిక విజయాలు సాధించిన ఆటగాడిగా కొత్త రికార్డును నెలకొల్పాడు. రెండు వారాల క్రితం ఢిల్లీలో జరిగిన ఈ మ్యాచ్‌లో యువరాజ్ 2022 నుండి ఆరు విజయాల రికార్డును సమం చేశాడు. సంధుతో పాటు ఓవర్‌నైట్ జాయింట్ లీడర్‌గా ఉన్న 21 ఏళ్ల శుభమ్ జగ్లాన్ (68-66-65-66), రౌండ్ నాల్గవ భాగంలో బోగీ లేని ఐదు అండర్ 66తో వారం మొత్తం 19 అండర్ 265తో ముందుకు వచ్చాడు. ఈ టూర్‌లో అతని మూడవ ప్రదర్శనలోనే పిజిటిఐలో రెండవ రన్నరప్ స్థానాన్ని నమోదు చేశాడు. ఖలీన్ జోషి (66) మరియు వీర్ అహ్లావత్ (66) 14అండర్ 270తో మూడో స్థానంలో నిలిచారు.

## మహిళల హీరో హాకీ ఇండియా లీగ్‌లో

# పైపర్స్ విజయం

### 2-0 తేడాతో రాంచీ రాయల్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల హీరో హాకీ ఇండియా లీగ్ 2025-26 టోర్నీలో రాంచీ రాయల్స్‌పై 2-0 తేడాతో విజయం సాధించి ఎజీ పైపర్స్ తమ ప్రచారాన్ని ప్రారంభించింది. చివరి క్వార్టర్ ప్రారంభంలో టెరెసా వియానా సెకను జోడించి ఫలితాన్ని ఖరారు చేయడానికి ముందు, 27వ నిమిషంలో కెప్టెన్ నవనీత్ కౌర్ స్కోరింగ్‌ను ప్రారంభించింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు ఒకదానిపై మరొకటి ఆధిక్యం కోసం పోరాడటంతో చివరి వరకూ ఏ జట్టూ ప్రారంభంలో పెనాల్టీ కార్నర్‌ను అంగీకరించలేదు. రాంచీ రాయల్స్ హన్నా కాటర్ ద్వారా గోల్ కోసం ప్రయత్నించగా, నవనీత్ కౌర్, దీపిక పైపర్స్ తరపున ఆ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో రాయల్స్‌కు రుతుజా దాదాసో పిసల్ ద్వారా తొలి పెనాల్టీ కార్నర్ లభించింది. అయితే మరియా ఓర్టిజ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను పైపర్స్ గోల్ కీపర్ తొలి ప్రయత్నాలు గోల్స్ కాకుండా నిరోధించే యత్నం చేసింది. నవనీత్ శక్తివంతమైన స్ట్రైక్‌తో పెనాల్టీ కార్నర్‌ను తొలి గోల్‌గా మార్చింది. మూడవ క్వార్టర్‌లో రాంచీ రాయల్స్ సమం చేసే ప్రయత్నంలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది, కానీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. చివరి క్వార్టర్ ప్రారంభంలో, టెరెసా వియానా గోల్ కీపర్‌ను దాటుకుని డ్రిబుల్ చేసింది మరియు ప్రశాంతంగా ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది.



# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీలు




**ముంబయి, డిసెంబరు 29:** సెన్సెక్స్ నిఫ్టీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలతో ముగిసాయి. సోమవారం ట్రేడింగ్‌లో ఐటీ, రియల్టీ, ఫార్మా, ఆటో షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 345.91 పాయింట్లు క్షీణించి 84,695.54 వద్ద స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ కూడా 100.20 పాయింట్లు నష్టపోయి 25,942.10 వద్ద ముగిసింది. నెలవారీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ ఓ) గడువు సమీపిస్తుండటంతో మార్కెట్లో ఒడుదొడుకులు పెరిగాయని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీ కీలకమైన 26,000 మార్కు దిగువకు పడిపోవడం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించింది. టెక్నికల్‌గా చూస్తే, అమ్మకాల ఒత్తిడి కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. నిఫ్టీ 25,900 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 25,800-25,700 స్థాయిల వరకు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సెన్సెక్స్ షేర్లలో పవర్‌గ్రిడ్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, బీఈఎల్ వంటివి ప్రధానంగా నష్టపోయాయి. అయితే, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించడంతో లాభాలతో ముగిశాయి. స్మాల్ మిడ్‌క్యాప్ మార్కెట్‌లోనూ అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.52 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.72 శాతం మేర క్షీణించాయి. రంగాలవారీగా నిఫ్టీ ఐటీ, రియల్టీ, ఆటో సూచీలు పతనం కాగా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఎఫ్‌ఎంసీజీ సూచీలు స్వల్ప లాభాలను నమోదు చేశాయి. దేశీయంగా బలమైన ఆర్థిక ఫండమెంటల్స్ మార్కెట్‌కు కొంత మద్దతు ఇస్తున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు, భౌగోళిక రాజకీయాలపై నెలకొన్న అనిశ్చితులు ఇన్వెస్టర్లను అప్రమత్తం చేస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# వెండి ధరలు భారీగా పతనం

## రూ.21వేలు తగ్గుదల, పసిడి ధరల్లోను అదే తీరు

**ముంబయి, డిసెంబరు 29:** ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పతనం చవిచూసాయి. ఎంసీఎక్స్‌లో మార్చి కాంట్రాక్ట్ వెండి కిలో ధర ఒక్కసారిగా రూ.21 వేలు పడిపోయింది. సోమవారం రూ.2.54 లక్షలతో గరిష్ఠాన్ని తాకిన వెండి ఆ తర్వాత గంటలోనే 2.33 లక్షల కనిష్ఠాన్ని తాకింది. స్పాట్ మార్కెట్‌లో కూడా వెండి ధర తగ్గింది. హైదరాబాద్‌లో అంతకుముందు రూ.2.50 లక్షలు పలికిన వెండి కిలో ధర రూ.2.39 లక్షల స్థాయికి దిగి వచ్చింది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా ఇటీవల బంగారం, వెండి ధరలు దూసుకుపోయాయి. ముఖ్యంగా వెండి ధరలు ఎన్నడూ లేని రీతిలో పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో 50 డాలర్లకు దిగువనే ట్రేడవుతూ వచ్చిన వెండి ఇటీవల అనూహ్యంగా పెరిగింది. సోమవారం ఒక దశలో 80 డాలర్ల పైకి చేరుకుంది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధర కూడా సుమారు 2 శాతం పడిపోయింది. ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల పసిడి రూ.1.37 లక్షల స్థాయికి పడిపోయింది. ఫ్యూచర్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పడిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. రష్యాఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం విషయంలో కీలక ముందడుగు పడింది. శాంతి ఒప్పందానికి




ఇరువురు దేశాధినేతలు సుముఖంగా ఉండటంతో యుద్ధానికి తెరపడుతుందన్న అంచనాలు వెండి ధర పడిపోవడానికి కారణమైంది. వెండి ఏడాదిలో 181 శాతం పెరిగింది. గరిష్ఠాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం, భారత్ అమెరికాల వాణిజ్య ఒప్పందంలో స్తంభన, ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లు, డాలర్ రూపాయి మారకం రేట్లు, ఈక్విటీల్లో అంతంతమాత్రమే రిటర్నులు వంటి కారణాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి మార్గంగా పసిడి, వెండి ఖనిజాలపై పెట్టుబడులు పెంచుతూ పోయారు. అందుకే అటు గ్లోబల్ మార్కెట్‌లోను, స్పాట్ దేశీయ మార్కెట్, ఫ్యూచర్ మార్కెట్లలో కూడా ధరలు ఒక్కసారిగా పెరిగాయి.

# కృత్రిమ మేధతో పెరుగుతున్న లేఆఫ్‌ల భయం

## ఒక్క యేడాదిలోనే 1.22 లక్షలమంది తొలగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** టెక్ రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది. కృత్రిమ మేధ ప్రవేశం, దేశాల మధ్య అనిశ్చిత పరిస్థితులు వెరసి ప్రపంచ వ్యాప్తంగా ఐటీ సెక్టార్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. చిన్న కంపెనీల నుంచి మొదలుకొని దిగ్గజ టెక్ సంస్థల వరకు అన్నీ తమ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేస్తూ మానవ వనరుల్ని క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా వేల సంఖ్యలో ఉద్యోగులు కొలువులను కోల్పోతున్నారు. ఈ ఏడాది ఐటీ కంపెనీలు లక్ష మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక సర్వేలో తేలింది. ప్రపంచ వ్యాప్తంగా 551 టెక్ కంపెనీలు ఈ ఏడాది 1.22 లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగించాయి. టిసిఎస్‌తోపాటు అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, సేల్స్‌ఫోర్స్, హెచ్‌పీ, యాపిల్, మెటా, గూగుల్ వంటి పెద్దపెద్ద సంస్థలు ఖర్చు



తగ్గించుకునేందుకు భారీగా ఉద్యోగులను తొలగించాయి. అమెజాన్ ఈ ఏడాదిలో దాదాపు 14,000 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. క్లౌడ్ సర్వీసెస్, డివైజెస్, రిటెయిల్, అడ్వర్టైజింగ్, గ్రాసరీస్ విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితమయ్యారు. వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్‌లోనూ కోత పడింది. ఈ ఏడాదిలో 15 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేసింది. ఇందులో ఒక్క జులైలోనే 9 వేల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారు. ఏఐ పుణ్యమా అని దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. ఈ క్రమంలో భారత అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్ వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించింది. తమ మొత్తం ఉద్యోగుల్లో 2 శాతానికి సమానమైన 12 వేల మంది ఉద్యోగులపై టీసీఎస్ వేటు వేసింది. చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థికసవాళ్లను ఎదుర్కొంటోంది. ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్‌బు టాన్ బాధ్యతలు స్వీకరించాకసంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. జులైలో తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం తగ్గించుకుంటున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2024 చివరికి 1,09,800 గా ఉండగా 2025 చివరికి 75 వేలకు పరిమితం చేయాలని నిర్ణయించుకుంది. ఏఐ వినియోగం నేపథ్యంలో 4 వేల మంది కస్టమర్ సపోర్ట్ సిబ్బందిని తొలగించినట్లు సేల్స్‌ఫోర్స్ తెలిపింది. పర్సనల్ కంప్యూటర్లను తయారు చేసే హెచ్‌పీ కూడా సుమారు 6 వేల మంది వరకు ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు ప్రకటించింది. యాపిల్, మెటా, గూగుల్, వెరిజోన్, సీమెన్స్ వంటి సంస్థలు కూడా భారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. వెరిజోన్ 13 వేల మందికిపైగా తొలగించనున్నట్లు నవంబర్‌లో ప్రకటించింది. సీమెన్స్ 6వేల మందిని తొలగించనున్నట్లు తెలిపింది.




## కొత్త యేడాదిలో బ్యాంకు సెలవులు ప్రకటించిన ఆర్బీఐ

**ముంబయి, డిసెం బరు 29:** కొత్త సంవత్సరంలోకి మరికొద్దిరోజుల్లోనే ప్రవేశిస్తుండటంతో భారతీయ రిజర్వుబ్యాంకు కొత్త సంవత్సరంలో బ్యాంకుల శెలవులను ప్రకటించింది. రిపబ్లిక్‌డే, గాంధీ జయంతి, పంద్రాగస్టు దీపావళి వంటి వాటికి దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవులుంటాయి. అలాగే రెండు, నాలుగోశని వారాలు కూడా బ్యాంకులు పనిచేయవు. ఆది వారం ఎలాగూ సెలవు దినమే ఇవికాకుండా ఆర్బీఐ ప్రకటించిన సెలవులు కూడా కస్టమర్లు గుర్తుపెట్టుకోవాలి. వచ్చేనెల 15 మకరసంక్రాంతి, 26 రిపబ్లిక్‌డే, మార్చిలో మూడోతేదీ హోలీ, 19వ తేదీ ఉగాది, 20నఎపిలోను, 21వతేదీ తెలంగాణలోను రంజాన్, మార్చి27వ తేదీ శ్రీరామనవమి పర్వది నాల్లో బ్యాంకులకు సెలవులుంటాయి. ఏప్రిల్‌లో ఖాతాలు ముగించే రోజు ఏప్రిల్ ఒకటి కాగా ఏప్రిల్3 గుడ్‌ఫ్రైడే, బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14, మే ఒకటవ తేదీ మేడే, మే 27వ తేదీ బక్రీద్‌లకు శెలవులు. జూన్‌లో ఏపీలో 25, తెలంగాణలో 26తేదీల్లో మొహర్రం, ఆగస్టు 15న పంద్రాగస్టు వేడుకలు, 25వ తేదీ ఎపి, 26వ తేదీ తెలంగాణల్లో మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబరు 4న శ్రీకృష్ణ జన్మాష్టమి, 14వ తేదీ వినాయక చతుర్థి, అక్టోబరు2 గాంధీ జయంతి, 20వ తేదీ విజయ దశమి, నవంబరులో 24తేదీ గురునానక్ జయంతి, 8వతేదీ ఆదివారం దీపావళి, డిసెంబరు 25క్రిస్మస్ రోజుల్లో బ్యాంకులకు సెలవులుంటాయని ఆర్‌బీఐ ప్రకటించింది.

# ఐపిఒలతో వచ్చే యేడాది రూ.4 లక్షలకోట్ల నిధులు

## అంచనా వేస్తున్న ఆర్థికసేవల సంస్థలు

**ముంబయి, డిసెంబరు 29:** ట్రేడింగ్ సంవత్సరం అంటే కేలండర్ 2025లో మొత్తం ఐపిఒల ద్వారా 1.95 లక్షలకోట్లు కంపెనీలు నిధులు సమీకరించుకోగలిగాయి. వీటిలో 103 మెయిన్ బోర్డు ఐపిఒలు, 270 ఎస్ఎంఇ ఐపిఒలు ఉన్నట్లు తేలింది. 2026లో కూడా ప్రైమరీ మార్కెట్ల ద్వారా సుమారు 4 లక్షలకోట్లు నిధులు సమీకరించే అవకాశం ఉందని పాంటోమత్ బిజినెస్ సంస్థ ప్రకటించింది. భారీ కంపెనీల తోపాటు మిడ్‌సైజ్, వర్ధమాన కంపెనీలు కూడా మార్కెట్లద్వారా నిధులు సమీకరించుకుంటున్నాయి. పబ్లిక్, ప్రైవేటు క్యాపిటల్‌పరంగా చూస్తేప్రైమరీ మార్కెట్‌లోనిధుల సేకరణ 49శాతం వాటాతో ఉంది. అదే అమెరికాలో కేవలం 9శాతం, యూరోప్‌లో 13శాతం మాత్రమే నిధుల సమీకరణ ఉంది. దేశీయంగా




ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరుగుతుండటం, చట్టపరంగా ఇష్యూ జారీని సులభతరం చేయడం, ఇన్వెస్టర్లకు రక్షణ కల్పించడం వంటి వాటితో ఐపిఒలతోనే కంపెనీలు ఇపుడు నిధులు సేకరిస్తున్నాయి. చైనాలో పబ్లిక్ మార్కెట్ ఆధిపత్యం ఉంటుంది. ప్రైవేటు క్యాపిటల్‌కంటే 18 రెట్లు ఎక్కువ. అదే భారత్‌లో అయితే ఐపిఒలతో నగదు లభ్యత పెరుగుతోంది. క్యాపిటల్ సమీకరణకు ముఖ్యవనరుగా మారుతోంది. 2015-2019వరకూ క ఏవలం 1100 కోట్లు సమీకరిస్తే 2020లో 1570 కోట్లు, సమీకరించాయి. కొన్ని ఐపిఒలు అయితే రూ.11 కోట్ల నుంచి 24 కోట్లకు కూడా పెరిగాయి. భారత్‌లో మెయిన్‌బోర్డు ఐపిఒలు దశాబ్దకాలంగా పెరుగుతున్నాయి గత పదేళ్లనుంచి చూస్తే 29 శాతం పెరిగాయి. ఎస్ఎంఇ ఐపిఒ నిధులసేకరణ 46శాతంగా ఉంది. అయితే నిధుల సేకరణ తోపాటు కంపెనీలు తమ వాటాలను విక్రయించు కోడానికి కూడా ఐపిఒలు నిలుస్తున్నాయి. ఈ ఏడాది నవంబరులో 23 కంపెనీలు 3.2బిలియన్ డాలర్లు విత్‌డ్రాచేసుకున్నాయి. ఏడు కంపెనీల నిష్క్రమణంతో ఐపిఒలద్వారా 1.5బిలియన్ డాలర్లు విత్‌డ్రా అయ్యాయి. బ్యాంక్ ప్రమోట్ చేసిన ఆర్థిక లిస్టింగ్‌లు రూ.12,500 కోట్లు ఐపిఒలకు వచ్చాయి. హెచ్‌డిపి ఫైనాన్షియల్ సర్వీసెస్ ఒక్కటే ఐపిఒకు వచ్చింది. 100 కోట్లనుంచి 500 కోట్ల విభాగంలోనే ఐపిఒలు 58శాతం వరకూ పెరిగాయి. వెయ్యినుంచి ఐదువేల కోట్ల సెగ్మెంట్‌లో 68శాతం వృద్ధిని నమోదుచేస్తున్నట్లు తేలింది. ఐదువేల కోట్లకు పైబడి ఉన్న ఐపిఒలు 8 నుంచి 14శాతంగా ఉన్నాయి.

# నవంబరులో ఐఐపి 6.7% వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత్ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ నవంబరునెలలో రెండేళ్ల గరిష్టాన్ని తాకింది. 6.7శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. జిఎస్టీ రేట్ల క్రమబద్ధీకరణ ఆర్డర్లుపెరగడం వంటి వాటితో ఐఐపి వృద్ధిని నమోదుచేసినట్లు తెలుస్తోంది. ఫ్యాక్టరీ ఉత్పత్తిపరంగాచూస్తే గత ఏడాది నవంబరు ఐదు శాతం మాత్రమే ఉంది. గతంలో అత్యధికంగా నవంబరు 2023లో 11.9శాతం నమోదు అయింది. పండుగలు, జిఎస్టీ రేట్లు కొన్ని వినియోగరంగ ఉత్పత్తులపై తగ్గడంతో డిమాండ్‌నుపెంచింది. వినియోగం కూడా పెరిగింది. దీనివల్లనే ఉత్పత్తిసూచీ మరింత ముందుకు దూకిందని ప్రభుత్వం చెప్తోంది. ఒకరకంగా పేరుకుపోయిన ఉత్పత్తిరంగ ఆర్డర్లన్నీ కూడా



జిఎస్టీ హేతుబద్ధీకరణతో మొత్తం కరిగిపోయాయి. ఈ ఏడాది సెప్టెంబరు 22నుంచి కూడా జిఎస్టీ రేట్లను శ్లాబ్‌లను క్రమ బద్ధీకరించిన సంగతి తెలిసిందే. ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితినాయర్‌మాట్లాడుతూ అమెరికా సుంకాలు, జరిమానాలు కొన్ని ఉత్పత్తిరంగ విభాగాలపై ప్రభావంచూపించినా జిఎస్టీ రేట్‌కట్‌తో ఇవన్నీ తుడిచిపెట్టుకునిపోయినట్లు తెలిపారు. ఇక విద్యుత్ డిమాండ్ 2025 డిసెంబరులో పెరిగింది. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి గడచిన రెండునెలల్లోను పెరిగిందనే భావించాలి. ఇక డిసెంబరులో కూడా ఐఐపి వృద్ధి 3.5 నుంచి 5శాతంగా ఉండవచ్చని ఆమె అంచనావేసారు. అక్టోబరునెల ఐఐపి సూచీ వృద్ధిని 0.5శాతంగా కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. ఎన్ఎస్ఒ డేటా ప్రకారం నవంబరులో ఉత్పత్తిరంగ తయారీ 8శాతంపెరిగింది. మైనింగ్ 5.4శాతం, విద్యుత్ ఉత్పత్తి మాత్రం 4.4శాతంగా మాత్రమే ఉంది. ఇక ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సమిష్టిగా చూస్తే 4.1నుంచి 3.3శాతానికి తగ్గింది. ఉత్పత్తిరంగంలో 8శాతం వృద్ధివల్లనే ఐఐపి వార్షిక పద్ధతిలో నవంబరు నెలకుగాను 6.7శాతం వృద్ధిని రాబట్టిందని ఎన్ఎస్ఒ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.




# శ్రీ సంపత్ వినాయక స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ఆశీలమెట్ట సమీపంలో వున్న శ్రీ సంపత్ వినాయక స్వామి దేవాలయంలో సోమవారం హుండీలు లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ వారి కార్యాలయ సీనియర్ సహాయకులు డీజీపీ ప్రభావతి పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుటుంబ సభ్యులు టి.ఆర్. చోళన్ సమక్షంలో ఆలయ సిబ్బంది, శివ జ్యోతి సేవా సమితికి చెందిన 40 మంది సభ్యులచే ధర్మహుండీలు(4) లెక్కింపు జరిగింది. 30 రోజులకు 227.500 గ్రాములు వెండి రూపేణా, రూ.18,89,330,నగదు రూపేణా, రూ.92,236 చిల్లర రూపేణా వేరశి రూ.19,81,566 ఆదాయం సమకూరింది. రూ. 111 బ్యాంకర్ చెక్, 83 యూఎస్ఎ డాలర్స్, 10 సింగపూర్ డాలర్స్,10 సాదీ రియల్స్ హుండీలో లభించాయి. ఈ ఆదాయంను బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యబాగ్, విశాఖపట్నంకి అప్పగించిన్నట్లు ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి డి వి పి ప్రసాద్ రావు వివరించారు.

# అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

పాయకరావుపేట నియోజకవర్గంలో కీలకమైన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనకాపల్లి జిల్లా యస్.రాయవరం మండలం అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలుపుతూ ప్రకటించారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లితో పాటు అడ్డ రోడ్డు, ఇతర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కీలక భూమిక పోషించి.. ఇటువంటి కీలక నిర్ణయం ఆమోదం ఈ ప్రాంత ప్రజలకు ఊహించలేని ఆనందం వైపు నడిపించింది. ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడం వల్ల పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని హోం మంత్రి వంగలపూడి అనిత ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక విలేకరులకు ఫోన్ ద్వారా సంతోషం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ లతోపాటు పలు రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతోహోం మంత్రి అనిత సారధ్యంలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని స్థానిక ప్రజలు మేధావులు ఇతర వర్గాలకు చెందిన ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి అనిత కి నియోజకవర్గ ప్రజలు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, చించెలపు ప్రదీప్, గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



# టూటా-ఎర్నాకులం రైలులో మంటలు



10లో

రెండు ఏసీ బోగీలు దగ్ధం -ఒక ప్రయాణికుడు మృతి -సంఘటన స్థలాన్ని పరిశీలించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా

# శాఖలకు నిర్ధేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలి

ఐవిఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు మెచ్చే విధంగా పనిచేయాలి -పాఠశాలల దత్తత అధికారులు ప్రతినిత్యం పాఠశాలలను సందర్శించాలి -జిల్లాలో వంద గ్రామాలను ఒడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



10లో

# విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో పబ్లిక్ గ్రీవెన్స్



10లో

# 10 జోన్లుగా జీవీఎంసీ పునర్వ్యవస్థీకరణ

జనవరి 1 నుంచి అన్ని జోనల్ కార్యాలయాల్లో కార్యకలాపాలు ప్రారంభం -జోనల్ కార్యాలయాలు ప్రారంభానికి సిద్ధం చేయాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

జీవీఎంసీ పరిధిలో 2026 జనవరి 1వ తేదీ నుంచి పునర్వ్యవస్థీకరించిన 10 జోనల్ కార్యాలయాలను కార్యాచరణ ప్రారంభించాలని జోనల్ కమిషనర్ లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న జోనల్ పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, దానికనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఎనిమిది జోన్లను 10 జోన్లుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జోన్లకు సంబంధించి జోనల్ కార్యాలయాలు, అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. 2026 జనవరి 1వ తేదీ నుండి 10 జోనల్ కార్యాలయాలు పనిచేయాలని అందుకు సంబంధించిన ఫైల్స్, రికార్డులు తారుమారు కాకుండా ఒక క్రమ పద్ధతిలో ఆయా జోన్లకు తీసుకువెళ్లాలన్నారు. ఇకపై సిబ్బంది, అధికారులు ఆయా జోనల్ కార్యాలయాల నుండి విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయా జోనల్ కార్యాలయం పరిధిలో ఉన్న వార్డులు, సచివాలయాలు ప్రజలకు తెలిసే విధంగా సచివాలయాల వారీగా వార్డు కార్యదర్శులు అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్లను, అధికారులను కమిషనర్ ఆదేశించారు. జీవీఎంసీ క్రొత్త జోన్ల వివరాలు..భీమునిపట్నం జోన్- వార్డులు: 1, 2, 3, 4- మొత్తం 4 వార్డులు- 58.884 చ.కి.మీలు.మధురవాడ జోన్- వార్డులు: 5, 6, 7, 8, 98 - మొత్తం 5 వార్డులు - 95.668 చ.కి.మీ లు.ఈస్ట్ జోన్- వార్డులు: 9, 10, 11, 12, 13, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 28- మొత్తం 15 వార్డులు -10వ పేజిలో

# మురికివాడ ప్రాంతాల్లో.. ఇళ్ల నిర్మాణాలకు కృషి

వెలంపేటలో పర్యటించిన మంత్రి నారాయణ -మంత్రికి సమస్యలు వివరించిన మేయర్, ఎమ్మెల్యే, జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ఏపీలోనే అత్యధిక మురికివాడ ప్రాంతాలున్న విశాఖలో నిర్వాసితులకు తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశించారని, అందుకోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్టు ఏపీ మున్సిపల్ మంత్రి డా.పి.నారాయణ స్పష్టం చేశారు. విశాఖ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన దక్షిణ నియోజకవర్గంలోని వెలంపేట, లక్ష్మీ నగర్ తదితర మురికివాడ ప్రాంతాల్లో మేయర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎమ్మార్డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌తో పాటు ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలేమున్నాయంటూ స్థానికుల్ని అడిగి 10వ పేజిలో

# మొట్టమొదటిసారి విశాఖపట్నం పోర్ట్‌కు, డిప్యూటీ చైర్‌పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారి



**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్‌పర్సన్‌గా మొట్ట మొదటిసారిగా నియామకమైన మహిళా ఐఏఎస్ అధికారి రోష్నీ అపరాంజి కోరాటి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం పోర్ట్‌లో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారిణిగా ఆమె చరిత్ర సృష్టించారు. అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన రోష్నీ అపరాంజి కోరాటి విశాఖపట్నానికి చెందినవారు. ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖపట్నంలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్ట్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు ఆమె డిప్యూటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం అత్యంత గర్వకారణం. 3 ఏప్రిల్ 1984న జన్మించిన రోష్నీ, ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం మాస్ కమ్యూనికేషన్‌లో మాస్టర్స్ డిగ్రీలో గోల్డ్ మెడలిస్ట్. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో విస్తృత పరిపాలనా అనుభవం కలిగిన ఆమె, అస్సాంలో జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అనంతరం అదే జిల్లాకు కలెక్టర్, జిల్లా మజిస్ట్రేట్‌గా సేవలందించారు. ధేమాజీ జిల్లా కలెక్టర్, జిల్లా మజిస్ట్రేట్‌గా పనిచేసి గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధిన శాఖలలో తనదైన ముద్ర వేశారు. అదేవిధంగా అస్సాం ప్రభుత్వంలో ప్రాథమిక విద్యాశాఖ కార్యదర్శిగా, సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ)10వ పేజిలో

# ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తాం: ఎస్పీ తుహిన్ సిన్హా

**(అనకాపల్లి/నక్కపల్లి ప్రభాతవార్త)**

ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి పలు ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూల నుంచి కార్యాలయానికి వచ్చిన వారితో ఎస్పీ మాట్లాడారు. అనంతరం వారి వద్ద నుంచి ఫిర్యాదు పత్రాలు స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు-34, కుటుంబ కలహాలు 3, మోసపూరిత వ్యవహారాలు-3, ఇతర విభాగాలకు చెందినవి-20 వరకు కార్యాలయం చేరాయి. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులను ఆదేశిస్తూ.. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించి 10వ పేజిలో



# పెన్షన్ పంపిణీలో కార్యకర్తలు, నాయకులందరూ పాల్గొనాలి

విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభి రామ్



**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ప్రతి నెల 1న ఇచ్చే సామాజిక పెన్షన్లు ఈ జనవరి 1వ తేదీ సెలవు దినం కావడంతో ముందు రోజు డిసెంబర్ 31న ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చోడే వెంకట పట్టాభి రామ్ పేర్కొన్నారు. సోమవారం ఎంవీపి కాలనీ వున్న తమ కార్యాలయంలో పట్టాభి మాట్లాడుతూ, కార్యకర్తలు, నాయకులు అందరూ ప్రతి నెల పెన్షన్ పంపిణీలో పాల్గొని, తప్పనిసరిగా మై టిడిపి యాప్‌లో అటెండెన్స్ నమోదు చేసి ఫోటోలు అప్డేట్ చెయ్యాలని కోరారు.

# ఎల్‌టీపీ గుప్పెట్లో గాజువాక టౌన్ ప్లానింగ్

లంచాల లాగిన్‌లుగా 1086325, 327,337,328 -700కు పైగా నిర్మాణాల అనుమతులు కోసం దరఖాసు -అన్నింటికి ఓకే చెప్పిన అధికారులు -ఒక్కొక్క ఫైల్‌కు సర్వీస్ ఛార్జ్ రూ.10 వేలు పైనే -రూ.1కోటి స్వాహా -20ఏళ్లుగా జోన్ 5 టౌన్ ప్లానింగ్"లో తిష్ట -కోట్లల్లో అక్రమార్జన -అధికారులకు ఆయన మాట వేదం -కమిషనర్, ఏసీబీ, విజిలెన్స్ దృష్టి సారించాలని డిమాండ్




10లో

## జర్నలిస్టులకు సామాజిక స్పృహ అవసరం : వెస్ట్ జోన్ ఏసిపి పృథ్వీరాజ్

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



జర్నలిస్టులకు సామాజిక స్పృహ కావాలని వెస్ట్ జోన్ ఏసీపీ పృధ్వీరాజ్ అన్నారు.. సోమవారం ఉదయం ఐటిఐ జంక్షన్, జీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవి కుమార్, కార్యదర్శి చందు యాదవ్‌ల ఆధ్వర్యం లో కంచరపాలెం టూ పెందుర్తి యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టులు సమాజాన్ని ప్రభావితం చేసే వార్త కథనాలను రాయడంతో పాటుగా ఎస్సీ ఆర్డబ్ల్యూఏ వంటి అసోసియేషన్లు నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని అందరినీ కలుసు కోవడం ద్వారా సామాజిక స్పృహ పెరుగుతుందన్నారు. జర్నలిస్టులలో వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయమని అన్నారు.. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా అసోసియేషన్ సేవలు అందిస్తుంది అన్నారు. రాబోయే రోజుల్లో అసోసియేషన్ కార్యక్రమాలను మరింత విస్తరణ చేసి వర్కింగ్ జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు. కంచరపాలెం సీఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పాత్రికేయులు పనిచేస్తున్నారని అన్నారు. వెస్ట్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా అనేకమంది వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ఆవశ్యకతను ఎప్పటికప్పుడు వార్త కథనాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యవంతులుగా తయారు చేయడంలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. గాజువాక ప్రాంతంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ట్రాఫిక్ పోలీసులు మాదిరిగానే ప్రతి ప్రాంతంలో ప్రజలు కమ్యూనిటీ ట్రాఫిక్ పోలీసులుగా మారి ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ వాహనాలు నడపాలంటూ సూచించారు. ఎయిర్‌పోర్టు సిఐ శంకర్ నారాయణ మాట్లాడుతూనేటి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటేజర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధి నిర్వహణ చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు. కంచరపాలెం క్రైమ్ ఎస్సై మారుఫ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మీడియా సహకారం ఎంతో అవసరమని అన్నారు. జర్నలిస్టులకు వెల్ఫేర్ చూడడం కోసం అసోసియేషన్లు ఎంతో అవసర మని అన్నారు. అనంతరం ఎస్సీ ఆర్డబ్ల్యూఏ కంచరపాలెం టూ పెందుర్తి యూనిట్ సభ్యులకు అతిథుల చేతుల మీదుగా డైరీలు, స్వీట్స్‌ను పంపిణీ చేశారు. ఎస్సీ ఆర్డబ్ల్యూఏ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి చందు యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు అతిథులందరినీ దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అవతారం, పవన్ సాయి, శ్రీరామ్, ప్రసాద్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 100 వినతులు : జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**



జీవీఎంసీలో సోమవారం నిర్వహించిన ఖీప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అన్ని విభాగాలకు కలిపి 100 వినతులు వచ్చా యని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ఎస్ వర్మలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ 100 ఫిర్యాదుల్లో.. ముఖ్యంగా భీమిలి జోన్‌కు 06, మధురవాడ జోన్ కు 16, ఈస్ట్ జోన్‌కు 15, వెస్ట్ జోన్‌కు 07, నార్త్ జోనుకు 06, సౌత్ జోన్‌కు 12, పెందుర్తి జోన్ కు 07, అగనం పూడి జోన్‌కు 02, గాజువాక జోన్‌కు 07, అనకాపల్లి జోన్‌కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 21 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ !! అకౌంట్సు విభాగమునకు 14, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 43, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 05 కలిపి మొత్తంగా 100 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బివి రమణ, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, సిపి, డిసిపి లు, ఎసిపి లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు,బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

### భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కారం : జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్

అనకాపల్లి, డిశంబరు 29, ప్రభాతవార్త:



భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్ తెలిపారు. సోమ వారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమం లో జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్య నారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని దరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను వడ్డీ లేకుండా డిసెంబర్ 31 లోగా చెల్లించండి



### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

202526 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి, రెండవ అర్ధ సంవత్సరం(1 అక్టోబర్ 25 నుంచి 31 మార్చి 26 వరకు)నకు జీవీఎంసీకి చెల్లించవలసిన ఆస్తి పన్ను (ఇంటి పన్ను, ఖాళీ స్థలము పన్ను) వడ్డీ లేకుం డా చెల్లించేందుకు ఈ నెల 31తో గడువు ముగియు చున్నందున పన్నుదారులు తక్షణం తమ పన్నులను చెల్లించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నగర పరిధిలోని ఆస్తి పన్ను యజమానులు అందరూ, నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్ను బకాయిలు గడువులోగా చెల్లించి వడ్డీ చెల్లింపు నుండి నివారణ పొందవలసినదిగా ఆయన కోరారు. మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్ను మరియు ఖాళీస్థలముల పన్ను సులభతరంగా చెల్లింపు చేయుటకు, ప్రజల సౌకర్యార్థం జి.వి.యం.సి. వెబ్ పోర్టల్ నందు ఆస్తిపన్ను చెల్లింపు చేయుటకు క్రెడిట్ / డెబిట్ కార్డులు / నెట్ బ్యాంకింగ్ / యు.పి.ఐ లేదా యు.పి.ఐ. క్యూఆర్. కోడ్ (భారత్ పే, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటియం, క్రెడ్ పే) మొదలగు చెల్లింపు మాధ్య మాల ద్వారా ఆస్తిపన్ను చెల్లింపుచేయు సదుపాయం కల్పించబడినదన్నారు. నగర పరిధిలోని గృహ యజమానులు/ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ సౌలభ్యమును వినియోగించుకొని, ఈ నెల 31వ తేదీ లోపు ఆస్తిపన్ను (ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలము పన్ను) చెల్లించి, 202526 సం.రం. 2వ అర్ధ సంవత్సరం ఆస్థిపన్నుపై వడ్డీ చెల్లింపు నుండి నివారణ పొందవలసినదిగా, నగర అభివృద్ధిలో భాగస్వాములు కావలసినదిగా కమిషనర్ కోరారు.

## 10 జోన్లుగా జీవీఎంసీ పునర్వ్యవస్థీకరణ

9వ పేజీ తరువాయి

48.527 చ.కి.మీ లు.నార్త్ జోన్ – వార్డులు: 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55 – మొత్తం 17 వార్డులు – 19.928 చ.కి.మీలు.సౌత్ జోన్ – వార్డులు: 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41 – మొత్తం 13 వార్డులు – 9.698 చ.కి.మీలు.వెస్ట్ జోన్ – వార్డులు: 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92 – మొత్తం 14 వార్డులు – 72.937 చ.కి.మీలు.పెందుర్తి జోన్ – వార్డులు: 88, 93, 94, 95, 96, 97 – మొత్తం 6 వార్డులు – 75.038 చ.కి.మీలు.గాజువాక జోన్ – వార్డులు: 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, 87 – మొత్తం 15 వార్డులు – 108.115 చ.కి.మీలు.అగనంపూడి జోన్ – వార్డులు: 77, 78, 79, 85 – మొత్తం 4 వార్డులు – 102.830 చ.కి.మీలు.అనకాపల్లి జోన్ – వార్డులు : 80, 81, 82, 83, 84 – మొత్తం 5 వార్డులు – 41.079 చ.కి.మీలు గా విభజించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇకపై జీవీఎంసీ కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాలు ,సేవలు ఆయా జోనల్ కార్యాలయాల ద్వారా పొందవచ్చునని తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తాం: ఎస్పీ తుహిన్ సిన్హా

9వ పేజీ తరువాయి

ఏడు రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలపై చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి అని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ.. ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొట్టమొదటిసారి విశాఖపట్నం పోర్ట్‌కు, డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారి

9వ పేజీ తరువాయి

మిషన్ డైరెక్టర్‌గా సేవలందించారు. వ్యవసాయశాఖ కార్యదర్శిగా, ఎఆర్ఐఎఎస్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీకి నియామకానికి ముందు, కేంద్ర డిప్యూటేషన్‌లో విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ (విఎస్ఈజెడ్)లో జాయింట్ డెవలప్ మెం ట్ కమిషనర్‌గా పనిచేశారు. 2018లో ప్రజాపరిపాలనలో విశిష్ట సేవలకుగాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు పొందిన ఆమె, సమర్థవంతమైన ప్రజాసేవకురాలిగా విశేషంగా గుర్తింపు పొందారు.

## మురికివాడ ప్రాంతాల్లో.. ఇళ్ల నిర్మాణాలకు కృషి

9వ పేజీ తరువాయి

తెలుసుకున్నారు. మేయర్, ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్, జీవీఎంసీ కమిషనర్ తదితరులు ఇళ్ల నిర్మాణా లకు సంబంధించిన అంశాలపై మంత్రికి వివరించారు. 50ఏళ్లుగా ఇదే ప్రాంతంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు తక్షణమే ఇళ్లు మంజూరు చేయాలని స్థానికులు మంత్రిని కోరారు. వర్షాకాలంలో ఇక్కట్లు పడుతున్నామని, 177 కుటుంబాలకు ఇళ్లు నిర్మించి మౌలిక సదుపా యాలు కల్పించాలని మంత్రికి నివాసితులు విజ్ఞప్తి చేశారు. ఆయా నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి స్వయంగా వారు పడుతున్న ఇబ్బందుల్ని కూడా మంత్రి నారాయణ పరిశీలించారు. అయితే ఆరు చదరపు అడుగుల స్థలంలో జీవనం సాగించడం బాధాకరమన్నారు. ఈ ప్రాంతాన్ని స్పెషల్ ప్రాజెక్టుగా తీసుకుని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, వాస్తవ పరిస్థితుల్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఏపీలోనే మోడల్ నియోజకవర్గం.. చాలాకాలంగా వెలంపేట మురికివాడ ప్రాంత సమస్య అలాగే ఉండిపోయిం దని, ఈ ప్రాంత అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వమే నేరుగా దృష్టి సారించడం అభినందనీయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. లక్ష్మీ నగర్ లేఅవుట్తో పాటు మరో ఐదు ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని, ఆయా సమస్యలు పరిష్కరిస్తే విశాఖ దక్షిణ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశామని, కేవలం గృహ సమస్య మాత్రమే పెండిర ఉందన్నారు. పూర్ణామార్కెట్ సమస్య కూడా పరిష్కారమైతే రూపు రేఖలే మారిపోతాయన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు కూడా ఇక్కడి సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోరారు. జీవీఎంసీ అదనపు కమిషనర్లు డీవీ రమణమూర్తి, యూసీడీ పీడీ పీఎం సత్యవేణి, ప్రధాన ఇంజినీర్ పీవీ సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, పర్యవేక్షక ఇంజినీర్ పల్లంరాజు, రాయల్ బాబు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఏపీడి పద్మావతి పాల్గొన్నారు.

## టాటా-ఎర్నాకులం రైలులో

ఎలమంచిలి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

సోమవారం తెల్లవారు జామున ఒంటిగంట సమయంలో టాటా ఎర్నాకులం (18189) రైలులో ఒక్కసారిగా మంటలు చెలరేగి రెండు బోగీలు దగ్ధం కాగా ఒకరు మృతి చెందారు. మంటలు చెలరేగడంతో ఎలమంచిలి ప్లాట్‌ఫారం నెం.1 వద్ద ట్రైన్ ఆపివేశారు. దీంతో ఏసి బోగీలు బి 1, ఎం 2, భోగిలకు మంటలు వ్యాపించడంతో ఏసీలోని ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా బయటికి రావడం మొదలుపెట్టారు. సమాచారం అందుకున్న జిల్లా ఫైర్ అధికారి సమీపంలో ఉన్న ఫైర్ స్టేషన్ వద్ద నుండి ఫైర్ ఇంజన్లను రప్పించి మంటలను అదుపు చేసే ప్రయత్నం మొదలుపెట్టారు. సుమారు సోమవారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో మొదలైన మంటలు మూడు గంటల వరకు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఏసీ బోగీలో సుమారు 158 మంది ప్రయాణికులు ప్రయాణించ గా బి వన్ భోగి లో 12 వ బర్త్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు మృతి చెందినట్లు గుర్తించ గా వారి బంధువులు వచ్చి నిర్ధారణ చేశారు. అగ్నిమాపక అధికారులు సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం రైల్వే అధికారులు రెండు ఏసీ బోగీలో ఉన్న ప్రయాణికుల సమాచారాన్ని సేకరిస్తుండగా, మంటలు అదుపులోకి వచ్చిన తర్వాత రెండు ఏసీ బోగీలను సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు క్షుణ్ణంగా పరిశీలించగా బి వన్ ఏసీ బోగీలో ఒక మృతదేహం ఉన్నట్లు గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో రైల్వే అధికారులు ఫారెన్సిక్ సమాచారం అందించడంతో వారు వచ్చి పూర్తిస్థాయిలో రెండు భోగీలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో మృతిచెందిన మృతదేహాన్ని బయటికి తీసుకువచ్చారు. మృతుడి బంధువులు ఇచ్చిన సమాచారం ప్రకారం తెల్లవారుజామున ఫోన్ చేసి భోగి లో మంటలు వస్తున్నాయని చెప్పి ఫోన్ కట్ అయిందని కంట్రోల్ రూమ్ సహాయంతో తాము ఇక్కడికి వచ్చామని తెలిపారు. మృతుని స్వస్థలం విజయవాడ. సంఘటనా స్థలాన్ని రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ,జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, రైల్వే ఉన్నతి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ రెండు ఏసీ బోగీలు అగ్ని ప్రమాదాన్ని గురయ్యాయని వీరులో ని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డార ని ఒక ప్రయాణికుడు మాత్రమే మృతి చెందినట్లు గుర్తించారని మృతుడి ది విజయవాడ గా గుర్తించారని మృతి చెందిన మృతుడు కూతురికి సమాచారం అందించామని వారు కూడా వచ్చారని తెలిపారు. రెండు ఎసి భోగిల్లో ఉన్న ప్రయాణికులను బస్సుల ద్వారా సామర్లకోట కు తరలించి అక్కడ నుంచి ట్రైన్ ద్వారా తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు....మృతదేహాన్ని గుర్తించిన బంధువులు...రైలు ప్రమాదంలో మృతి చెందిన మృతుడు సుందర్ చంద్రశేఖర్ (70)ను కుమార్తె గుర్తించారు. ఫారెన్సిక్ నిపుణుల పర్యవేక్షణలో మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చి అంబులెన్స్ లో తరలించారు.....యుద్ధ ప్రాతిపదిక మీద రైల్వే కరెంట్ లైన్లను పునరుద్ధించిన రైల్వే సిబ్బంది. విశాఖపట్నం నుండి విజయవాడ వైపు వెళ్ళు రైళ్లు సుమారు రాత్రి ఒంటిగంట నుండి తెల్లవారుజామున 6 గంటల వరకు పూర్తిస్థాయిలో నిలిపివేశారు. ఆరున్నర తర్వాత రైళ్లను పునరుద్ధించారు. అగ్ని ప్రమాదానికి గురైన రెండు బోగీలను లూప్ లైన్ కు తరలించారు......విశాఖపట్నం వైపు నుండి తుని వైపు వెళ్ళు ట్రాక్ పై అగ్ని ప్రమాదం జరగడంతో ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్ళు సాధారణ ప్రయాణికుల టికెట్లను నిలిపివేసిన రైల్వే అధికారులు. రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులకు మాత్రమే ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్ళు రైళ్లు ఎక్కే అవకాశం కల్పించారు.

## విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో పబ్లిక్ గ్రీవెన్స్

విశాఖపట్నం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వ్రిఎంఆర్డిఏ ఆధ్వర్యంలో పబ్లిక్ గ్రీవెన్స్ సోమవారం నిర్వహించారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు కాలపరిమితిలో పరిష్కారం చేపట్టాలని స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం లేకుండా చర్యలు తీసు కోవాలని సూచించారు. వివిధ విభాగాలకు చెందిన మొత్తం 9 ఫిర్యాదులు అందాయని, న్యాయపరంగా ఉన్న ఫిర్యాదుల పరిష్కారంకి విఎంఆర్డిఏ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశము : జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 1030 గంటలకు ఛైర్పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ఆ ప్రకటన ద్వారా కోరారు.

## నేటి నుంచి విశాఖలో ట్రైబల్ యూత్ ఎక్చేంజ్..

### మై భారత్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు విశాఖపట్నం గీతంలో నిర్వహణ.. జిల్లా యువజన అధికారి జి. మహేశ్వరరావు

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఖిమై భారత్ఖి కార్యక్రమం ద్వారా '17వ గిరిజన యువజన మార్పిడి కార్యక్రమం (17వ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రాము)ను విశాఖపట్నం గీతం వేదికగా వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి ఎం. మహేశ్వరరావు తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా 6 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతోందని, దానిలో భాగంగా విశాఖపట్నం జిల్లా కూడా ఆతిథ్య జిల్లాగా ఎంపికైందని పేర్కొన్నారు. తెలంగాణ, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాల నుంచి గిరిజన 200 మంది గిరిజన యువత భాగస్వామ్యం అవుతున్నారని చెప్పారు. మంగళవారం నుంచి జనవరి 05, జరిగే వరకు కార్యక్రమంలో భాగంగా గిరిజన యువతకు స్థానిక సంస్కృతి, భాషలు, జీవన విధానాలు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి అంశాలు, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. గీతం యూనివర్సిటీ సహకారంతో వివిధ విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో వెల్లడించారు. వివరాల కోసం మై భారత్, డిప్యూటీ డైరెక్టర్, యువజన అధికారి జి. మహేశ్వర రావు (ఫోన్: 99514 14855/80746 05109)ను సంప్రదించవచ్చున్నారు.

## శాఖలకు నిర్ధేశించిన లక్ష్యాలు పూర్తిచేయాలి

అనకాపల్లి, డిశంబరు 29, ప్రభాతవార్త

ప్రతి ప్రభుత్వ శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, ఉద్యోగులు అందిస్తున్న సేవల పట్ల ప్రజల సంతృప్తిచెందేలా పనిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంనుండి పంచాయతీరాజ్, గ్రామ పంచాయతీ, విద్య, వైద్య, విద్యుత్, డుమా, డిఆర్డిఎ, గ్రామ పంచాయతీ తదితరశాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహంచి సాధించిన లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందించడంలో ఐవిఆర్ఎస్ ద్వారా సేకరిస్తున్న ప్రజల సంతృప్తస్థాయిలలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా పనిచేయాలని తెలిపారు. పెన్షన్లు పంపిణీ, విద్యుత్, అన్నకేంటీన్ లు నిర్వహణ తదితర అంశాలలో ప్రజల సంతృప్తస్థాయిలు తగ్గితే సచివాలయం వారీగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. అన్న క్యాంటీన్లను మునిసిపల్ కమీషనర్లు స్వయంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో వంద గ్రామాలను ఒడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించాలని, ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, బహిరంగ మలవిసర్జన లేకుండా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, నీటి సరఫరా ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రతిపాఠశాల, వసతిగృహాలలో జీరో వేస్ట్ మేనేజ్మెంటు అమలుచేయాలని తెలిపారు. జిల్లాలో 5 నుండ 10 ఎకరాలు విస్తీర్ణం గల చెరువులను వాటిలో పూర్తిస్థాయిలో నీరు నిండుటకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు నివేదికలు సమర్పించాలని నెలరోజులలో ఈ కార్యాక్రమాలను పూర్తిచేయాలని తెలిపారు. విద్యాశాఖకు సంబంధించి జిల్లాలో పది, ఇంటర్ పరీక్షలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని నిర్దేశించారు. అందుకు గాను 50 రోజుల ఏక్షను ప్లాను రూపొందించి అమలుచేయడం జరుగుతుందని, వాటి పరిశీలనకు ప్రతిపాఠశాల ఒక అధికారికి దత్తత చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు ప్రతిరోజు పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యాబోధన పర్యవేక్షించాలని, విద్యార్థులలో స్ఫూర్తిని నింపాలని, శతశాతం ఉత్తీర్ణత సాధించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అదికారులు పాల్గొన్నారు.

## ఎల్‌టీపీ గుప్పెట్లో గాజువాక టౌన్ ప్లానింగ్

గాజువాక, డిసెంబర్ 29,ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జోన్-5 పరిధిలో బిల్డింగ్ నిర్మాణాల అనుమతుల వ్యవహారం వ్యవస్థాగత అవినీతిగా మారిందన్న తీవ్ర ఆరోపణలు బయటపడుతున్నాయి. ఓ ప్రైవేట్ ఎల్టిపి (సర్వేయర్ 1...ఎల్ ఐ సి నెం :145) కేంద్రంగా సాగిన ఈ దందాలోసచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఒకే గొలుసులో పనిచేశారన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి.రామనగర్ సచివాలయం నుంచే 300కు పైగా ఫైల్స్.......జీవీఎంసీ 58వ వార్డ్ రామనగర్ సచివాలయం (నెం: 1086325) నుంచేసుమారు 300కు పైగా బిల్డింగ్ అనుమతికోసం దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా అప్లోడ్ చేసినట్లు ప్రచారం సాగుతుంది. ప్లానింగ్ సెక్రటరీ ఎల్ టి పి తో కుమ్మక్కయి ఒక్కో ఫైల్‌కు రూ.5 వేలకు పైగా అమ్యామ్యాలు నొక్కేసి తన లాగిన్ ని లంచాల లాగిన్ గా మార్చి పూర్తి సహాయ సహకారాలు అందించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇందిరా కాలనీ-1, కోడిపందెల దిబ్బ, ఉప్పరకాలనీలోనూ అదే కథ.......60వ వార్డ్ ఇందిరా కాలనీ-1 సచివాలయం (1086337) నుంచి100కు పైగా ఫైల్స్ అప్లోడ్ అయినట్లు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. ఈ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీగా లాగిన్ ని ఎల్టీపీ తన గుప్పెట్లోకి తీసుకొని తన నచ్చినట్లు వాడుకున్నారని వాదన బలంగా వినబడుతుంది. ఇందుకు బదులుగా ఒక్కొక్క ఫైల్ అప్లోడ్ కు 5నుంచి 10వేలు ప్లానింగ్ సెక్రటరీ మింగేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదే తరహాలో 58వ వార్డ్ కోడిపందెల దిబ్బ సచివాలయం (1086327) నుంచీ 100కు పైగా ఫైల్స్ అప్లోడ్ అయినట్లు ఆధారాలు బయటపడుతున్నాయి. అక్కడ వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ గా విధులు నిర్వహించిన సిబ్బంది ని కూడా ఎల్టిపి తన గుప్పెట్లో పెట్టుకొని అక్రమాలకు,అవినీతి కి పాల్పడినట్లు ప్రచారం జరుగుతుంది.ఉప్పరకాలనీ సచివాలయం నుంచీమరో 100కు పైగా ఫైల్స్ అప్లోడ్ అయ్యాయని,అక్కడ ప్లానింగ్ సెక్రటరీ కాసుల కక్కుర్తి లో పడి నిబంధనలకు విరుద్దంగా ఎల్టీపీ చెప్పినట్లు తల ఊపి పూర్తి సహాయ సహకారాలు అందించి అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం. ప్రతి చోటా ఒక్కొక్క ఫైల్‌కు రూ.5 వేలకు పైగా చేతులు మారినట్లు ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. 600-700 అక్రమ నిర్మాణాలకు అనుమతులా?ఎల్ టి పి మాట అంటే వేదం..ఆయన పనులు అంటే టౌన్ ప్లానింగ్ అధికారులకు తీపి అందుకే సుమారు 600 నుంచి 700 వరకు నివాస, బహుళ అంతస్తుల భవనాలకుఅనుమతులు మంజూరైనట్లు ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. కొన్ని దరఖాస్తుల్లోభూవిస్తీర్ణం, రహదారి వెడల్పు, పార్కింగ్ వివరాల్లో తప్పుడు సమాచారం చేర్చిజీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అనుమతులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. దింట్లో అధికారులకు లక్షలు మూట గట్టినట్లు వాదన వినబడుతుంది. టీపీఓ నుంచి సీసీపీ వరకూ 'అడ్డుగోడలేని సంతకాలు'......అత్యంత ఆందోళనకరమైన అంశం ఏమిటంటే -ఈ అక్రమ ఫైల్స్ అన్నింటికీటీపీఓ, ఏసీపీ, డీసీపీ, సీసీపీ స్థాయి అధికారులు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా అనుమతులు జారీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంలోలక్షల రూపాయలు ముడుపులుగా చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోంది.20ఏళ్లగా దందా - జీవీఎంసీకి కోట్ల నష్టం.....గత 20సంవత్సరాలుగా జోన్-5 పారిశ్రామిక ప్రాంతంలోని 45,58,59,60,61,62,63 వార్డులలో తిష్ట వేసి,కొన్ని చోట్ల ప్లాన్‌లే లేకుండా నిర్మాణాలు చేయించారని,అనుమతుల సమయంలోజీవీఎంసీకి చెల్లించాల్సిన రుసుములు తగ్గించి కట్టించి,ఆ తేడా మొత్తాన్ని అధికారులు ఎల్టిపి సమాన భాగాలుగా పంచుకొని జీవీఎంసీఖజానాకు చిల్లులుపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.దీంతో కార్పొరేషన్‌కు కోట్ల రూపాయల ఆదాయం కోల్పోయినట్లు అంచన. 'తన మార్గం కాకపోతే కూల్చివేతే!'.......తన ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేయని భవన యజమానులపైఅధికారులపై ఒత్తిడి తెచ్చి కూల్చివేతలు చేయించిన ఘటనలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా లేకపోలేదు.అదే సమయంలోతన ద్వారా వచ్చిన అక్రమ నిర్మాణాలకుఅధికారుల సంపూర్ణ రక్షణ లభించేదన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతున్నాయి.విజిలెన్స్-ఏసీబీ దృష్టి సారిస్తే......విజిలెన్స్, ఏసీబీ దృష్టి సారిస్తే మరిన్ని నిజాలు బయట పడటం ఖాయంగా కనబడుతుంది. ఈ మొత్తం వ్యవహారం వ్యక్తిగత అవినీతి కాదని,పక్కా వ్యవస్థాగత కుంభకోణమన్న అభిప్రాయం బలపడుతోంది.ఈ నేపథ్యంలోవిజిలెన్స్, ఏసీబీ స్థాయి సమగ్ర విచారణ జరపాలని,అనుమతులు జారీ చేసిన అధికారుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలపైనాదర్యాప్తు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జోన్-5 టౌన్ ప్లానింగ్ లో చట్టం నడుస్తుందా?లేదా లంచమే చట్టమా?అన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ముస్తాబు కిట్ల పంపిణీ




**విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ముస్తాబు" కార్యక్రమంలో భాగంగా, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ముస్తాబు కిట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పంపిణీ చేశారు. జిల్లాలోని 23 సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన ఈ ముస్తాబు కిట్లను పెందుర్తికి చెందిన బాదిరెడ్డి సూర్య ప్రకాష్ వితరణ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్తాబు కిట్లను సద్వినియోగం చేసుకొని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఉందని, తద్వారా వ్యక్తిగత ఆరోగ్యం, హైజీన్ మెరుగుపడుతుందని సూచించారు. ఇలాంటి అలవాట్ల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, విద్యా రంగంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ విజయాలు సాధించే దిశగా ముందుకు సాగుతారని పేర్కొన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ. ఆర్. శ్యామల, వసతి గృహ సంక్షేమ అధికారులు అనురాధ, మహేంద్ర మణి, అన్నపూర్ణ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, భద్రత కోసం పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ..ఐసిడీఎస్ ఆధ్వర్యంలో మూడు వరుస సమావేశాలు



విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

జిల్లాలో బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, భద్రతను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన చైల్డ్ వెల్ఫేర్ !! ప్రొటెక్షన్ కమిటీ, సిఫారసుల కమిటీ, జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్, 2015 - సెక్షన్ 27(8) ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమావేశాలు జరిగాయి. వీటిల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు, అధికారులు భాగస్వామ్యమయ్యారు. జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కు సంబంధించి తుది నమోదు సర్టిఫికెట్ల జారీ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి అవసరమైన సిఫారసులు కలెక్టర్ చేశారు. జిల్లాలో అమలవుతున్న బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాల పురోగతిపై ఆరా తీశారు. జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్, 2015 - సెక్షన్ 27(8) ప్రకారం చైల్డ్ వెల్ఫేర్, సంరక్షణ, రక్షణ, పునరావాసానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల అక్రమ రవాణ నిరోధానికి, బాల్య వివాహాల నివారణకుచ, పిల్లల పునరావాసం కోసం తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాల కార్మిక వ్యవహారాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, బాల్య వివాహాల నివారణకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ప్రభావం నుంచి పిల్లలను రక్షి ంచే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రాప్ఔట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాలికలకు సంబంధించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు అన్ని టీకాలు సమయానికి అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రామలక్ష్మి శాఖాపరమైన అంశాలపై వివరించారు. అనంతరం అధికారులంతా కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశాల్లో మహిళా శిశు సంక్షేమ, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జువెనైల్ వెల్ఫేర్ విభాగం అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీడీపీవోలు, పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 12/29/2025 11:50 PM Page 1






# టాటా ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్నిప్రమాదం..

**- సహాయక చర్యలలో ఫైర్, జిల్లా పోలీసు, రైల్వే అధికారులు తక్షణమే స్పందించడంతో ప్రమాద తీవ్రత తగ్గింది.. ఎస్పీ తుహిన్ సిన్హా..**

**ఎలమంచిలి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
విశాఖ జిల్లా దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటాఎర్నాకుళం (18189) ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 12.45 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. నర్సింగబల్లి వద్ద బీ1 (బీ1) ఏసీ బోగీలో మంటలు చెలరేగి, పక్కనే ఉన్న ఎం2 (బీ2) బోగీకి కూడా వ్యాపించాయి.ఎలమంచిలి సమీపంలోని పాయింట్ వద్ద లోకో పైలట్లు మంటలను గుర్తించి వెంటనే రైలును స్టేషన్‌లో నిలిపివేశారు. అదే సమయంలో అగ్ని ప్రమాద వార్త తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందిని పోలీసు బృందాలను ఘటనా స్థలికి పంపారు. అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి ప్రాంతాల నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది సుమారు 2 గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. దురదృష్టవశాత్తు బీ1 బోగీలో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) అనే వృద్ధుడు మంటల్లో




చిక్కుకుని సజీవ దహనమయ్యారు. ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మిగిలిన ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసు, ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించడం వల్ల మంటలు మిగతా బోగీల కు వ్యాపించకుండా అదుపు చేశారన్నారు.బీ1 బోగీలో ఒకరు మరణించడం బాధాకరం. ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, మిగిలిన వారందరూ సురక్షితంగా ఉన్నారు. ఎఫ్ఎస్ఎల్ బృందాలు, రైల్వే సేఫ్టీ అధికారులు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తుచేస్తున్నారు. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయక చర్యలను జిల్లా యంత్రాంగం, రైల్వే శాఖ సమన్వయంతో పనిచేసాయి అన్నారు.

## ఇవిఎం గొడౌను తనిఖీ

**అనకాపల్లి, డిశంబరు 29, ప్రభాతవార్త**



జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇవిఎం గొడౌనును జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ కిష్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను త్రైమాసిక తనిఖీలలో భాగంగా గొడౌనులో



భద్రపరచిన ఇవిఎం మెషీన్లను, సి.సి. కెమెరాలు, అగ్నిమాపక పరికరాలను, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉగ్గిన అప్పారావు, ఐఎన్ సి ప్రతినిధి మీసాల సుబ్బన్న, జనసేన పార్టీ ప్రతినిధి డి.వేణుగోపాల కిరణ్, బి.ఎస్.పి. ప్రతినిధి జి. సూరిబాబు, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికే ఉచిత గ్యాస్ పంపిణీ

**చోడవరం డిసెంబర్ 29, ప్రభాతవార్త**



పర్యావరణ పరిరక్షణకు, మహిళల ఆరోగ్య రక్షణకు, వారి అభ్యున్నతకు, సమయం ఆదే చేసేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధాని ఉజ్వల యోజన పథకం 3 కింద పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ పొయ్యి, రెగ్యులేటర్, సిలిండర్ అందజేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. సోమవారం అయన స్థానిక గ్యాస్ ఏజెన్సీ వద్ద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపించేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 10 కోట్ల మంది పేద మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్ చేసిందన్నారు. ప్రస్తుతం సబ్సిడీలు కొత్త లక్ష్యాలతో ఈ పథకం ముందుకు సాగుతుందని చెప్పారు. అర్హత గల మహిళలు ఈ పథకం కోసం సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లేదా స్థానికంగా గల గ్యాస్ కంపెనీ వారిని సంప్రదించవచ్చు అన్నారు. 18 ఏళ్ల నిండిన గ్రామీణ సమీ అర్బన్, దారిద్రియ రాకకు దిగువనున్న కుటుంబాలకు చెందిన పేద మహిళలు అర్హులని చెప్పారు.ఎలాంటి డిపాజిట్ లేకుండా కనెక్షన్ స్టవ్,మొదటి రీఫిల్ ఉచితంగా అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అలాగే నాకు తెలియజేసినట్లయితే సమస్య పరిష్కరించే విధంగా చేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్యాస్ కంపెనీ ప్రతినిధులు పుష్కల గ్యాస్ ఏజెన్సీ అధినేత విజయబాబు, సింహాద్రి సాయి దుర్గ గ్యాస్ ఏజెన్సీ అధినేత వేచలపు సన్యాసినాయుడు, మాజీ జెడ్పిటిసి మచ్చిరాజు, రొంగలి రమణ, ఎక్స్ వైస్ ఎంపీపీ నాని కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నపాలెంలో సమగ్ర సర్వే జరపాలని రైతు సంఘాలు డిమాండ్

**చోడవరం,డిసెంబర్ 29, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ భూములు,వాగులు. పంట కాలవలు కొండపోరం బోకు చెరువులు. కొం డలు పూర్తిగా ఆక్రమణ గురై కొంతమంది బడా బాబులు ఆక్రమిస్తున్నారనీ రైతు సంఘాలు మండి పడుతున్నాయి. వీటి ద్వారా కోట్ల రూపాయలు అక్రమ వ్యాపారం చేస్తున్నారని, రెవెన్యూ పంచాయతీ అధికారులు ఆక్రమణదారులు కు కొమ్ము కాస్తూ నిరంతరం మైనింగ్ మాఫియా అనుసంధానంలో నడుస్తూ కొండలను పిండి చేస్తూ దోచి తింటున్నారనీ విమర్శిస్తున్నారు. అయిన అధికారులు స్పందించట్లేదనీ, ప్రభుత్వం తలపెట్టిన రీసర్వే చేసి ప్రభుత్వ భూములు చెరువులను పంట కాలవల్లే వాగుల్ని కొండ పోరంబోకు కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాలు ఆధ్వర్యంలో చోడవరం మండల రెవెన్యూ అధికారి కి సోమవారం వినతిపత్రం ఇస్తూ రీ సర్వేలో ఆక్రమణలు గుర్తించి హద్దుల్ని నిర్ణయించే ప్రభుత్వ భూముల్ని చెరువులు కొండల్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘాలు ఆధ్వర్యంలో చోడవరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు,రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సోమిరెడ్డి నాయుడు,రైతు సంఘంజిల్లా సమితి సభ్యులు రొంగల దేవుడునాయుడు పాల్గొన్నారు.

## బంద్‌పై పోలీస్ నిర్బంధం సీపీఎం నేతలుపై అక్రమ అరెస్టులు


**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**



సిపిఎం నాయకుడు ఎం.అప్పలరాజుపై పీడీ యాక్ట్ విధిస్తూ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల్లో సీపీఎం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌ను విఫలం చేయాలనే ఉద్దేశంతో పోలీసులు తెల్లవారుజాము నుంచే తీవ్ర నిర్బంధ చర్యలు చేపట్టారు. బంద్‌లో పాల్గొన్న సీపీఎం శ్రేణులను అరెస్టు చేశారు. అప్పలరాజు స్వగ్రామం ధర్మవరంలో ఎవరూ బయటకు రాకుండా పోలీస్ పహారా ఏర్పాటు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. రాజయ్యపేట గ్రామంలో సీపీఎం నాయకులు మహేష్ తదితరులను గృహ నిర్బంధం చేయడంతో పాటు మహిళలు, ప్రజలను బంద్‌లో పాల్గొంటే కేసులు పెడతామని హెచ్చరించారు. నక్కపల్లి అడ్డరోడ్డు ప్రాంతంలో 30 యాక్ట్ అమల్లో ఉందని పేర్కొంటూ ర్యాలీలు, నిరసనలు చేస్తే అరెస్టులు చేస్తామని ప్రకటించారు. దారి పొడవునా పోలీస్ పహారాను ఏర్పాటు చేశారు. బంద్‌కు సహకరించొద్దంటూ షాపు యజమానులను బెదిరిస్తూ షాపులు తెరవాలని పోలీసులు ఒత్తిడి చేశారు. విద్యాసంస్థలు నిర్వహించాలంటూ డీఈవో, ఎంఈఓల ద్వారా సందేశాలు పంపించారు. నక్కపల్లి ఆఫీస్ వద్దకు చేరుకున్న కార్యకర్తలను అక్కడికక్కడే అరెస్టు చేశారు. వివిధ గ్రామాల నుంచి బంద్‌లో పాల్గొనడానికి వచ్చిన మహిళలను కూడా అరెస్టు చేశారు. గ్రామాల్లో మైక్ ప్రచారం ద్వారా బంద్‌కు వెళ్లొద్దని, వెళ్తే కేసులు పెడతామని హెచ్చరించారు. నక్కపల్లి అడ్డరోడ్డు జంక్షన్‌లో బంద్ నిర్వహిస్తున్న సీపీఎం శ్రేణులపై పోలీసులు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. అరెస్టయిన వారిలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, వివి శ్రీనివాసరావు, డి.సత్తిబాబు, కె.రాజేష్, ఆర్.రాము, జి.దేముడునాయుడు, రామకృష్ణ, .డి.వరలక్ష్మి, డి.మాణిక్యం తదితరులు ఉన్నారు. ఈ అక్రమ అరెస్టులను సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం తీవ్రంగా ఖండించారు.

## పంచాయతీ రికార్డులను పరిశీలించిన ఎంపీడీవో

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**



మండలంలోని దార్లపూడి తదితర గ్రామాల్లో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ సోమవారం పంచాయతీల రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులకు సంబంధిత రికార్డులను పూర్తిగా నిర్వహించాలన్నది ఆయన ముఖ్యంగా గుర్తు చేశారు. రికార్డుల నిర్వహణలో ఏ విధమైన లోపాలు ఉన్నా సంబంధిత కార్యదర్శులు బాధ్యత వహించాల్సిందని డిప్యూటీ ఎంపిడిఓ హెచ్చరించారు. అతను పంచాయతీల నిధుల వినియోగం ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, నిబంధనల మేరకు మాత్రమే జరగాలని, నిధుల పర్యవేక్షణ సక్రమంగా ఉండేలా చూడాలని స్పష్టంగా సూచించారు.

## చట్టపరమైన ఇబ్బంది లేని సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కారం కావాలి: ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

**కసింకోట, డిసెంబర్ 29, ప్రభాతవార్త;**



మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కశింకోట గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని కశింకోట గ్రామంలో ప్రజాదర్బార్‌లో 185 మంది ప్రజలు దరఖాస్తు చేసుకుని తమ సమస్యలను వివరించడమే కాకుండా వివిధ రంగాలకు చెందినవారు కూడా తమ సమస్యలను వివరించేందుకు ఉదయాన్నే తరలి వచ్చారు. ప్రజల సమస్యలు వింటూనే వాటి పరిష్కారానికి తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్వర చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చట్టపరమైన ఇబ్బంది లేని సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కారం కావాలన్నారు.ప్రజాదర్బార్‌లో 60శాతం రెవెన్యూ సమస్యలు రావడం జరిగిందన్నారు. గ్రామాలలో విఆర్‌ఓలు ఉండి దరఖాస్తు దారులు సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యపరిచారని విమర్శించారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అర్హత ఉన్న వారికి కొత్త పెన్షన్లు, నివాస గృహాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మండల తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చంద్రశేఖర్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజాదర్బార్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## స్వచ్ఛతపై దృష్టి సారించాలి శాస్త్రవేత్త

**(రాంబిల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త)**



ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమాలను అలవర్చుకొని దయానందక జీవితంలో భాగం కావాలని కొత్తూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. రాధా మాధవి కోరారు, సోమవారం బీసీటీ కెవికె ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పించారు, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సింగంపల్లి మీనాక్షి మాట్లాడుతూ పరిశుభ్రత అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు, చేసే పనులు ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలని వివరించారు, కేవలం ఒకటి రెండు రోజులు కాకుండా దైనందిన జీవితంలో ప్రతిక్షణం ఈ భావాన్ని అలవర్చుకోవాలని ఆమె సూచించారు, అనంతరం పాఠశాల మైదానాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు సంయుక్తంగా శుభ్రపరిచారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడికి వినతి

**(రాంబిల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త)**




ఎలమంచిలి నియోజకవర్గంలో తెదేపా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను నాయకులు విన్నవించారు, గాజువాకలో శ్రీనివాసరావును తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, తెదేపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వి.దిన్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నియోజకవర్గంలో పార్టీలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడికి వివరించారు, ఈ మేరకు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు, దీనిపై సానుకూలంగా స్పందించిన పల్లా శ్రీనివాస్ సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చారని దినుబాబు చెప్పారు, ఈ కార్యక్రమంలో మండలములో క్లస్టర్ ఇంచార్జిలు , యూనిట్ ఇన్చార్జిలు ,తెదేపా గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పంచాయతీ కావాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సింగవరం గ్రామస్తులు

**కసింకోట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**




మండలంలోని జి సింగవరం గ్రామానికి ప్రత్యేక పంచాయతీ కావాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఇంతవరకు జి భీమవరం పంచాయతీలో హేమ్లెట్ గ్రామంగా సింగవరం గ్రామం ఉంది. కానీ ఇప్పుడు జనాభా పెరుగుదల, అభివృద్ధికి నోచుకోని పరిస్థితులను బట్టి సింగవరం గ్రామస్తులు ప్రత్యేక పంచాయతీని కోరుతూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. అదే క్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్థలంతా ఆందోళన కార్యక్రమం చేపట్టి తమకు ప్రత్యేక పంచాయతీ కావాలని జల కలెక్టర్ వారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బహుజన సమాధి వాది పార్టీ ప్రధాన కార్యదర్శి కోన గురవయ్య నాయకత్వం వహించి తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు కిల్లాడి నానీ బాబు, పంచాయతీ ఉపసర్పంచ్ కొండ్ర శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు సారిపల్లి నాని బాబు, కిల్లాడ సత్తిబాబు, వియ్యపు పెద్ద అప్పారావు, చిన అప్పారావు, గార తాతబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాంబో కిక్ బాక్సింగ్‌లో మెరిసిన అనకాపల్లి, అల్లూరి విద్యార్థులు

**చోడవరం,డిసెంబర్ 29, ప్రభాతవార్త**



విశాఖపట్నం పూర్ణ మార్కెట్ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాంబో కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయిలో అనకాపల్లి జిల్లా చోడవరం నుంచి 11మంది, అల్లూరి జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు అత్యుత్తమ నైపుణ్యం దృఢ సంకల్పాన్ని ప్రదర్శిం చారు. అనకాపల్లి జిల్లా చోడవరం నికి చెందిన విద్యార్థులు షేక్, మహమ్మద్ ఆసిఫ్ 18. కేజీల కేటగిరి గోల్డ్ మెడల్, షేక్. అబ్దుల్ షాహిద్ 28కేజీల కేటగిరి గోల్డ్ మెడల్,ఎన్. అనిల్ కుమార్ 43 కేజీల కేటగిరి గోల్డ్ మెడల్,ఎన్. గణేష్ 50 కేజీల కేటగిరి. గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే ఎస్. నాని.38 కేజీల కేటగిరిలో సిల్వర్ మెడల్, ఎం. నంద కిషోర్..36 కేజీల కేటగిరిలో సిల్వర్ మెడల్,బి. కిరణ్..68 కేజీల కేటగిరి విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు.హుకుంపేట మండలం, కొండ చీడడిపుట్టు వి.బాలేష్ 60 కేజీల విభాగంలోనూ,పెద్దబయలు మండలం పర్రెడ ఎన్.. గంగాధర్ 50కేజీల.. కేటగిరి లోనూ, హుకుంపేట మండలం రుడి టీ.రామ్ సాయి 48 కేజీల కేటగిరి లోనూ, పెద బయలు మండలం.చీమకుర్భా చరణ్ 55 కేజీల కేటగిరి లోనూ మొత్తం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ రాంబో కిక్ బాక్సింగ్ ఛాంపియన్స్ ఆర్గనైజర్, కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా విశాఖ సౌత్ జోన్ ఎమ్మెల్యే వంశి కృష్ణ శ్రీనివాస ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా చోడవరం పంచాయతీ సీనియర్ మెంబర్ టీ శ్రీను, చోడవరం శాసన సభ్యులు రాజు, ఎస్ కే మోలానా మార్షల్ ఆర్ట్స్" అకాడమీ మాస్టర్ కోచ్ ఎస్కే హుస్సేన్ ఎన్ రామారావుని విద్యార్థులకు అభినందించి జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ లో ప్రశంసనీయమైన విజయాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు.

## రైలు ప్రమాద సంఘటనతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త**



సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద టాటా ఎర్నాకులం రైలు అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనలో రెండు ఏసీ బోగీలు దగ్ధమవడం, ఒకరు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సుందరపు విజయ్ కుమార్. సంఘటన జరిగిన ప్రదేశం తాను అందుబాటులో లేకపోవడంతో అధికారులతో ఫోన్లో మాట్లాడి సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు.జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్చార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్, జనసేన నాయకులను సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులకు తోడుగా ఉండవలసింది గా సూచించారు. ఈ ప్రమాదంలో ఒకరు చనిపోవడం చాలా బాధాకరమని మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**రైలు ప్రమాద స్థలని పరిశీలించిన సుందరపు వెంకట సతీష్ కుమార్...**



పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రైలు ప్రమాద స్థలమే ఉత్తరాంధ్ర జనసేన వ్యవహారాల ఇన్చార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్ పరిశీలించారు. సంఘటనా స్థలంలో అగ్నికి ఆహుతైన రెండు ఏసీ భోగిలను పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు,కొటారు శ్రీనివాసరావు, కొటారు నరేష్ ,లాలం సోమనాయుడు, గంధం శివ,లవుడు లోవరాజు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కలిసిన దిన్ బాబు, అందుకూరి ప్రసాద్

**ఎలమంచిలి డిసెంబర్ 29 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ను గాజువాక క్యాంప్ కార్యాలయంలో రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు ఆధ్వర్యంలోని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో ఉన్న సమస్యలను, మండల పార్టీలో ఉన్న సమస్యలను పల్లా శ్రీనివాస్‌కి దిన్‌బాబు వివరించగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల గ్రామాలలోని క్లస్టర్ ఇన్చార్జులు అందుకూరి ప్రసాద్ ,యూనిట్ ఇన్చార్జులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావును కలిసిన రమేష్

**ఎలమంచిలి,డిసెంబర్ 29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రోడ్డు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలో అధికార ప్రతినిధిగా అవకాశం ఇచ్చినందుకు ప్రగడకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు రమేష్‌ను పార్లమెంట్ పరిధిలో గల తెలుగుదేశం పార్టీ ఈ అంకితంతో పనిచేయాలని, పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, యూనిట్ ఇన్చార్జ్ కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గొర్లె బాబురావు పాల్గొన్నారు.

## జిల్లా ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షులుగా "గణపతి"

**కసింకోట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కేకే ఎల్ఎన్ ధర్మారావు అధ్యక్షత నిర్వహించారు...సమావేశం అనంతరం యెన్నిక అధికారి బి.వెంకటపతి రాజు ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ అనకాపల్లి జిల్లా శాఖా యెన్నిక లు నిర్వహించారు ఈ యెన్నిక లో కసింకోట ఎంపీపీ ఎస్ 1 పాఠశాల లో పనిచేస్తున్న జిల్లా కౌన్సిల్ ఐనా పెదపాటి గణపతి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు...గతం లో ఈయన మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడుగా 2 పర్యాయాలు ,జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గా, రాష్ట్ర కౌన్సిల్ గా పని చేశారు. గణపతి సంఘం బలోపేతం కు, ఉపాధ్యాయులు కు అందిస్తున్న సేవలకు గాను గుర్తించి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుల్ను ఎంపిక చేశారు. ఈయన పట్ల ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కే. సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పళ్ళ ముసిలి అప్పారావు,గౌరవ అధ్యక్షులు నేమాల రమణ,మండల ఉపాధ్యాయులు అభినందనలు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ ఏపీటీఎఫ్ యూనియన్ బలోపేతం కోసం, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం కోసం అధికారులు ను సమన్వయం తో కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్పీ తుహిన్ సిన్హాని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ "మోహన్ రావు".!

**అనకాపల్లి /నక్కపల్లి/ ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నూతన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలను జి.ఆర్.ఆర్.మోహన్ స్వీకరించారు ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్‌కి జిల్లాపై గతంలో పనిచేసిన అనుభవం ఉండటం విశేషం. ఆయన గతంలో నర్సీపట్నం సబ్ డివిజన్‌లో సేవలు అందించడం వల్ల స్థానిక భౌగోళిక పరిస్థితులు శాంతిభద్రతల అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. ఈ భేటీ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన డీఎస్పీకి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా ముందస్తు సమాచార సేకరణలో ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లాలోని సున్నితమైన అంశాలపై నిరంతరం దృష్టి సారిస్తూ, పోలీసు యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు నడిపించాలని స్పష్టం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంటిలిజెన్స్ డిఎస్పి మోహన్ రావు ను జిల్లాలో ఉన్న పలువురు పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బొలేరో వ్యాన్

**(రాంబిల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త)**



ఎలమంచిలి గాజువాక రహదారిలో కొత్తూరు మేజర్ శారదా నది పై వంతెన వద్ద బొలెరా ట్రక్కు వ్యాన్ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొంది, ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపోయింది, ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ప్రమాదం జరగడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు, వంతెన పక్కనున్న బస్సు షెల్టర్ వద్ద ఉన్న స్తంభాన్ని వ్యాన్ ఢీకొంది, రాత్రివేళ కావడంతో బస్సు షెల్టర్ వద్ద ప్రయాణికులు లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు చెప్పారు, ఆ వ్యాన్ ఎలమంచిలి వైపు వెళుతుందని అన్నారు, ఈ ప్రమాదంతో నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను సోమవారం పునరుద్ధరించారు.

ong-8_ong-8.qxd 12/29/2025 11:52 PM Page 1



## సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు కుటుంబాన్ని పరామర్శించిన జోగులు

ఎస్ రాయవరం (ప్రభాతవార్త)



మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శి మేడియోయిన అప్పలరాజు కుటుంబ సభ్యులను సోమవారం మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు పరామర్శించారు. ఈ సందర్భంగా యస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు మధు వర్మ, వెదుళ్ళ బంగారి, మైలపల్లి రాజారావు, వోడపల్లి అప్పన్న (డైస్ ఎంపీపీ), వొప్పా రాజు, నల్లపురాజు వెంకటరాజు, కర్రి శ్రీనుబాబు, పోలిశెట్టి శ్రీను, శ్రీపాదుల సూర్యనారాయణమ్మ, సుంకర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పరామర్శలో కుటుంబ సభ్యులతో సానుకూల చర్చలు జరిపి, పార్టీ కార్యక్రమాలపై సమన్వయం, సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

## స్నేహపూర్వకమైన వాతావరణాన్ని ప్రజల్లో కల్పించాలి : డి.ఎస్.పి

నక్కపల్లి, (ప్రభాతవార్త)





ప్రజల్లో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పే విధంగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు వార్షిక తనిఖీల్లో భాగంగా నక్కపల్లి సర్కిల్ కార్యాలయాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ కు వచ్చిన ఆయనకు సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు, ఏఎస్ఐ సాహిరా అంజుమ్, స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం పలు నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన ఆయన సిఐ మురళితోపాటు సిబ్బంది పనితీరును అభినందించారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదారులను స్నేహపూర్వకంగా పలకరించే వారి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కారానికి ప్రయత్నించేటట్లు కృషి చేయాలని ప్రతి ఒక్కరిని గౌరవంగా చూడాలని జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం వేసిన పరిధిలో కేసుల్లో నమోదైన వాహనాలను ఆయన పరిశీలించారు.

## వీఆర్వో డివిజన్ అధ్యక్షులు సూర్యనారాయణకి సత్కారం

మాకవరపాలెం డిసెంబర్ 29, (ప్రభాతవార్త)



నర్సీపట్నం డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సూర్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ బి.వెంకటరమణ డిప్యూటీ తాసిల్దార్ నూకరాజు ఆధ్వర్యంలో వీఆర్వోలు ఘనంగా సత్కరించారు. మాకవరపాలెం మండలం జంగాలపల్లి వీఆర్వోలు గ్రామ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ, మాకవరపాలెం తామరం రెవెన్యూకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న సుర్ల సూర్యనారాయణ మూర్తి డివిజన్ వీఆర్వో సంఘ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు డిసెంబర్ 28వ తేదీ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వీఆర్వో సంఘం డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా సూర్యనారాయణను ఎన్నుకున్నారు. మాకవరపాలెం మండలంలో వీఆర్వో గా పనిచేస్తున్న సూర్యనారాయణమూర్తి స్వస్థలం కొండలఅగ్రహారం. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ వీఆర్వోల సంఘం డివిజన్ స్థాయి అధ్యక్షులుగా ఎన్నికైన సూర్యనారాయణ వీఆర్వోల సంక్షేమానికి,హక్కుల కోసం పనిచేసే మనస్తత్వం ఉందని కొనియాడారు. జంగాలపల్లి గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేస్తూ అదనపు బాధ్యతలుగా ప్రతిష్టాత్మక మాకవరపాలెం,తామరం గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణమూర్తి సంఘ పరంగా మరిన్ని పదవులు అధిరోహించాలని తాసిల్దార్ వెంకటరమణ ఆకాంక్షను వ్యక్తపరిచారు. గ్రామ రెవెన్యూ అధికారుల డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన నారాయణమూర్తిని మాకవరపాలెం మండల గ్రామ రెవెన్యూ అధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రపాణి, మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వామపక్షాల బంద్‌ను అడ్డుకున్న పోలీసులు..

- కేంద్ర కమిటీ సభ్యులు "కేంఎల్" అరెస్ట్!

నక్కపల్లి, (ప్రభాతవార్త)





సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు పై పెట్టిన పిడి యాక్ట్ ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ నక్కపల్లి ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్ కేంద్రాల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే .లోకనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ పోలీసులు అడ్డుకున్నారు సెక్షన్ 30 అమలులో ఉందని రోడ్లపై రాదానికి వీలులేదని ఆందోళనకారులకు పోలీసులు తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు అరెస్టు ఖండిస్తూ సోమవారం బంద్ చేపట్టేందుకు ర్యాలీగా బయలుదేరి వెళుతుండగా అడ్డపడిన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మురళి తో పోలీసులకు మాట్లాడారు. చట్టానికి లోబడి శాంతియుతంగా బంద్ చేపడుతామని కోరినప్పటికీ పోలీసులు ఒప్పుకోలేదు. పోలీసులు ఎదిరించి బంద్ చేపట్టేందుకు ముందుకు సాగడంతో కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథంతోపాటు, నాయకులు రాజేష్, గంటా శ్రీరామ్, ఆర్ శంకర్లుతోపాటు పలువురును అరెస్టు చేసి వ్యాన్ లో ఎక్కించి ఎస్ .రాయవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## భూసంబంధిత సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

అనకాపల్లి, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)



భూసంబంధిత సమస్యల సత్వర పరిష్కారానికి నూతనంగా ప్రారంభించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి బుధవారం నాటికి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తహసీల్దార్ లను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి భూసంబంధిత అర్జీ లపై రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి బుధవారం నాటికి నివేదిక సమర్పించాలన్నారు. గ్రామ, మండలం స్థాయిలో పరిష్కారం చూపాల్సిన సమస్యలు పరిష్కారం కొరకు కలెక్టర్ కార్యాలయం నకు రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 60 అర్జీలను పరిష్కారం కొరకు సంబంధిత తహసీల్దార్ లకు పంపించడం జరిగిందని, వాటికి కచ్చితంగా పరిష్కారం చూపాలని, లేని పక్షంలో పరిష్కారం కొరకు వారికి తగిన సలహాలు, సూచనలు అందించాలని, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని తెలిపారు. ఎం ఎల్ సి సి ద్వారా పరిష్కరించుకుంటే వీలైన కుటుంబ, తదితర తగాదాలు వారికి సిఫార్సు చేయాలన్నారు. ఒకే భూమిని అనేక మందికి అమ్మకం చేసి, రిజిస్ట్రేషన్ చేసిన సంఘటనలపై సబ్ రిజిస్ట్రార్ల నుండి నివేదిక తెప్పించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీ సర్వే తప్పులకు, భూమిపుత్ర లో వివాదాలకు ఆస్కారం లేకుండా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట ఒడ్డుకు చేరిన సోనా బోటు.!

నక్కపల్లి, (ప్రభాతవార్త)



మండలంలోని రాజయ్యపేట తీరానికి సోమవారం ఉదయం సోనా బోట్ హఠాత్తుగా ఒడ్డుకు చేరింది. ఈ బోటు లోపలికి వెళ్లకుండా ఇసుక లో చిక్కుకుంది. బోట్లో ఎవరూ లేకపోవడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులకు సమాచారం అందజేసిన స్థానిక మత్స్యకారులు బోటు లను పరిశీలించారు బోట్లో డీజిల్ క్యాన్లు ఉన్నాయి.. ఎవరో ఆక్రమకు తీసుకొచ్చి వెళ్లడానికి అవకాశం లేక నిలిపివేసి ఉందాని స్థానికులు తెలిపారు. ఈ బోటు రిజిస్ట్రేషన్ పరిశీలిస్తే కాకినాడ ప్రాంతానికి చెందిన బోటుగా గుర్తించారని బోటుగా గుర్తించారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాసరావు

నక్కపల్లి, ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉపమాక ఆలయంలో ఏర్పాట్లును సోమవారం రాత్రి డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మురళి పరిశీలించారు. ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావుతో మాట్లాడారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయంలో జరిగే సేవలు సాయంత్రం ఊరేగింపు, భక్తుల రద్దీ, క్యూలైన్లు తదితర అంశాల గురించి డిఎస్పి ఆరా తీశారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేటప్పుడు ఎటువంటి తోపులాటలు క్యూ లైన్ లో లేకుండా చూడాలని ఆదేశించారు. ఎటువంటి ఇబ్బంది భక్తులకు కలగకుండా బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామరున్నారు. సాయంత్రం 8 వాహనాలపై ఊరేగింపు మాఢ వీధులలో జరుగుతుందని ప్రసాదాచార్యులు పోలీసు అధికారులకు చెప్పారు.

## రూ.5 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

### - జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్రకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ సీసా

ముంచంగిపుట్టు డిసెంబర్ 29 (ప్రభాతవార్త):



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయతీ ముంచంగిపుట్టు మండల కేంద్రం టీచర్స్ కాలనీలో రూ.5 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న కల్వర్టు పనులకు సర్పంచ్ సీసా సుభాష్ స్థానిక నాయకులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జల్లిపల్లి సుభద్ర కోట్లాది రూపాయల జిల్లా పరిషత్ నిధులతో ముంచంగిపుట్ట మండలంలో సంక్షేమం అభివృద్ధి పనులు అనేకమైనవి నిర్వహించారని, ఆమెకు ముంచన పుట్టు మండల ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని సర్పంచ్ సుభాష్ అన్నారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టనున్న ఈ పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా సుభద్ర బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి ముంచంగిపుట్టు మండలంలో ఉన్న గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారన్నారు. పల్లెల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. సోమవారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టీచర్స్ కాలనీలో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కల్వర్ట్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేసిన సుభద్ర కు ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ నిధులతో పాటు జిల్లా పరిషత్తు నిధులు కూడా తోడు కావడంతో చాలా పల్లెల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం త్వరితగతన జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా గ్రామాల అభివృద్ధి కోసం సుభద్ర కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జల్లిపల్లి.మూర్తి, జి.సన్యాసిరావు, పాపారావు, ఎస్ తిరుపతి రావు, సిహెచ్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందించిన ఎమ్మెల్యే

రంపచోడవరం డిసెంబర్ 29.ప్రభాతవార్త




తెదేపాలో కార్యకర్తల కృషే అమూల్యాని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ మన పార్టీ సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలను జాతీయ పార్టీ గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ప్రశంసలు అందుకోవటం గర్వకారణం అన్నారు. ఇకముందు కూడా ప్రజా సేవలో ముందుకు సాగాలని కోరారు. మీలాంటి ఉత్తమ కార్యకర్తలు ఉండటం శుభపరిణామమన్నారు. అనంతరం జాతీయ పార్టీ కార్యదర్శి నారా లోకేష్ సంతకం చేసి ఫ్రెమ్ లతో వచ్చిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు. వారిలో పెద్దాడ నూకరాజు, బుచ్చిరాజు శ్యామల, ఎచ్చు రాము, కొట్టి రవీంద్ర బాబు, చెవల కుమార్ బాబు, సంకురు పెంటమ్మ, గోగులోతు. శ్రీను, అన్నిక నాగేశ్వరరావు తదితరులకు ఆమె చేతులు మీదుగా శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, అరకు పార్లమెంట్ ఎస్టీ విభాగం నాయకులు ఇల్లా చిన్నారెడ్డి, సీతపల్లి బాపనమ్మ తల్లి దేవస్థానం సభ్యులు సిద్ధా వెంకన్నదొర, సాధల సత్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా ఉపాధ్యాయుడు లేక తాళలేస్తున్న పాఠశాల


హుకుంపేట, డిసెంబర్ 29,ప్రభాతవార్త



ప్రభుత్వాలు ఎన్ని మారిన గిరిజన ప్రాంతంలో పాఠశాలల పరిస్థితి మాత్రం మారడం లేదు పాఠశాలలకు ఉపాధ్యాయులు లేక మూతపడిన పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. మండలంలోని చీకుమద్దిల పంచాయతీ గుమ్మడి గుంట ట్రైబల్‌వెల్ఫేర్ (జిపిఎస్)పాఠశాలలో ఉపాధ్యాయుడు స్టడీలు లీవ్ పెట్టటంతో పాఠశాలకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు రోజువారి బడికి వచ్చి ఆటపాటలతో ఆడుకొని ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత రెండు నెలలుగా ఉపాధ్యాయులు లేక పిల్లలు చదువులు గాల్లో దీపం ల ఏర్పడింది. ఆలస్యంగా వెలుగులోఈ ఘటన గత పేరెంట్స్ మీటింగ్ కి ఉపాధ్యాయులు కోసం పిల్లల తల్లిదండ్రులు చర్చించగా ఆయన స్టడీ లీవ్ లో రెండు సంవత్సరాలు వరకు రాలేనని చెప్పడంతో పిల్లల తల్లిదండ్రులు మీడియకి సమాచారం అందించారు. ఈ విషయంపై హుకుంపేట మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా గతంలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో హుకుంపేట మండలం నుంచి గత సంవత్సరం నాగేశ్వరరావు అనే ఉపాధ్యాయుని అలాగే రాజబాబు అనే ఉపాధ్యాయుని స్కూల్లో పంపించి పాటలు చెప్పే వారమని. డిప్యూటీవో హుకుంపేట ఎంఈఓ చెల్లయ్య ఎంఈఓ కూడా ఈశ్వరరావు సమాధానం చెప్పారు. వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని లేకుంటే ఐటీడీఏ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రక్తదానంతో ప్రజలను కాపాడుదాం

హుకుంపేట, డిసెంబర్ 29,ప్రభాతవార్త




రక్తదానంతో ప్రాణాలు కాపాడాదామని తాసిల్దార్ శ్రీనివాసరావు కోరారు. మండల కేంద్రంలో సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ప్రజలందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో రక్తదాన సేకరణ కోసం రక్త నిల్వలు పెంచేందుకు ప్రజలందరు సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రక్తదాన శిబిరాల కోసం ఇప్పటికీ షెడ్యూల్ విడుదల చేసి అరకులోయ డుంబ్రిగూడ , హుకుంపేట తదితర మండలంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వీటి ద్వారా స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి దాతలు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు,హుకుంపేట ఏ టి డబ్ల్యూఓ, అఖిల రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి హుకుంపేట ఎంపీడీవో, ఎటీ డబ్ల్యు అఖిల, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి నాగరాజు,సభ్యుల ప్రసాదు, నాయుడు, రవి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి తెప్పోత్సవం

వి.ఆర్.పురం,డిసెంబర్ 29,ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, భక్తులు రెండవ భద్రాద్రి రాములోరిగా కొలిచే శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి తెప్పోత్సవం సోమవారం రాత్రి గోదావరి నదిలో వైభవంగా జరిగింది. స్వామివారి ఉత్సవ విగ్రహాలను కొండపైగల గర్భగుడి నుండి సాయంతం 6 గంటలకు మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాటల నడుమ గోదావరి నదిలో ఏర్పాటు చేసిన హంస వాహనం వద్దకు తోడ్కొని వెళ్ళారు. పవిత్ర గోదావరినది జలపాతం పై హంసవాహనంలో స్వామివారి ఊరేగింపు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు వేద మంత్రోచ్చరాణల నడుమ అత్యంత భక్తి పర్వశంతో జరిగింది. మంగళవారం తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం అత్యంత భక్తి పర్వశంతో జరుగనుంది. స్వామివారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనాన్ని కనులారా తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఎస్ఐ సంతోష్ కుమార్ సాయుధ పోలీసులతో గట్టి బందోబస్తే ఏర్పాటు చేసి, శాంతి భద్రతలను పర్యవేక్షించారు. పాలక మండలి చైర్మెన్ పెందుర్తి.సుదర్శన్ రావు (సుధా), స్థానిక సర్పంచ్ పులి. సంతోష్ కుమార్ ల పర్యవేక్షణలో ఎండోమెంట్ అధికారులు భక్తులు ఎటువంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేశారు.

## అట్రాసిటీ కేసులో పై సత్వర చర్యలు: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,డిసెంబర్29, ప్రభాతవార్త:



జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు పై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తో కలసి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రస్తుత స్థితిగతులను, వాటిపై తీసుకున్న చర్యలను సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ వివరించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. రెవిన్యూ,పోలీస్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ ఇతర అధికారులతో కలిసి మండల స్థాయి కమిటీలు ఏర్పాడి ప్రతి నెలాఖరువులో సమావేశమై, గ్రామాలలో ఉన్న సమస్యల తీవ్రతను బట్టి, నమోదైన ఫిర్యాదులను, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను, భూ వివాద సమస్యలను సంబంధిత ఫిర్యాదుదారుతో చర్చించిపరిష్కరించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడి ప్రాజెక్టు అధికారి తిరుమని శ్రీ పూజ, డి.ఎస్.పి ఆర్ ఆర్ వి ఎస్ అభిషేక్,సాంఘిక సంక్షేమ అధికారిని, ట్రైబల్ వెల్ఫేర్ ప్రసంచాలకులు, కార్మిక శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి, మండల తాసిల్దార్లు,పోలీస్ కమిటీ మెంబర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు ఎంపిక పరీక్ష

అరకులోయ, డిసెంబర్ 29, ప్రభాతవార్త :



అరకులోయ మండల పరిధిలో పీసీ, ఎస్ఐ మరియు డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ అందించేందుకు అరకు వ్యాలీ పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అరకులోయ మండలం నుండి దరఖాస్తులు స్వీకరించి, సుమారు 150 మంది అభ్యర్థులకు అరకు పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఎంపిక పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అరకులోయ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందస్తుగా కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ వారితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించనున్నట్లు ఈ సందర్భంగా పోలీస్ అధికారులు తెలిపారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు మాట్లాడుతూ అరకులోయ పోలీస్ శాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ లక్ష్య సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం వలన గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో మేలు చేకూరుతుందని అభ్యర్థులు అభిప్రాయపడ్డారు.

## ఎస్పీ చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందజేత..

ఏటపాక : డిసెంబర్ 25 ( ప్రభాతవార్త):







అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధన్ ।శిళీ, జిల్లా పోలీస్ అధికారుల తో సోమవారం వార్షిక నేర సమీక్ష సమా వేశం పాడేరు లో నిర్వహించారు. ఈ సమావేశం లో 2025 వ సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఏటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ యం .కన్నపరాజు సబ్ ఇన్స్పెక్టర్ జి.అప్పలరాజు లకు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు ప్రశంస పత్రాలు అందజేశారు.

## బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌యంగా సి.హెచ్ లక్ష్మీనరసయ్యమ్మ

అడ్డతీగల డిసెంబర్ 29 ప్రభాతవార్త



అడ్డతీగల గత కొద్ది రోజుల క్రితం ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అడ్డతీగల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన విషయం తెలిసిందే, అయితే ఆశ్రమ పాఠశాలలో పీఈటి, డిప్యూటీ వార్డెన్,ప్రధానోపాధ్యాయురాలుగా జి. నాగమణి ఒక్కరే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక్కరే ఇన్ని బాధ్యతలు నిర్వహించడం కష్టతరం అవుతుందని అన్న విషయాన్ని గమనించిన ప్రిన్సిపల్ సెక్రటరీ , పూర్తి బాధ్యతలతో ప్రధానోపాధ్యాయురాలుని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నవారిలో సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయురాలు లక్ష్మీ నరసమ్మకు సోమవారం పూర్తి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఇప్పటివరకు లక్ష్మీనరసయమ్మతో పనిచేసిన ఉపాధ్యాయురాలు అందరూ ప్రధానోపాధ్యా యురాలుగా లక్ష్మీ నరసయ్యమ్మను సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పీఎం జన్మన్ ఇళ్ల లబ్ధిదారులకి ఇస్తామన్న అదనపు లక్ష రూపాయలు జమచేయాలి

పాడేరు,డిసెంబర్29, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న 22 మండలాల్లో 45వేల మంది పీఎం జన్మన్ ఇళ్ల లబ్ధిదారులకి అదనపు సహాయం కింద మంజూరైనా లక్ష రూపాయలు వెంటనే జమ చేయాలని సీఐటీయూ కన్వీనర్ సత్యారావు డిమాండ్ చేసారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం సలుగు పంచాయితీ బూరుగుచట్టు గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మం జూరు చేస్తామన్న లక్ష రూపాయలు అదనపు డబ్బులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం లబ్ధిదారులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలిచ్చి చేతులెత్తడం సరి కాదని ప్రతి ఒక ఆదివాసీ బిడ్డలు నష్టపోతారన్నారు. ఆశ పెట్టి మోసం చేయడం సరి కాదని ఉన్న ఇళ్ళు కూల్చేసి ఇచ్చిన ఇళ్ళు కట్టుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నా రని సీఐటీయూ కన్వీనర్ సత్యారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణ అదనపు డబ్బులు జమ చేయకపోతే భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పీ.ఆనందరావు, పి సూరిబాబు, పి.రమేష్ భారీ ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో మానసిక ఒత్తిడి నియంత్రణ పద్ధతులపై వర్క్‌షాప్

కొయ్యూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి చిట్టబ్బాయి మార్గదర్శకత్వంలో, పీఎం ఉషా పథకం లో భాగంగా, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం వర్క్‌షాప్‌ను క్రిస్టల్ మానేజ్మెంట్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. సుధ మాట్లాడుతూనేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమానమైన ప్రాధాన్యం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ రిసోర్స్ పర్సన్ డి. సుబ్బారావు విద్యార్థినులకు మాస్టరింగ్ 10 కోర్ లైఫ్ స్కిల్స్ అంశంపై మానసిక స్థైర్యం, ఏకాగ్రత, స్వీయ నియంత్రణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. మరొక ట్రైనర్ పి.రామారావు ధ్యాన యోగ టెక్నిక్స్ పై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. వి. కె. టి. మహాలక్ష్మి, వర్క్‌షాప్‌లో నేర్చుకున్న నైపుణ్యాలను జీవితంలో అమలు చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఆంగ్ల ఉపన్యాసకులు డా. మేరీ పుష్ప సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్క్‌షాప్‌ను విజయవంతం చేశారు.

## 31 న మండలంలో విద్యుత్ అంతరాయం.. ఇఇ వెంకటరమణ

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



ఈనెల 31 తేదీ బుధవారం రాజవొమ్మంగి మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్ అంత రాయమని రంపచోడవరం ఎగ్జ్యూటివ్ ఇంజనీర్ జి. వెంకటరమణ తెలిపారు. ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంటలు వరకూ విద్యుత్ సబ్ స్టేషన్ మారమ్మత్తులు వల్ల విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఇఇ అన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

## జాతీయ రహదారిపై రాత్రి వెళ్లాలంటే భయం.. భయం.. కటిక చీకటి.. మరొకవైపు మంచు

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు వెలుగక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. జడ్డంగి, సింగంపల్లి, వట్టిగడ్డ, దూసరపాము గ్రామాల్లో రాత్రి అయితే రోడ్డుకు వెళ్లాలంటే ప్రజలు భయపడేలా పరిస్థితి ఉంది. జాతీయ రహదారి కావడంతో వాహన రాకపోకలు భారీగా సాగుతున్నాయి. ఒక వైపు మంచు, మరొక వైపు చీకటిలో ప్రమాదాలకు కేంద్రంగా జాతీయ రహదారి మారింది. జాతీయ రహదారికి ఇరుప్రక్కల విద్యుత్ దీపాలు పరిస్థితి అధికారులు ఎన్నాళ్లకు పట్టించుకోంటారో మరి.

## 61వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం విచ్చలవిడిగా పాలిథిన్ వినియోగం



గాజువాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్-5 పరిధిలోని 61వ వార్డు మల్కాపురం ప్రాంతం చెత్తకుప్పల మధ్య కొట్టుమిట్టాడుతోంది. నగరాల వీధి, రెడ్డి వీధి, మార్కెట్ వీధి, హరిజన వీధి, గొల్లవీధి, క్రిష్ణ బార్ పక్కన తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తే దర్శనమిస్తోంది. ప్లాస్టిక్ (పోలిథిన్) కవర్లు వీధులన్నీ నిండి పోయి, నివాస ప్రాంతాలు డంపింగ్ యార్డులుగా మారాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తకుప్పల వద్ద పశువులు గుంపులుగా చేరి ప్లాస్టిక్ వ్యర్థాలను తింటూ అనారోగ్యానికి గురవుతున్నాయి. డస్ట్‌బిన్‌ల వద్ద చెత్తను చిందరవందరగా వదిలేయడంతో దోమల బెడద విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలిథిన్ నిషేధం అమలవుతోందన్న జీవీఎంసీ ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని, నిషేధ సూచనలు, హెచ్చరిక బోర్డులు ఎక్కడా కనిపించడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ దుస్థితికి ప్రధాన కారణం శానిటరీ ఇన్‌స్పెక్టర్ విధులను సక్రమంగా నిర్వహించకపోవడమేనని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుధ్య సిబ్బందిలోనూ నిరక్ష్య ధోరణి పెరిగి, చెత్త తొలగింపు పనులు పక్కనపెట్టి కేవలం హాజరు నమోదు వరకే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మామూళ్ల మత్తులో జోగుతూ, చికెన్ షాప్‌లు, మటన్ షాప్‌లు, కిరాణా దుకాణాల నుంచి నెలవారీ వసూళ్లు చేస్తున్నాడన్న తీవ్రమైన ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. వసూళ్లపై శ్రద్ధ చూపుతున్న అధికారికి పారిశుధ్యంపై శ్రద్ధ లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని, పై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడటమే ఈ నిర్వాకానికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. పరిస్థితిపై తక్షణమే జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమానికి దిగాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## 71వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు జీవీఎంసీ 71వ వార్డు, సుందరయ్య కాలనీ, దత్తసాయి నగర్‌లలో సుమారు రూ.3.30 కోట్లతో చేపట్ట నున్న డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ రాజాన రామా రావుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాజువాక నియోజకవర్గ పరిధిలో 223 కోట్ల రూపాయల పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలు చెప్పుకునేలా అన్ని వార్డుల్లోనూ పనులు చేపడుతున్నట్లు వివరించారు. టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, పప్పు రాజారావు, కరణం కనకారావు, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ శేషాద్రి, డీఈ అప్పారావు, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివస్



గాజువాక, డిసెంబర్29 ప్రభాతవార్త

జీవీఎంసీ 64వ వార్డు గొడ్డువానిపాలెం ప్రాథమిక పాఠశాలలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగారావు, బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నర్సింగరావు (కేఎన్ఆర్) పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సిక్కుల 10వ మత గురువు గురుగోవింద్ సింగ్ చిన్న కుమారులు ఇద్దరూ చిన్నప్పుడు ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణత్యాగం చేసిన తొమ్మిదేళ్ల బాబా జోరావర్ సింగ్, ఏడేళ్ల బాబా ఫతే సింగ్‌లు ఆదర్శనీయులని కొనియాడారు. అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పాలనలో మతం మారలేదని ఇద్దరు పిల్లలను సజీవ సమాధి చేసారని చెప్పారు. ఎటువంటి ఆపదలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. దేశం కోసం ధర్మం కోసం నిజాయితీగా నిలబడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. ఉపాధ్యాయులు శ్రీదేవి, ఉషారాణి, బిజేపి నాయకులు రామస్వామి, నాయుడు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



గాజువాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మల్కాపురం జవహర్ నగర్ దగ్గర గల అంగన్వాడి సెంటర్లో సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్1 ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం కంటి వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ భాగ్యరాజ్ ప్రారంభించగా 150 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేయించుకున్నారు. వారిలో 13 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక అయ్యారు. ఈ శిబిరాన్ని ప్రోగ్రాం అధికారి సంధ్యారాణి నిర్వహించగా, 50 మంది వాలంటీర్లు తమ సేవలను అందించారు. మెడికోవర్ వైద్య సిబ్బంది, డా.రాజు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళింగ వైశ్య కమ్యూనిటీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం: ఎమ్మెల్యే గణబాబు



గాజువాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య కళింగ కోమటి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుకు సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య కమ్యూనిటీ ప్రతినిధులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వినిపించారు. ముఖ్యంగా కమ్యూనిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ నిధులు కేటాయించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గణబాబు, బడ్జెట్‌లో తప్పకుండా నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, డైరెక్టర్లు తంగుడు సంతోష్, పొట్నూరు అప్పారావు, జామి వెంకట్రావు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గురువు దైవంతో సమానం

విశాఖపట్నం డిసెంబర్ 29 ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో "గురు వందన్ ఛాత్రాభినందన్ "అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపల్ ఎంవివి సత్యనారాయణ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గురువు దైవంతో సమానమని అన్నారు. ప్రతి ఒక్కరూ గురువు ఎడల భక్తి భావం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సిహెచ్ వి.సత్యనారాయణ, కార్యదర్శి పేర్ల భాస్కరరావు, కోశాధికారి జీవిఎస్ వి.మాణిక్యాలరావు, ప్రోగ్రాం కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, వాగ్దేవి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎంఎస్ఎల్ శైలజ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సత్కార గ్రహీతలు వీరే: వాగ్దేవి పాఠశాల ఉపాధ్యాయనీయులు ఆర్ సుజాత, ఏ కృష్ణకుమారి విద్యార్థులు శివం వర్మ, సునయన యాదవ్, కే వేదశ్రీ, లక్ష్మీ  చౌహన్. ప్రేమ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయనీయులు డి వెంకటేశ్వరి, ఎన్ శశికళ విద్యార్థులు ఎన్ దినేష్ కుమార్, ఎస్ ప్రవళిక, బి కవిత, ఎం ధరణి

## ముగిసిన ద్విరాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలు



విశాఖపట్నం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న 11వ ఎంఎస్ఎఫ్ఎస్ ద్వి రాష్ట్ర క్రీడా సాంస్కృతిక పోటీలు సోమవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్పు గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గెలుచుకోగా, రన్నరప్ ట్రోఫీ ని సీతమ్మధార స్కూలు కైవసం చేసుకుంది. పోటీల ప్రధాన నిర్వాహకులు రెవరెండ్ ఫాదర్ మనోజ్ అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ బి.సురేష్ బాబు ఫార్మేషన్ విభాగ జనరల్ మేనేజర్ (గోవా) రెవరెండ్ ఫాదర్ బెనడైట్ డిసోజాలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పోటీల నిర్వాహకులు మనోజ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ మీట్ నిర్వహించడం గర్వాంగా ఉందన్నారు. ఎంతో పండుగ వాతా వరణంలో ఉత్సాహపూంతంగా ఈ పోటీల్లో రెండు రాష్ట్రాల విద్యార్థులు పాల్గున్నారని మనోజ్ పేర్కొన్నారు. ఛాంపియన్ షిప్పు కైవసం చేసుకున్న గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ టీం, రన్నరప్ సీతమ్మ ధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ టీం ట్రోఫీలను చేత పట్టుకొని మైదానంలో వందలాది మంది క్రీడాకారుల కేరింతల మధ్య టాప్లెస్ జీపులో తిరిగి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాగా సోమవారం ఫాన్సీ డ్రెస్ పోటీల్లో గాజువాక ఎస్ఎఫ్ ఎస్ స్కూల్, కొటక్ సెలెషన్ స్కూల్, శాంతినగర్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ (సిబిఎస్సి) సెయింట్ అలోసియస్ స్కూల్, రాజుపాలెం ఎస్ఎఫ్ఎస్ స్కూల్, నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గెలుచుకున్నాయి. న్యాయం నిర్ణేతలుగా ప్రముఖ రంగస్థల దర్శకుడు బొడ్డేటి చంద్రశేఖర్, బుల్లితెర చిత్ర దర్శకులు సత్తివాడ శ్రీకాంత్‌లు వ్యవహరించారు. పాటల పోటీలలో గాజువాక ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్, శాంతి నగర్‌లు ప్రథమ స్థానం పొందగా ద్వితీయ స్థానాన్ని పామిడి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ గెలుచుకుంది. ప్రముఖ గాయకులు దబ్బీరు సత్యప్రసాద్, జానపద గాయకులు కే.ఆదినారాయణ, రాధలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## 9 నుంచి విశాఖ జిల్లా, అనకాపల్లి స్థాయి డాన్స్ పోటీలు

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

సంక్రాతి పండుగను పురస్కరించుకొని జనవరి తొమ్మిదవ తేది నుంచి రెండు రోజుల పాటు అనకాపల్లి, విశాఖ జిల్లా స్థాయి డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆర్.జానకి పేర్కొన్నారు. సీతమ్మధారలో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఎదురుగా ఉన్న ఏ.పీ.ఎస్.ఈ.బి. కాలనీ సమావేశ మందిరంలో 9వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఈ పోటీలు శాస్త్రీయ, జానపద అంశాల్లో సోలో, డ్యూయెట్, ట్రియో (ముగ్గురు) విభాగాల్లో జరుగుతాయన్నారు. 12 సంవత్సరాలలోపు వారిని జూనియర్స్ గాను, 13 ఏళ్ళు పైబడిన వారిని సీనియర్స్ గాను పోటీల్లో పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రతి విభాగాల్లోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ, రెండు ప్రోత్సాహక బహుమతులను విజేతలకు అందించడం జరుగుతుందన్నారు. పాల్గొన్న ప్రతి నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ పోటీల్లో అత్యంత ప్రతిభను క నపరిచే కళాకారులకు ఆసక్తి ఉంటే మరింత ప్రత్యేక శిక్షణను ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలఅనకాపల్లి నగరం, విశాఖ జిల్లాకు చెందిన నృత్య కళాకారులు జనవరి రెండవ తేదీ లోపు 8522990123 ఫోన్‌లో సంప్రదించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని జానకి తెలియజేసారు. పోటీల సమయంలో ప్రాంత, వయస్సు ధ్రువీకరణ నిమిత్తం ఆధార్ చూపించాల్సి ఉంటుందని జానకి తెలియ జేశారు.

## జనవరి 3న మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో వచ్చే నెల 3వ తేదీన పౌర్ణమి సందర్భంగా మాన్యుసూక్త హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథ రావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి రుసుము 516 ప్రతి నెల పౌర్ణమితిది మన్యుసుక్త హోమం జరుగును. సదరు హోమం ఫలితం: నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగును.

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి: ఎంపీ శ్రీ భరత్

మాధవధార, డిసెంబర్ 29, ప్రభాతవార్త



టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీ శ్రీ భరత్ అన్నారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో ఎంపీ శ్రీ భరత్‌ను 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి, ముఖ్య నాయకులు కలిశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా సువరీ పాలనలో తొలి అడుగు కార్యక్రమంను ప్రజల్లోకి తీసుకు వెళ్ళి ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లిన టీడీపీ కార్యకర్తలకు అవార్డులు ప్రదానం చేసారు. ఎంపీ శ్రీ భరత్, గండి బాబ్జి, జిల్లా టీడీపీ అధ్యక్షులు పట్టాభి, జిల్లా సెక్రెటరీ లోడగల కృష్ణ చేతులు మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. 51వ వార్డు టీడీపీ నాయకులు కూన మోహన్ రావు, కూన సతీష్ కుమార్, ముత్యాల పాత్రుడు, సత్యంకు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. విజేతలను 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి అభినందించారు. ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలు పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు.

## యువతలో సామాజిక చైతన్యం పెంపొందించాలి



గాజువాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త

యువత సామాజిక సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి శక్తిని సమకూర్చుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. జీవీఎంసీ 61వ వార్డులోని పల్లి వీధిలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం నాయకత్వంలో కీలకమని పేర్కొన్నారు. శిబిరంలో భాగంగా వలంటీర్లు 550 కుటుంబాలను సర్వే చేసి నివేదికను తయారు చేశారు. సర్వేలో అనేక మంది స్వంత గృహాలు కేటాయించాలని, పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరచాలని కోరారు. రోడ్లపై పశువులు సంచరించడం వల్ల పరిశుభ్రతకు భంగం కలుగుతోందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో వలంటీర్లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వ్యాసరచన పోటీ జరిగింది. మొత్తం కార్యక్రమాలను భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సీనియర్ వలంటీర్లు దేవిక, గీతిక, విశ్వజా, శిరీష, చర్మిల సమన్వయం చేశారు.

## 5 వేల మందికి పైగా స్నాతక, పీజీ, డాక్టరేట్ పట్టాలు ప్రదానం

ఆరిలోవ, డిసెంబర్ 29, ప్రభాతవార్త



కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ తన 15స్నాతకోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించింది. విశ్వవిద్యాలయ వడ్డేశ్వరం క్యాంపస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం, సంస్థలోని ఉన్నత విద్యా వ్యవస్థ యొక్క విస్తృతి, వైవిధ్యం, అకాడమిక్ లోతును ప్రతిబింబించింది. సంవత్సరాల పాటు చేసిన కృషి, సాధించిన విజయాలను జరుపుకునేందుకు స్నాతకులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు ఒకచోట చేరారు. ఈ కార్యక్రమానికి భారత జాతీయ విజ్ఞాన అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. టాటా మెమోరియల్ సెంటర్ - గ్రామీణ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపాద్ బనవల్లి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 184 మంది డాక్టరల్ స్కాలర్స్‌కు, 700 మందికి పైగా పీజీ విద్యార్థులకు, 4,500 మందికి పైగా అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అకాడమిక్ ప్రతిభకు గుర్తింపుగా 44 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, 40 మందికి సిల్వర్ మెడల్స్‌తో పాటు నగదు బహుమతులు అందజేశారు.

## పైనాపిల్ కాలనీలో కార్డు నర్ సర్చ్



ఆరిలోవ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

శాంతి భద్రతల దృష్ట్యా ఆరిలోవ శాంతి భద్రతల పోలీసులు సోమవారం ఉదయం 13వ వార్డు హుదూద్ బిల్డింగ్స్, పైనాపిల్ కాలనీలో ఆరిలోవ సీఐ హెచ్.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కార్డునర్ సర్చ్ నిర్వహించారు. కారిడార్ సర్చ్‌లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించి ఇళ్లల్లో అనుమానా స్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారేమోనని సోదాలు చేశారు. వాహనాలు వద్దకు వెళ్లి వాహన యజమానులను పిలిపించి వాహనాల రికార్డులను పరిశీలించారు. ఎటువంటి డాక్యుమెంట్స్ లేని ఏడు ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్డునర్ సెర్చ్‌లో శాంతిభద్రతుల ఎస్సైలు వై కృష్ణ, వరహాలు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగన్నపేట గ్రామంలో ఉత్సాహభరితంగా హిందూ సమ్మేళనం

పద్మనాభం, డిసెంబరు 29, ప్రభాతవార్త




మండలంలో లింగన్నపేట గ్రామంలో కొలువు దీరిన వేదమాత గాయత్రి ఆలయంలో రేవిడి ఆర్ఎస్ఎస్ ఖండ విభాగం ఆధ్వర్యంలో సోమవారం హిందూ సమ్మేళన కార్యక్రమంను ప్రజలు ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో పలు గ్రామాల ప్రజలు జై భారత మాత, జై శ్రీరామ అని వివిధ రకాల నినాదాలు చేస్తూ, భక్తి గీతాలతో ర్యాలీ చేసారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సభకి ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ ప్రధాన అర్చకులు నార్ల రామకృష్ణ, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దువ్వు యుగంధర్ మాట్లాడుతూ హిందువులను సంఘటిత చేయడమే హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సనాతన ధర్మంను చాటిచెప్పి భారత దేశంను ప్రపంచంలో విశ్వగురువుగా నిలపడానికి ఆర్ఎస్ఎస్ లక్ష్యమని, అన్నారు. దేశ చరిత్రను వివరించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రామరాజు, బార్నాల శ్రీను దుంగ అప్పలరాజు, పైల శ్రీను, గెద్దప్రసాదు పాల్గొన్నారు.

## భారత నావికాదళం, భారత కోస్ట్ గార్డ్ మధ్య 13వ సమావేశం



విశాఖపట్నం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

భారత నావికాదళం, భారత కోస్ట్ గార్డ్ మధ్య 13వ సమావేశం సోమవారంలోని తూర్పు నావికాదళంలో జరిగింది. ఈ సమావేశానికి తూర్పు నావికాదళ కమాండ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్, కోస్ట్ గార్డ్ కమాండర్ (తూర్పు సముద్ర తీరం) అదనపు డైరెక్టర్ జనరల్ డోనీ మైఖేల్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. రెండు సేవలకు చెందిన ఏరియా కమాండర్లు, సీనియర్ అధికారులు చర్చలలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనేక ముఖ్యమైన సముద్ర భద్రతా విషయాలను సమీక్షించారు. సమన్వయాన్ని పెంపొందించడానికి ప్రాంతీయ సముద్ర భద్రతను బలోపేతం చేయడానికి సమన్వయ, సమన్వయ స్థిరమైన విధానం యొక్క అవసరాన్ని సూచించారు.

## పైనాపిల్ కాలనీలో రెచ్చిపోతున్న దొంగలు

### ఆలస్యంగా వెలుగులోకొచ్చిన వృద్ధుడు మెడలో నుండి బంగారం చోరీ -క్రైమ్ పోలీసుల నిఘాపై విమర్శలు..!

ఆరిలోవ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పైనాపిల్ కాలనీలో దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. ఈనెల 15న ధారపాలెంలో దోపిడీ దొంగలు బీభత్సం చేసి ఓ వృద్ధురాలు కాళ్లు, చేతులు కట్టేసి దోపిడీ చేసిన సంఘటన మరవక ముందే మూడు రోజులు క్రిందట మిట్ట మధ్యాహ్నం 3గంటల సమయంలో ఇంట్లో పడుకున్నా ఓ వృద్ధుడి మెడలో నుండి బంగారు చైన్ లాక్కుని గుర్తు తెలియని వ్యక్తి పారిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై ఆరిలోవ క్రైమ్ ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. పైనాపిల్ కాలనీలో ఓ వృద్ధుడు తన ఇంట్లో మధ్యాహ్నం నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆ వృద్ధుడి మెడలో ఉన్న చైన్ లాక్కొని పారిపోయాడు. సమాచారం అందుకున్న క్రైమ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసిన క్రైమ్ పోలీసులు మరుసటి రోజే ఓ మైనర్ బాలుడు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి ఆ బాలుడు వద్ద నుండి బంగారం చైన్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. క్రైమ్ పోలీసుల నిఘాపై ప్రజల నుండి విమర్శలు..! క్రైమ్ పోలీసుల నిఘా పై ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దారపాలెంలో ఓ వృద్ధురాలు కాళ్లు, చేతులు కట్టేసి బంగారు నగలు చోరీ చేసిన దొంగలను పట్టుకోవడంలో క్రైమ్ పోలీసులు విఫలమయ్యారని గుసగుసలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ ఘటన మరవక ముందే మరలా ఓ వృద్ధుడు మేడలో బంగారం చైను చోరీ అవడంతో అక్కడ ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. సరైన నిఘా లేకపోవడం కారణంగానే దొంగలు నేరాలకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా క్రైం పోలీసులు నిఘా పటిష్టం చేసి దొంగతనాలను అరికట్టాలని దారపాలెం, పైనాపిల్ కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా వీర బాల్ దివస్ ముగింపు కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



వీరబాల్ దివస్, మహారాణిపేట, దండు బజార్ ఎంవీడి హైస్కూల్ ఆవరణలో ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ ముందుగా బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేసింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించివారు ప్రసంగిస్తూ గుర్తింపు నోచుకోని అమరవీరులను నేటి యువతరానికి వారి చరిత్రను తెలియచేయుట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. విద్యార్థులు దేశము పట్ల, ధర్మము పట్ల అంకిత భావముతో ఉండాలని కోరారు. క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు నాటి త్యాగమూర్తుల బలిదానాన్ని నేటి యువత గుర్తుంచుకోవాలని కోరారు. యువత మాదక ద్రవ్యాలకు, హింసకు అలవాటు కావద్దని, నిత్యము యోగ, ఆటపాటల సాధనతో విజయం సాధించవచ్చని అన్నారుఎంవిడి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు ప్రసంగిస్తూ విద్యార్థుల బాధ్యత సమాజంలోని అందరిదీ అని అన్నారు 910 విద్యార్థులకు ఇక్కడ విద్యాబోధన నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమం మా స్కూల్ ఆవరణలో జరగటం ఆనందదాయకమని అన్నారు కార్యక్రమ కన్వీనర్ రూపాకుల రవికుమార్, కో కన్వీనర్ ఎస్.దానేష్, పల్లాచలపతిరావు, దేవర చంద్రశేఖర్, తలాడ గిరిజ, కె ప్రసాదు, ఎల్ శ్రీరామ్, సుశీల, రమ, మంజుల, లక్ష్మి స్కూల్ ప్రతినిధులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఘన నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమము వీర బాలదివస్ ఘనంగా ప్రభుత్వ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ సాంఘిక సంక్షేమ హాస్టల్ డాబాగార్డెన్స్ ఆవరణలో జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసిని ఆనంద్ ముందుగా బాబా జోరవర్ సింగ్, బాబా ఫతేసింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు, పిల్లలకు ధైర్య సాహసాలు, దేశభక్తి, సత్యమునే మాట్లాడుట, నేర్పించాలని కోరారు..1704 డిసెంబర్ 26 తేదీన మొగలాయి చక్రవర్తులు వీరిని ఇస్లాం మతము స్వీకరించవలసిందిగా నిర్బంధం చేశారు, లేనిచో సజీవ సమాధి చేస్తామని హెచ్చరించిన, బాబా జోరవర్ సింగ్, బాబా ఫతేసింగ్ నిరాకరించి వారితో యుద్ధానికి తలపడ్డారు వీరి ధైర్య సాహసాలను నేటి యువతరానికి తెలియ చెయ్యటానికి ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వము డిసెంబర్ 26వ తేదీన అధికార పూర్వకముగా వీర బాల దివస్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ విశాఖ జిల్లా కన్వీనర్, రూపాకుల రవికుమార్, కో కన్వీనర్ ఎస్.దానేష్, హాస్టల్ వార్డెన్ అన్నపూర్ణ, ప్రసంగించారు. కార్యక్రమంలో రాంబాబు, పద్మ, మరగడ గౌరీ రెడ్డి, అవతార్ సింగ్, పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ప్రజల మనసు గెలుచుకున్న ఎంపీటీసీ గోపి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



పిండ్రంగి ఎంపీటీసీ గోపి జన్మదిన వేడుకలు లంకవాని పాలెం గ్రామంలో గ్రామ ప్రజలు, యువతీ యువకుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంపీటీసీ గోపి తన సొంత గ్రామానికే పరిమితం కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు కూడా అవసరమైన సహాయాన్ని అందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయం చేయడంలో ముందుండే నాయకుడిగా ఆయన ప్రజల మన్ననలు పొందుతున్నారు. సాధారణ వ్యక్తిగా అందరితో కలిసి మెలిసి, ప్రతి కుటుంబంలో ఒక మనిషిగా భావింపబడే గోపి గారు యువతతో కలిసిపోయి అన్ని కుటుంబాలను తన కుటుంబంగా భావిస్తూ సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా లంకవానిపాలెం గ్రామ ప్రజలు, యువకులు ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు ఆశీస్సులతో నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, యువత గోపి భవిష్యత్తులో మంచి నాయకుడిగా ఎదగాలని, రాజకీయంగా మరింత ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పిండ్రంగి సచివాలయం పరిధిలోని పిండ్రంగి,, లంకవానిపాలెం, పాలెం గ్రామాల్లోని ప్రజలకు ఏ పని అవసరమైనా ముందుకు వెళ్లి తన వంతు సహాయం చేయడంలో గోపి ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఇలాంటి వ్యక్తి మా గ్రామంలో ఉంటే బాగుండేది" అని చుట్టుపక్కల గ్రామ ప్రజలు మెచ్చుకోవడం విశేషం. లంకవానిపాలెం వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షుడు వర్రీ షణ్ముఖరావు, వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ నౌడు శ్రీను, ఇతర కార్యవర్గ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు. కార్యక్రమం కేరింతలు, ఉత్సాహంతో ఘనంగా జరిగింది.



## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్‌కు 110 ఫిర్యాదులు




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సోమవారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 110 ఫిర్యాదులు అందాయి. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు : సీఐ వాసు నాయుడు హెచ్చరిక

ఆనందపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నూతన సంవత్సరం సందర్భంగా హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్, రిసార్ట్స్ యాజమాన్యాలు పోలీసు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని సిఐ సిహెచ్ వాసు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్, రిసార్ట్స్ యాజమాన్యాలతో సోమవారం చర్చించారు. విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను అందరికీ తెలియపరచి వివరించారు. హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణ లు, కార్యక్రమాలు, ఈవెంట్స్ నిర్వహించాలనుకుంటే అనుమతి కోసం ముందుగా దరఖాస్తు చేసుకోవా లన్నారు. సంస్థలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలోను, పార్కింగ్ ప్రదేశాల్లోను రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమ నిర్వాహకులు నిర్వహణ ప్రదేశంలో ట్రాఫిక్ నిర్వహణ, భద్రత కోసం సరైన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి. ప్రవేశం, నిష్క్రమణ ద్వారాలను ఎక్కువగా ఏర్పాటు చేయాలి. నృత్యాలు, చర్యలు, మాటలు అన్నీ సముచితమైన దృక్పథంతో ఉండాలని. ఏటువంటి అశ్లీలతకు తావు ఉండకూడదన్నారు. శబ్ద స్థాయిలు 45 డెసిబెల్స్ లేదా దాని కంటే తక్కువగా ఉండాలన్నారు. ఈవెంట్ ప్రదేశంలో ఎలాంటి ఆయుధాలను అనుమతించరాదని, దీనిని పాటించని యెడల నిర్వాహకులపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. ప్రతి ప్రధాన కూడలిలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు ఏఆర్ సిబ్బంది కూడా ఉంటారని మండలంలోని ఉన్న ప్రతి గ్రామంలో బ్లూ కోర్ట్ వాహనాలతో పాటు ఇతర పోలీసు వాహనాల కూడా ప్రతిక్షణం తనిఖీలు నిర్వహిస్తారన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా 7382296908 నంబర్‌కు తెలియజేయాలని సీఐ వాసునాయుడు కోరారు.

## ప్రజా ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

**పోలీసు ప్రజా పిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో 57 వినతులు**



శ్రీకాకుళం, డిసెంబరు 29 ప్రభాతవార్త:
ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్)లో స్వీకరించే ప్రతి ప్రజా ఫిర్యాదుల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, చట్ట పరిధిలో త్వరితగతిన విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి చెందేలా న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ 57 ఫిర్యాదుదారులు నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా విని, పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు మరియు వివరాలను సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్/ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే తెలియజేసి, చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత కాల వ్యవధిలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా ఎస్పీ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీకరించిన మొత్తం 57 ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరిత కేసులు, ఆస్తి తగాదాలు, సివిల్ మరియు ఇతరత్రా అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు.

## ఐతం కళాశాలలో ముగిసిన సాంకేతిక ఆవిష్కరణల శిబిరం

**సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలతో ఆవిష్కర్ హ్యాకథాన్-3**

టెక్కలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



టెక్కలి సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ఆవిష్కర్ హ్యాకథాన్-3 మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగి సోమవారంతో ఘనంగా ముగి సింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఐఐటి డీన్ డా సి.మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ యువ ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాన్ని, సృజనాత్మక ఆలోచనలను వెలికితీయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ సాంకేతిక ఆవిష్కరణల శిబిరం విశేష విజయాన్ని సాధించిందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు విస్తృతంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న సాంకేతిక ప్రాజెక్టులు పరిశ్రమలు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించాయి. ఆధునిక సమాచార సాంకేతిక విజ్ఞానం, కృత్రిమ మేధస్సు, యంత్ర విద్య, స్వయంచాలక వ్యవస్థలు, డిజిటల్ పరిష్కారాలకు సంబంధించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడు రోజుల పాటు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి నిరంతరంగా కృషి చేస్తూ తమ ఆలోచనలను ప్రాయోగిక రూపంలోకి తీసుకువచ్చారు. నిపుణుల మార్గనిర్దేశంలో ప్రాజెక్టులను మెరుగుపరుచుకుంటూ సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకున్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో సమస్య పరిష్కార దృక్పథం, బృంద పనితనం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలో అసాధారణ ప్రతిభ కనబరిచి ఉత్తమ స్థానాలు సాధించిన విద్యార్థులకు ముగింపు కార్యక్రమంలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ బహుమతులలో మొదటి బహుమతి 1.25 లక్షలు విశాఖపట్నంకు చెందిన జన్నోగజెనిక్స్ ఎన్ఎస్ఆర్ఐటికు, రెండవ బహుమతి 1లక్ష గుజరాత్‌కు చెందిన మైండ్ మోషన్ పారుల్ యూనివర్సిటీకు, మూడవ బహుమతి 75వేల రూపాయలు తమిళనాడుకు చెందిన కాస్మోస్ అమృత యూనివర్సిటీ విద్యార్థులు పొందారని సృజనాత్మకతను ప్రోత్సహించడంలో ఈ హ్యాకథాన్ కీలక పాత్ర పోషించిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టి.నాగరాజు, డా. మనోజ్ కుమార్, డా. సతీష్ కుమార్, డా. బి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి యువత సాంకేతికతను సమాజ హితానికి ఉపయోగించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అనుభవం విద్యార్థులకు అత్యంత అవసరమని, అలాంటి అనుభవాన్ని హ్యాకథాన్‌ల వంటి కార్యక్రమాలు అందిస్తాయని తెలిపారు. కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇటువంటి జాతీయ స్థాయి సాంకేతిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని వెల్లడించింది. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక శిబిరాలు, పరిశోధనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## శివారు ప్రాంత భూములకు నీరందించినందుకు కృతజ్ఞతలు తెలిపిన రైతు సంఘాలు



శ్రీకాకుళం, డిసెంబరు 29 ప్రభాతవార్త:
పలాస నియోజకవర్గంలో వంశధార కాలువ ద్వారా శివారు ప్రాంతాలకు సాగునీరు అందించినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక శాసన సభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుం డ్కర్‌లకు సాగునీటి సంఘాల అధ్యక్షులు నిరంజన్ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. పలాస నియోజక వర్గంలో వంశధార కాలువ ద్వారా గతంలో శివారు ప్రాంతాలకు సాగునీరు అందక పంటలు పండేవి కావని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు, స్థానిక శాసన సభ్యులు గౌతు శిరీష చొరవతో శివారు ప్రాంతాలకు సాగునీరు పంట భూములకు చేరి పంటలు బాగా పండినట్లు సాగునీటి సంఘాల అధ్యక్షులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ సమయస్ఫూర్తితో ఎప్పటికప్పుడు నీటి పారుదల శాఖ అధికారులను మాట్లాడి కాలువ పనులు సకాలంలో పూర్తి చేసి సాగునీరు పంట పొలాలకు సాగునీరు అందించినందుకు జిల్లా కలెక్టర్ సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు నగరనపల్లి, కవిటి, లక్ష్మీపురం, మర్రిపాడు, చెందిన సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యేడది పంటలు బాగా పండించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## పంచాయితీల అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదాలవలస, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పంచాయితీల అభివృద్ధికి కార్యదర్శులు సహకరించండని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కోరారు. సోమ వారం ఆమదాలవలస మండల మండల పరిషత్‌లో ఓ.ఎం.పి.డి తమ్మినేని శారద ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పనులు సాగడం లేదని మార్చి 31లోపు పనులు పూర్తి చేయాలని, చేసిన పనులకు మాత్రమే బిల్లులు తెస్తే బాధ్యత తనదని, ఎటువంటి పనులు చేయాలో కార్య దర్శులు దృష్టి పెట్టకపోవడంతో పనులు సాగకపోవడంతో అభివృద్ధి పనులు నత్త నడకన సాగు తున్నాయని, దీనికి పంచాయతీ కార్యదర్శులు బాధ్యులని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పరిస్థితులు ఇలాగే కొనసాగితే పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గత వైకాపా ప్రభుత్వంలో రూ.1800 కోట్లు పంచాయతీ నిధులు నుండి వేరే పనులకు ఉపయోగించడంతో పంచాయతీ నిధులు పక్కదారి పట్టాయని దీంతో పంచాయి తీలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ. 2,300 కోట్లు 2014-19లో జరిగిన పనులకు అప్లోడ్ చేయలేదని, 2026 మార్చి 31 లోపు పనులు పూర్తి చేసిన బిల్లులు అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు శాఖల తీరుపై సమీక్ష నిర్వహించారు. 2025-26 మండల బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాళింగ కార్పొ రేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జెడ్పిటిసి బెండి గోవిందరావు, మండల ప్రత్యేక సలహాదారులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో సిపాన రామ్మోహనరావు, సర్పంచులు ఎన్ని రామచంద్రరావు, సనపల చెల్లంనాయుడు, జనసేన మండలం నాయకులు పేరిగొట్టు బాలాజీ, బెల్లాన మురళీ, పంచాయతీ కార్యదర్శులు బగాది నాగరాజు, సీపాన హరీష్, హిమబిందు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:
పశుగణాభివృద్ధి సంఘం, రిలయన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో తిలారు పశు వైద్యాధికారి డా.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలం చలమయ్యపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశు వైద్యాధికారి డా.కిరణ్ కుమార్ లఖినేని, పశుగణాభివృద్ధి సంఘం పశు వైద్యాధికారి డా.పేడాడ పద్మావతి ఆధ్వర్యంలో 18 దూడలకు నట్టల నివారణ మందులు, 26 పశువులలో గర్భకోశవ్యాధులకు చికిత్సలు అందించడం జరిగినది. 28 గొర్రెలు, మేకలకు గొర్రెలకు నట్టల మందులు, లివర్ టానిక్ మందులు, చిన్న పిల్లలకు దగ్గులకు, పారుడుకు మందులు ఇవ్వడం జరిగినది. అలాగే 68 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశువైద్య సిబ్బంది రిలయన్స్ ఫౌండేషన్ నుంచి ప్రతినిధులు జి.తిరుమలరావు, బి.లక్ష్మణరావులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన జనసేన జిల్లా పార్టీ కార్యదర్శి కెంఎంఆర్

ఆమదాలవలస, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన కళ్యాణం శివ శ్రీనివాసరావును సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, నూతన బాధ్యతలు చేపట్టినం దుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణం శివ శ్రీనివాస రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అన్ని గ్రామాల్లో జనసేన సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కోరుకొండ మల్లేశ్వరరావు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వివరించారు.

## మల్ల లచ్చు కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



కంచిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త
కంచిలి మండలం కొల్లూరు గ్రామంలో మల్ల లచ్చు నాన్న మల్ల బన్నిన్ చౌదరి(98) మరణించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కంచిలి మండలం అధ్య క్షులు మాదిన రామారావు, జెడ్పిటీసీ కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, సర్పంచ్ సూర్య నారాయణ రెడ్డి, టీడీపీ ప్ర. కార్యదర్శి రామారావు, ప్రదీప్, భగీరథి తదితరులు పాల్గొని పరామర్శించారు.

## స్వర్ణభారతి డిగ్రీ కళాశాలలో పవర్ స్కిల్స్ వర్క్ షాప్



ఇచ్ఛాపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త:
స్థానిక స్వర్ణభారతి డిగ్రీ కళాశాలలో కెరియర్ ఛాయిస్ పైన పవర్ స్కిల్స్ వర్క్ షాప్ నిర్వహించారు. ప్రతినిధులు కిరణ్, గౌతమి, సోషల్ వెల్ఫేర్ శరత్ పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ తరువాత విలువైన సూచనలను ఇచ్చి కమ్యూనికేషన్ స్కిల్స్ బాగుంటే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ రాము, కోఆర్డినేటర్ మహేశ్వరి, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ సందీప్, జయప్రకాష్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని అనంతరం వారిని సన్మానించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అటల్ స్మృతి సమ్మేళన్



ఇచ్ఛాపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త:
స్థానిక వీకేపీ ఫంక్షన్ హాల్‌లో అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమం బీజేపీ జిల్లా కోశాధికారి నిర్వహణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా మాజీ జిల్లా బీజేపీ అధ్యక్షులు అట్టాడ రవిబాబ్జి పాల్గొని ప్రసంగించారు. అలాగే జిల్లా పదధికారి లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు బీజేపీ అర్బన్ అధ్యక్షులు సాలిన ఢిల్లీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదధికారి మంగి లక్ష్మి, బీన వంశీ, సోంపేట, ఇచ్ఛాపురం రూరల్ అధ్యక్షులు, అలాగే అన్ని మండలాల నుంచి కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## ధారణ, ధార, సృజనల సమ్మేళనమే గణిత అవధానం

కంచిలి,డిసెంబర్ 29 ప్రభాతవార్త:
ధారణ, ధార, సృజనల సమ్మేళనమే గణిత అవధానమని గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. సోమవారం గోకర్ణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం కె.రాంబాబు అధ్యక్షతన జరిగిన 282వ గణిత దశావధానం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంనకు హాజరైన గణిత అవధాని మద్దు తిరుపతిరావు గణితంలో వివిధ అంశాలైన ఘనమూలాలు, పంచమ మూలాలు, సమస్యా పూరణం, మనోసంకలనం, దత్తాంకం, దత్త భిన్నాంకం, వార గణన, వ్యస్తాంకం, 3 3 గణిత చదరం మరియు సరస ప్రసంగం మొదలగు వాటి పైన పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి, చివరలో అవధాని చేసిన ధారణ కార్యక్రమం అంటే మొదటి నుండి చివరి వరకు అడిగిన ప్రశ్న జవాబులు గుర్తు పెట్టుకొని, వరుసగా చెప్పడం అందరినీ ఆశ్చర్య పరచింది. ఈ సందర్భంగా హెచ్ఎం కె.రాంబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు గణితంలోని సమస్యలు సాధనలో వేగం, ఖచ్చితత్వం అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. గణిత ఉపాధ్యాయులు అచ్యుత్ మాస్టర్ మాట్లాడుతూ గణితంను సరైన బోధన పద్ధతులు ఉపయోగించి సరైన విధానంలో బోధిస్తే అన్ని సబ్జెక్టులు కంటే చాలా సులభంగా అర్థమవుతుందన్నారు. ఈ సందర్భంగా అవధానిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది దేవరాజ త్రిపాఠి, మురళి, గణేష్, మీనాకుమారి, రజని, తరుణ్ కుమార్, కృష్ణ కుమార్, సుభాన సాహిబ్ తదితరులు పాల్గొని ఈ గణిత అవధానం కార్యక్రమం విద్యార్దులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## మండలంలో యూరియా అందుబాటులో ఉంది.. మండల వ్యవసాయాధికారి ఎస్.దానకర్ణుడు



మెళియాపుట్టి, డిసెంబర్ 29 ప్రభాతవార్త
రైతులు ప్రస్తుతం రబీ కాలంలో పండిస్తున్న పంటలకు ముఖ్యంగా మొక్కజొన్న, వరి మరియు సోడి రైతులకు అవసరమైన ఎరువులు మండల కేంద్రంలో లభ్యంగా ఉన్నాయని రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా రైతు సేవా కేంద్రం కరజాడ, పిఎసిఎస్ కోసమాల (గోకర్ణపురం), శ్రీనివాస ఫెర్టిలైజర్స్, సాయిబాలాజి ట్రేడర్లు యురియా 30 టన్నులు అందుబాటులో ఉందని తెలి పారు. అవసరమైన రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఏరువులను పొంద వలసిందిగా తెలిపారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయాధికారి ప్రైవేటు శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ ట్రేడింగ్ కో మెళియాపుట్టి నందు ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయటం జరిగింది. రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రోజువారి ఎరువుల అమ్మకాలు మరియు లభ్యత వివరాలు స్టాకు బోర్డు, ఇపోస్ నందు అలాగే స్టాక్ బుక్‌లో పొందుపరచాలని తెలియజేశారు. ఎరువుల విషయంలో రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా గ్రామ వ్యవసాయ సహాయకుల్ని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని రైతు సోదరులకు కోరారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు సులభతర దర్శనం కల్పించాలి

**అధికారులకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు**



కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:
వైకుంఠ ఏకాదశి వంటి అత్యంత పవిత్రమైన పర్వదినాన్ని పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను ఆదేశిం చారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనాన్ని సాఫీగా, సులభంగా చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు దేవాదాయశాఖ, మున్సిపల్ అధికారులు సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ప్రశాంతమైన, భక్తి భావంతో కూడిన దర్శన అనుభూతి కల్పించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## పెన్షన్ పంపిణీ అధికారులతో సమావేశం

కవిటి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



కవిటి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ పరిధిలో గల అందరూ పెన్షన్ పంపిణీ అధికారులతో స్థానిక ఎంపీడీఓ ఎల్.త్రినాథ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షన్ పంపిణీలో అందరూ అధికారులు తీసుకోవలసిన చర్యలు కోసం తగిన సూచనలు చేశారు. లబ్ధిదారులుతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ కాల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పీడీఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వరప్రసాద్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంజీఓ బివిఎస్ రెడ్డి పాల్గొన్నారు.

## రెండవ ఇంటర్ స్కూల్ పెనకాక్ సిలాట్ పోటీలకు 23 మంది ఎంపిక



కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:
ఈ నెల 14న రెండవ ఇంటర్ స్కూల్ పెన్‌కాక్ సిలాట్ పోటీలలో గౌతమ్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు 60 మంది పాల్గొనగా రాష్ట్ర స్థాయికి 23 మంది ఎంపికైనట్లు కోచ్ గౌతమ్ కుమార్ తెలిపారు. అయితే ప్రత్యార్థులకు గట్టిపోటీ ఇచ్చారని అన్నారు. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు జనవరి 29న ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగే అల్ ఇండియా పెన్‌కాక్ సిలాట్ పోటీలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. రెండవ ఏపీ స్టేట్ లెవల్ ఇంటర్ స్కూల్ పెన్‌కాక్ సిలాట్ పోటీలలో కోటబొమ్మాళికి చెందిన అట్ల జస్విన్, అట్ల కార్తీకేయలు రెండు స్వర్ణం, 2 రజతం సాధించగా ఉప్పరపేట గ్రామానికి చెందిన చెన్నంచెట్టి శివబాలాజీ, చెన్నచెట్టి దీపికలు రెండు స్వర్ణం, రజితం పతకాలు గెలుచుకున్నట్లు కోచ్ గౌతమ్ తెలిపారు.

## ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌లో 15 వినతులు




సీతంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త
సీతంపేట ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో 15వినతులు వచ్చినట్లు ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ రమాదేవి. పీహెచ్ఓ వెంకట గణేష్. డిప్యూటీ డిఇఓ జి.రామ్మోహన్‌రావు. పిఆర్ డిఇ రాధా రాణి, ఉప వైద్యాధికారి డాక్టర్ విజయ పార్వతి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నాగమణికి ఆర్థిక సహాయం చేసిన శ్రీకాళీ సేవా సమితి సభ్యులు



కవిటి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:
కవిటి మండలంలో రామయ్యపుట్టుగ గ్రామానికి చెందిన ఎస్.నాగమణిది నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. విధి ఆడిన వింత నాటకంలో ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం చాలా వరకు డబ్బు వ్యయం చేసారు. కానీ ప్రస్తుతం చేతిలో చిల్లి గవ్వ లేక ఏమి చేయాలో తోచక తల్లడిల్లిపోతూ మందులు ఖర్చులు కూడా భరించలేని దీనస్థితి. భర్తకు జీవనోపాధి కోసం సెలూన్ షాప్ తప్ప వేరే ఆసరా లేదు. విషయం తెలుసుకొని కేశుపురం గ్రామానికి చెందిన శ్రీకాళీ సేవా సమితి సభ్యులు తక్షణ సహాయంగా రూ.12,000లు ఆర్థిక సహాయాన్ని అందజేసి కొంతవరకు ఆసరాగా నిలబడ్డారు. కావునా దయచేసి మన చుట్టూ ప్రక్కల ఉన్న సేవా సంస్థలు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి తమకు తోచిన రీతిలో సహకరించి నిరుపేద కుటుంబానికి చెందిన మాతృమూర్తికి ప్రాణబిక్ష పెట్టాలని కోరారు.

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు



జలుమూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త
చల్లవానిపేట మన గ్రోమోర్ షాపులో ఉన్న స్టాక్ రిజిస్టర్‌ను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ సోమవారం పరిశీలించారు. షాపులో ఉన్న స్టాకు రికార్డులకు సరిపోయినట్లు తెలిపారు. షాపు యాజమానులు అధిక ధరలకు ఎరువుల అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏవో రవికుమార్ మాట్లాడుతూ రబీ కాలంలో ఆర్ఎస్ కెల ద్వారా 170 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ షాపుల ద్వారా 250 మెట్రిక్ టన్నులు ఎరువులను రైతులకు అందజేసినట్లు తెలిపారు. రైతులకు అవసరమైనంత ఎరువులు నిల్వ ఉన్నట్లు, ఎరువుల విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన పడవలసిన పనిలేదని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ యాజమాని విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



**ఎం.ఎస్.పల్లిలో రూ.15 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డును సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రభాతవార్త-కంచిలి**

# శ్రీకాకుళం వార్త



## టీడీపీ పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం- అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి



సీతంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త
అరకు పార్లమెంట్ పరిధిలో టీడీపీ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేద్దామని టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజూరు తేజోవతి స్పష్టం చేశారు. సోమవారం సీతంపేటలో టిడిపి ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో తేజవతికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రతి లబ్ధిదారుడుకు పూర్తిస్థాయిలో చేరువయ్యే విధంగా కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. పార్టీ బలోపేతానికి పని చేయాలని స్పష్టం చేశారు. అనంతరం టీడీపీ ఇన్‌చార్జ్ భూదేవి మాట్లాడుతూ అరకు పార్లమెంట్ స్థానంలో గెలుపొందిన వైసీపీ ఎంపీ మండలంలో ఎక్కడ పర్యటించడం లేదని గిరిజనులు పట్టించు కోలేదని దీని మూలంగా కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం కేటాయించిన ఎంపీ నిధులు రాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి బిడ్డిక జయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు సవర తోట ముఖలింగం, ఎస్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్ సవర మాలయ్య, మూర మోహన్ రావు డైరెక్టర్, సవర మంగయ్య, పాలక రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయాన్ని పెంచుతాయి

జలుమూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:
శాశ్వత పందిరి (ట్రేల్లిస్)పై కూరగాయలు పెంపకం అనేది మన్నికైన నిర్మాణాలను (సిమ్మెంటు స్తంభాలు వంటివి) ఉప యోగించి కూరగాయలు ఎక్కడానికి (పొట్లకాయ, టమాటాలు, బీన్స్ మొదలైనవి) మద్దతిస్తుంది. సూర్య రశ్మి, గాలి ప్రసరణ, స్థలాన్ని పెంచుతుంది. నేల సంబంధాన్ని నిరోధించడం ద్వారా గణనీయంగా అధిక దిగుబడి, మెరుగైన, నాణ్యమైన ఉత్పత్తికి వీలు కల్పిస్తోందన్నారు. ఇది సన్న చిన్న కారు రైతులకు దీర్ఘకాలిక ఇంటెన్సివ్ వ్యవసాయాన్ని కోరుకునే రైతులకు ఇది అనువైనదని ఉద్యానవన శాఖ అధికారి సునీత తెలిపారు. కూరగాయలు దిగుబడి, నాణ్యత విషయంలో శుభ్రంగా ఉంటా యన్నారు. ఎక్కువ ఎండను పొందడం వలన మెరుగైన పెరుగుదల వాటి పరిమాణం, నాణ్యతను ప్రోత్సహిస్తాయన్నారు. ఈ విధంగా రైతుల ఆదాయం పెరుగుతుంది. ప్రతి ప్రాంతానికి ఎక్కువ మొక్కలను అమర్చుతోంది. నీటిపారుదల, కత్తిరింపు, కోత వంటి సాంస్కృతిక పద్ధతులను సులభతరం చేస్తుంది. శాశ్వత నిర్మాణాలు వార్షిక సెటప్ ఖర్చులను తగ్గిస్తాయని పేర్కొన్నారు. పండ్లకు అనువైన పంటలు పొట్లకాయ, కాకరకాయ బెండకాయ, బీరకాయ, సొరకాయ, పాము పట్ల కాయ, టమాటాలు పండించవలెను. శాశ్విత పందిరి నిర్మాణాలకు ప్రారంభ ఖర్చు ఎకరానికి రెండు లక్షల వరకు ఉంటుందని ఆమె అన్నారు. దీనికి ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఆర్‌కెవివై పథకము ద్వారా 50 అనగా ఎకరానికి లక్ష రూపాయలు రైతులు రాయితీ పొందవచ్చును. ఈ విషయంలో సన్న,చిన్న కారు రైతులందరికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.

## సంక్షేమం అభివృద్ధిని చూసి ఆకర్షితులవుతున్నారు : ఎమ్మెల్యే కోండ్రు

**వైసీపీ పార్టీకి చెందిన 140 కుటుంబాలు తెదేపాలో చేరిక -ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు**

**అందజేత -పార్టీ కార్యకర్తల సంక్షేమం తెదేపాతోనే సాధ్యం**



రాజాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త
రాజాం మండలం, శ్యాంపురం తేదేపా క్యాంపు కార్యాలయం లో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో వంగర మండలం, అరసాడ గ్రామానికి చెందిన 60 వైసీపీ కుటుం బాలు, సంతకవిటి మండలం, మండరాడ గ్రామంకు చెందిన 80 వైసీపీ కుటుంబాలు తెదేపాలో చేరా రు. వీరిని సాదరంగా ఆహ్వానించి తెదేపా పార్టీ కండువాలు ఎమ్మెల్యే వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ పాలనలో రాజాం నియోజకవర్గం పూర్తిగా కుంటి పడింద న్నారు. నేడు ఈ కూటమి ప్రభుత్వంలో రాజాం నియోజకవర్గం ఎన్నడూలేని విధంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఆకర్షితుల వుతూ ప్రభుత్వ పాలనకు బ్రహ్మరథం పడుతున్నట్టు తెలి పారు. గత వైసీపీ పాలకులు కనీసం రోడ్లు మరమ్మత్తులు చేయించుకోలేని దుస్థితి నియోజకవర్గంలో నెలకొందని ఎద్దేవా చేశారు. 49 మంది ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. 100 రూపాయల సభ్యత్వంతో 5లక్షల ప్రమాద బీమా దేశంలో ఎక్కడా లేదన్నారు. అది ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే దక్కింద న్నారు. నిత్యం పేదల గురించే సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారన్నారు. సంతకవిటి మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన గడే సింహాద్రికి రూ39,900లు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసారు. వంగర మండలం అరసాడ గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన లచ్చు భుక్త ఆదినారాయణ, రామినాయుడు, పట్నాన తిరుపతిరావు, తిరుపతిరావు, అగ్రహారపు హరిబాబు, కర్రి రామయ్య, అరటికట్ల హరిబాబు, వెంకటరావు, శివ, జనార్ధనరావు, రామారావు, రాగోలు పాపారావు, రామి నాయుడు, లంక తిరుపతిరావు, గోపి, వెంకటరావు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సంత కవిటి మండలం, మండరాడ గ్రామంకు చెందిన వావిలపల్లి రామ కృష్ణ, ప్రసాదరావు, సూరిబాబు,ఎడ్ల అప్పల స్వామి,సింహాచలం, చిన్నారావు, రెడ్డి అప్పలనాయుడు తదితర కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, సుమల వెంకట మన్మథరావు, గట్టి భాను, నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణరావు, దుప్పల పూడి శ్రీను, లచ్చుభుక్త కృష్ణమూర్తి, దూబ ధర్మారావు, ధనుంజయ,కన్నం నాయుడు, మొయ్యి నారాయణ అప్పుడు,మహేష్, వల్లూరి గణేష్, రఘుమండల గణపతి ,జయరాం,పెంకి గౌరీశ్వరరావు, శాసపు రమేష్‌కుమార్, పి సత్యం నాయుడు, కిరణ్ రమణ, కొండవీటి కోటి, మరిపి జగన్ మోహన్, మజ్జి వెంకట నాయుడు, బి రవి, బి ఆనంద్, గణపతి, శ్రీను,బి త్రినాథ కూటమి నాయకులు పాల్గొన్నారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
శ్రీకాకుళం బ్రాంచ్, డోర్ నెం.7-4-12/1, క్రింద అంతస్తు, శ్రీ చైతన్య జూనియర్ కాలేజి ఎదురుగా, న్యూకాలనీ, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532001, Email: srikak@bankofbaroda.co.in, ఫోన్: 7995565167

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత'లు:** శ్రీ.సవలాపురపు నారాయణమూర్తి, చిరునామా: తండ్రి: అసిరినాయుడు, 1-3-33, జగ్గుశాస్త్రుల పేట, అక్కులపేట, శ్రీకాకుళం-532185.
**విషయము:** బ్యాంక్ ఆఫ్ బరోడా, శ్రీకాకుళం బ్రాంచి, మీకు మంజూరు చేసిన ఋణం - ఓవర్ డ్రాఫ్ట్ లోన్ ఖాతా నెం.314306000010121 & 314306000010127 యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.11-11-2025**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.09-11-2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.08.11.2025** నాటికి **రూ.28,54,033/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + **వర్తించని వడ్డీ రూ.18,800.68 పై** (అక్షరాల పద్దెనిమిది వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **అన్‌సర్వీస్‌డ్ వడ్డీ రూ.49,386.59 పై.** (అక్షరాల నలభై తొమ్మిది వేల మూడు వందల ఎనభై ఆరు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) + **కాంపౌండింగ్ వడ్డీ రూ.752/-** (అక్షరాల ఏడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.09-11-2025 నుండి వర్తించని వడ్డీ** మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**
శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో, శ్రీకాకుళం టౌన్ మరియు మున్సిపాలిటీ, పాత శ్రీకాకుళం వార్డు, గ్రైనేటిపేట వెనుక, ఎల్‌బిఎస్ కాలనీ లేఅవుట్ ఉత్తరం వైపు, సమీప డోర్ నెం.12-14-5, ఆర్ఎస్.నెం.204, టి.ఎస్.నెం.181 పార్టులోని మొత్తం 2651 చ॥గ॥లు లేదా 2216.34 చ॥మీ॥లలో 44.33 చ॥గ॥లు లేదా 37.06 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు స్టిల్ట్ క్రింద + నాలుగు పై అంతస్తుల "హనుమాన్ ఎన్‌క్లేవ్" ఫ్లాట్ భవనం నందు నాల్గవ అంతస్తులోని 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (అన్ని కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్‌పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.501. **మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు:** పద్మావతి నగర్ కాలనీ, **దక్షిణం :** 33 అ॥ల వెడల్పు మున్సిపల్‌రోడ్డు, **పడమర :** శ్రీ గ్రైనేడి భీమారావు గారి లేఅవుట్ ప్లాట్లు, **ఉత్తరం :** హనుమంతు సునీత మరియు కణితి అనిల్‌కుమార్ గార్ల స్థలం. **కొలతలు: తూర్పు వైపు:** 306'-0" లేదా 93.27 మీ॥లు, **దక్షిణం వైపు :** 76'-0" లేదా 28.164 మీ॥లు **పడమర వైపు :** 306'-0" లేదా 93.27 మీ॥లు, **ఉత్తరం వైపు :** 80'-00" లేదా 24.384 మీ॥లు. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501కు హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఫ్లాట్ నెం.502, **ఉత్తరం :** కామన్ కారిడార్.
**సేల్ డీడ్ నెం.6568 తేది.24.09.2025** ప్రకారం శ్రీ సవలపురపు నారాయణమూర్తి గారి పేరున కలదు.

తేది : 11-11-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : శ్రీకాకుళం బ్యాంక్ ఆఫ్ బరోడా

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి .. డీఎస్పీ రాఘవులు..



చీపురుపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు బానిసలై నేటి యువత వారి భవిష్యత్తులను చిత్తు చేసుకోకూడదని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు కోరారు. సోమవారం నాడు చీపురుపల్లి ఆదిత్య జూనియర్ కళాశాలలో జరిగిన అవగాహన సదసకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వంటి వాటికి యువత దూరంగా ఉండాలని చదువు పైన ఏకాగ్రతను పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కళాశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు.చట్ట పరిధిలో పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శంకరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. దామోదరావు, మానవీయత స్వచ్ఛంద సంస్థ గోవింద రాజులు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 4న హిందూ సమ్మేళనం..



చీపురుపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త

జనవరి 4న చీపురుపల్లి లో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి నిర్వాహకులు పివి రామయ్య, పి అప్పలనాయుడు, డి అశోక్ కుమార్, కె అచ్యుత రావు లు సోమవారం నాడు కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. చీపురుపల్లి లోని అయోధ్య మైదానం, పాత మామిడికాయ శాల ప్రాంతంలో సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. కులాలు ప్రాంతాలు వృత్తులు పార్టీలు అతీతంగా హిందువులంతా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## యువత.. జాగ్రత్త.....డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు శిక్ష : ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు హెచ్చరిక



గజపతినగరం డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

నూతన సంవత్సర వేడుకలు సంబరాల్లో యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మద్యం సేవించి పట్టుబడితే వారం రోజులు జైలు శిక్ష తప్పదని స్థానిక ఎస్సై కే .కిరణ్ కుమార్ నాయుడు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొత్త సంవత్సరంనకు ఆహ్వానం పలుకుతూ.. పాత సంవత్సరంనకు వీడ్కోలు ఆనందంలో యువత పరిమితులు దాటి ప్రవర్తించవద్దన్నారు. 31 రాత్రి విస్తృతంగా పోలీసు తనిఖీలు, వాహనాల తనిఖీలు ఉంటాయని,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో దొరికితే వారం రోజులు జైలు శిక్ష తప్పదన్నారు. అలాగే రహదారులపై అనవసరమైన బైక్ రైడింగ్లు, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన చర్యలు తప్పవన్నారు. తమ ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని సూచించారు.

## అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన...చట్టరీత్యా నేరం..డి.ఎస్.పి, రాఘవులు

చీపురుపల్లి ,డిసెంబర్ 29, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా, చీపురుపల్లి పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ సూచనలు డీఎస్పీ రాఘవులు సోమవారం తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహించబడతాయి అన్నారు .పట్టుబడిన వారికి మోటారు వాహనాల చట్టం ప్రకారం భారీ జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు జైలు శిక్ష విధించబడుతుంది అని హెచ్చరించారు. !!అనుమతి లేకుండా రాత్రి పార్టీలు, డీజే కార్యక్రమాలు, బైక్ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించరాదు. లౌడ్ స్పీకర్ల వినియోగం నిర్ణీత సమయానికి మించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ప్రజలు పోలీస్ తనిఖీలకు పూర్తి సహకారం అందించాలని, అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.ప్రజల సహకారంతో నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా, సురక్షి తంగా జరుపుకోవాలని తెలియజేశారు.

## విద్యార్థులు లక్ష్యం దిశగా చదవాలి సమగ్ర శిక్షణ : ప్రాజెక్ట్ డైరెక్టర్ కుర్మారావు



దత్తిరాజేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యం దిశగా చదవాలని కర్ణాటక రాష్ట్రం ఐఏఎస్ సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ ఎం కూర్మా రావు తెలిపారు సోమవారం పోరలి గ్రామానికి రావడం జరిగిందన్నారు ఆయన పుట్టినది చదువుకున్నది పోరలిలోనే అమ్మానాన్నని చూడడానికి వచ్చాను అన్నారు. గ్రామంలోనిఎంపీయుపి స్కూలును జిల్లా ఏపీసి రామారావుతో కలిసి సోమవారం సందర్శించారు విద్యార్థులు కష్టపడి చదివితే మంచి అవకాశాలు వస్తాయన్నారు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు మాటలు పట్టుదల కృషితో చదివితే మంచి ఉన్నత స్థానాలకు ఎదగవచ్చు అన్నారు నేను ఈ పాఠశాలలో చదివి ఐఏఎస్ ఉద్యోగం సాధించానని నాలాగా మీరు కష్టపడి చదివి మంచి ప్రయోజకులు అవ్వాలని విద్యార్థులకు మంచి సలహా సూచనలు అందించారు. ఏం వెంకట్రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి కొట్యాడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సర్వం సిద్ధం

### పూర్తి అయిన ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు -పాల్గొనున్న దివ్యామృత స్వామిజి



లక్కవరపుకోట డిసెంబర్ 30, ప్రభాతవార్త

మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలం లోని కొట్యాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయం ను సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు అలాగే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు తగిన పరవేశ ఏర్పాట్లు పూర్తి చేశారు ఈ పూజలో పాల్గొనేందుకు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దివ్యా మృత స్వామి పాల్గొని ప్రవచనం చేయనున్నారు అని ఆలయ ధర్మ కర్త కొట్యాడ మహేష్ తెలిపారు అలాగే లక్ష తులసి దళార్చాన లక్ష పూజార్చాన కార్యక్రమం వంటివి నిర్వహిం చడం జరుగుతుంది అని ఉదయం 6 గంటల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మధ్యాహ్నం అన్న సమారాధన ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంకి మాజీ ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాస రావు ఇతర ముఖ్య నాయకులు హాజరు అవుతున్నారు అని తెలిపారు.

## పులిపుట్టి, గోనుగూడ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన



కురుపాం, డిసెంబం 29 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదేశాల మేరకు సోమవారం కురుపాం మండలంలోని పులి పుట్టి, గోనుగూడ గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలిసేటి వెంకట కొండయ్య పాల్గొని శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రోడ్డు సదుపాయాల ద్వారా ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. నాణ్యమైన రహదారి నిర్మాణంతో రవాణా సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, స్థానిక నాయకులు కడాయి, శంకర్, సుబ్బలక్ష్మి, స్థానిక సర్పంచ్ థాట్రాజ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న కురుపాం ఎమ్మెల్యే

కురుపాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తిరుమల తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. దర్శనానంతరం ఆలయంలో వెంగమాంబ అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. మంగళవారం వైకుంఠ, ఉత్తరద్వార దర్శనాన్ని ఎమ్మెల్యే చేసుకోనున్నట్లు తెలిపారు.

## 32 పశువులకు చికిత్సలు పశు వైద్యాధికారిణి గాయత్రి



వేపాడ, డిసెంబరు 29, ప్రభాతవార్త:

మండలంలోని బల్లంకి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరంలో 32 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. 20 పశువులు కి గర్భ కోశ వ్యాధులకి చికిత్సలు, 12 పశువుల కి సాధారణ వ్యాధులకి చికిత్సలు, లేక దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చెయ్యడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పశువుల్లో పునరుత్పత్తిపై దృష్టి సారించినప్పుడే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని సూచించారు. వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రికి ఉచిత బసు యాత్ర : బిజెపి మండల నేత గోవింద్ ఉదార



నెల్లిమర్ల, డిసెంబర్ 29, ప్రభాతవార్త

బిజెపి నెల్లిమర్ల మండల ప్రధాన కార్యదర్శి చందక గోవింద్ఉదారత చాటుకున్నారు. తన సొంత సొమ్ముతో స్వగ్రామం ఒమ్మికి చెందిన భక్తులను విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయానికి తీసుకుని వెళ్లారు. ఇందుకోసం ఏడు బస్సులను ఏర్పాటు చేసి సుమారు 7 లక్షల రూపాయలను ఖర్చు చేశారు.ఒమ్మి గ్రామం నుండి విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి సుమారు 300 మందిని తీసుకువెళ్లి దర్శనార్థం చేయించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు ద్వారక తిరుమల, అన్నవరం క్షేత్రాల దర్శనాలను కూడా ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనంతో భక్తులు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందినట్లు గోవింద్ తెలిపారు. గ్రామస్తులు, భక్తులు, బిజెపి నాయకులు చందక గోవింద్ ను అభినందించారు.

## సారాయి తయారీకి బెల్లం సరఫరా చేసిన వారికి కఠిన చర్యలు



కురుపాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నాటు సారా తయారు చేసిన వారికి బెల్లం సరఫరా చేసిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కృపా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు సోమవారం నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల బెల్లం సప్లయ్ చేసే స్థావరాలపై, షాపులపై సారా తయారీలో వినియోగించే నల్లబెల్లం కోసం దాడులు నిర్వహించరు.ఎటువంటి నల్ల బెల్లం లభించ లేదని తెలిపారు. తదుపరి బెల్లం వర్తకం నిర్వహించే వారికి ఎక్కువ మొత్తంలో బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలు వెంటనే తెలియజేయాలిని, బెల్లం కొనుగోలు దారుల వివరాలు ప్రతి 15 రోజుల కొకసారి స్టేషన్ కు సమర్పించాలని ఆదేశించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు నాటు సారాయికి బెల్లం సప్లయ్ చేసిన 5 గురు వ్యాపారులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామనిన్నారు,14 మంది బెల్లం వర్తకులను బౌండ్ ఓవర్ చేశామని, వారి నుండి అపరాధ రుసుము కింద 45 వేల రూపాయలు వసూలు చేశామని తెలిపారు. ఎవరూ నాటు సారాయి తయారు చేయదానికి బెల్లం సప్లయ్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈదాడుల్లో ఎస్ ఐ రాజశేఖర్, ఎహ్ సి.జి.చిట్టి బాబు, కానిస్టేబుల్ జగదీస్ పాల్గొన్నారు.

## భూములు రీసర్వే కోసం రైతులు సహకరించాలి



దత్తరాజేరు డిసెంబరు 29 ప్రభాతవార్త

గ్రామాల్లో రైతులు యొక్క భూములు రీసర్వే జనవరి 2 నుంచి ప్రారంభించడం జరుగుతుందని మండల సర్వేయర్ అప్పస్వామి అన్నారు సోమవారం ఎస్.బూర్జువలస కే.కొత్తవలస కే కృష్ణాపురం మరడ్నా గ్రామాల్లో రీ సర్వే కోసం రైతులకు గ్రామ సభ ద్వారా అవగాహన ర్యాలీ చేపట్టారు ఈసభ ద్వారా రైతులతో ఆయన మాట్లాడుతూ భూమి సరిహద్దులు వేరేఒకరి పేరుమీద ఉన్న భూమిని సాగుదారుల పేరుమీద ఎక్కించడం జరుగుతుందన్నారు సర్వే చేసేటప్పుడు రైతులు అధికారులకు సహకరించి వారి యొక్క భూములు సరిచేసుకొని పట్టాదారు టైటిల్ డిడి పాసుబుక్‌లోకి ఇప్పిస్తామని రైతులకు తెలిపారు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పెద్దలు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## కొత్తవలస, సమీపంలో వరికుప్పలకు నిప్పంటించిన మానవ మృగాలు..అన్నదాతలకు గుండె కోత



పాచిపెంట డిసెంబర్ 29 ప్రభాతవార్త

అరుగాలం శ్రమించి చేతికి వచ్చిన వరి కుప్పలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అగ్నికి వరికుప్పలు ఆహు తాయావని బాధిత కుటుంబాలు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్ళగా, కోటికి పెంట పంచాయితీ కొత్తవలస గ్రామానికి తోటవలస గ్రామానికి మధ్య పంట పొలాల్లో వరుకుప్పలు రైతులు కుప్పలు వేసుకోగా గుర్తుతెలియని వరికుప్పలకు మంట పెట్టారని రైతులు తెలిపారు. కొత్తవలస గ్రామానికి చెందిన మతల గోపాలం (తండ్రి అక్కు నాయుడు) 50 సెంట్లు మరియు, తోటవలస గ్రామానికి చెందినసింగారపు చిన్నారావు, ఒక ఎకరం వరి చేను కాలిపోవడం కర్రీ బలరాం (తండ్రి అప్పలస్వామి )ఒక ఎకరా 50 సెంట్లు వరి పంట అగ్నికి ఆహుతి అయ్యాయి. పంట పొలాల్లో ఉన్న విద్యుత్ మోటార్ యొ ఎలక్ట్రికల్ కేబుల్ దొంగలించి మంట పెట్టి వెళ్లిపోయారని విద్యుత్ మోటార్ల కేబుల్ దొంగలించబడిన రైతులు తెలిపారు. ఈ విషయమే స్థానిక పోలీసులకు మండల వ్యవసాయ అధికారి బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వ్యవసాయ అధికారి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## రక్తదానం మరొకరి ప్రాణదానం



బొబ్బిలి డిసెంబరు 29 ప్రభాతవార్త

రక్తదానం మరొకరికి ప్రాణదానంగా ఉపయోగ పడుతుందని అభ్యుదయ విద్యాసంస్థల ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ చింత శారద అన్నారు. సోమవారం అభ్యుదయ పాఠశాలలో ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ బొబ్బిలి బ్లడ్ బ్యాంక్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని అభ్యుదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం కూరింనాయుడు ప్రారంభించారు. చింత శారద మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. 144 మంది రక్తదానం చేశారని రాజా కళాశాల కరస్పాండెంట్‌కి విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్ఎస్ కాలేజీ విద్యార్థులు బ్లడ్ బ్యాంక్ నాగేశ్వరరావు ఈశ్వరరావుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు

## పెద్దయ్య "నిజాయితీ"

### దొరికిన బంగారు గొలుసు పోలీసులకు అప్పగింత



గజపతినగరం, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

సాధారణంగా ఎవరికైనా నగదు, బంగారము దొరికితే ఏం చేస్తారు? కొందరు గుట్టుచప్పుడు కాకుండా తమ జేబుల్లో వేసుకుంటారు. కొందరు నిజాయితీపరులు మాత్రం పరుల సొమ్మును పాపంగా భావిస్తారు. వెంటనే పోగొట్టుకున్న వారికి అందజేసే ప్రయత్నం చేస్తారు. ఆ కోవలోనే మండలంలోని చిట్టయ్య వలస గ్రామానికి చెందిన సిరిపురపు సత్యనారాయణ ఉరఫ్ పెద్దయ్య తన నిజాయితీని చాటుకున్నారు. తనకు దొరికిన బంగారపు గొలుసును నేరుగా పోలీసులకు అప్పగించాడు.ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో సత్యనారాయణకు విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో సుమారు 17 గ్రాముల బరువు గల బంగారపు పుస్తెలతాడు దొరికింది. ఈ విషయాన్ని సత్యనారాయణ గజపతినగరం సబ్ ఇన్స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ నాయుడుకు తెలిపారు. ఈ సమాచారాన్ని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం పెద్దయ్య నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి బంగారపు పుస్తెలతాడును గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఏవి రమణ, ఎస్సై కిరణ్ కుమార్ నాయుడులకు అప్పగించాడు. ఈ విషయాన్ని వెంటనే గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఏవి రమణ, విజయనగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తెలియపరచి, అక్కడ పోలీసులకు అప్పగించారు. సత్యనారాయణ ఉరఫ్ పెద్దయ్యను సీఐ జి.ఏ.వి రమణ, ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ఈ సందర్భంగా అభినందించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో డ్రింక్ చేసి దొరికితే జైలుకే : టౌన్ సీఐ



సాలూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త

న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31నైట్ ఎవరైనా ముఖ్యంగా యూత్ మద్యం తాగి ఎగ్రస్టాలు చేసిన అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన బారీ ఫైన్ తో పాటు ఇంకా జైలుశిక్ష ఖాయమని టౌన్ సీఐ అప్పలనాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సోమవారం ఆయన తెలియజేసిన వివరాలు జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం కొత్త సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.అలాగే 31 నైట్ బహిరంగ ప్రదేశాలలో ఇంకా రోడ్లపై కేకులు కట్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం నిషేధమన్నారు. అంతేకాకుండా ఆరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ అలాగే బైక్ రేస్ లలో దొరికన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అందరూ న్యూ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని పోలీస్ వారికి పట్టణ ప్రజలు సహకరించాలని సీఐ కోరారు.

## 31న తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు

### ఈవో బంఢ్లమూడి శ్రీనివాస్ వెల్లడి -లెక్కింపు కార్యక్రమంలో ఆసక్తి ఉన్న భక్తులు, సేవకులు పాల్గొనాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోట పల్లి గ్రామం లోని పవిత్ర నాగా వళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వారి వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వర మరియు శ్రీకోదండరామస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం ఈనెల వ తేదీన చేపట్ట నున్నామని దేవస్థానం కార్య నిర్వ హణ అధికారి బంఢ్లమూడి శ్రీని వాస్ వెల్లడించారు. ఈమేరకు సోమ వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. దేవస్థానం కార్యనిర్వ హణ అధికారి పర్యవేక్షణలో గ్రామ పెద్దల సమక్షంలో ఈహుండీల లెక్కింపు కార్యక్రమ మును చేపట్టనున్నామన్నారు. భక్తులు మరియు సేవకుల సహకా రంతో హుండీలు తెరచి లెక్కించ నున్నామన్నారు. ఈలెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు పంచె, కండువా ధరించి ఉదయం 8 గంటలకు తోటపల్లి దేవస్థానంకు హాజరు కావలసి ఉందన్నారు. అదే విధంగా ముందుగా దేవస్థానం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఈసందర్భంగా ఈవో బంఢ్లమూడి శ్రీనివాస్ కోరారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



తెర్లాం డిసెంబర్ 29, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సాగర్ బాబు హెచ్చిరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి మద్యం సేవించి, వాహనాలు నడిపిన, రోడ్లపై అల్లర్లు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే శాంతి భద్రతలకు ఆటంకలు వాటిల్లిన శిక్షలు తప్పవున్నారు. ఆ రోజున వాహన తనిఖీలు ముమ్మరంగా ఉంటాయని, పట్టుపడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## పంచగవ్యతో 20 శాతం అధిక దిగుబడులు



పాచిపెంట డిసెంబర్ 29 ప్రభాతవార్త

అన్ని పంటలలో పూత మరియు పిందె దశలో 15 రోజుల వ్యవధిలో ఎకరానికి మూడు లీటర్లు చొప్పున రెండుసార్లు పంచగవ్యపిచికారి చేసుకుంటే 20 శాతం అధిక దిగుబడులు వస్తాయని శాస్త్రీయంగా నిరూపిం చబడిందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో పనుకోవలస క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ ఆధ్వర్యంలో మహిళా రైతు చెల్లూరు గంగమ్మ 10 ఎకరాలకు పంచగవ్య తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంచగవ్య పిచికారి వలన దిగుబడులు పెరగడమే కాకుండా పంటకు బలాన్ని తెగుళ్లను తట్టుకునే శక్తిని రోగ నిరోధక శక్తిని ఇస్తుందని అన్ని పంటలకు పిచికారి చేసుకోవచ్చని ఎకరానికి 350 రూపాయల మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల, రైతులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు డీసీఎంఎస్ చైర్మన్ ఆర్థిక సాయం



వేపాడ, డిసెంబరు 29 ,ప్రభాతవార్త:

వేపాడ మండలం అరిగిపాలెం గ్రామంలోని అగ్ని బాధితులకు డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ముక్క శ్రీను, ముక్కా పెద్ద అప్పారావు కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆ మేరకు మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు మంగళవారం విజయ నగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ గ్రామానికి వచ్చి బాధితులను పరామర్శించారు. అగ్నిప్రమాదం వల్ల జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రెండు కుటుంబాల వారికి ఐదు వేలు చొప్పున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని చైర్మన్ సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు .

## సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు : ఎంపీడీవో సూర్యనారాయణ



వేపాడ, డిసెంబరు 29,ప్రభాతవార్త

మండలంలోని సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించక పోతే చర్యలు తప్పవంటూ ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రమైన వేపాడ, వల్లంపూడి సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, సర్వేలన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న ఫ్యామిలీ కార్డు సర్వే జనవరి 12 లోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించి 100 పని దినాలు పూర్తి చేయాలని, జాబు కార్డ్ హోల్డర్స్ అందరు పనిలో పాల్గొని, ప్రతి ఒక్కరు ఒక్కరోజుకు 307 రూపాయలు వచ్చే విదంగా పనిచెయ్యాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



గరివిడి డిసెంబర్,29 ప్రభాతవార్త

మండలం లోని కాపు శంబాం ప్రధాన రహదారి లో ట్రాఫిక్ నిబంధనలు పై ప్రజానీకానికి గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాలు ఆయన వివరించారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ కి దూరంగా ఉండాలని ఆయన కోరారు. దొంగతనాలు, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు.

## సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

గజపతినగరం, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

విశాఖపట్నంలో జనవరి4 న జరగనున్న సిఐటియు జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్షి ్మ కోరారు. సిఐటియు అఖిలభారత మహాసభలు విజయ వంతం చేయాలని కోరుతూ గజపతి నగరంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి చంపావతి బ్రిడ్జి మీదగా పురిటిపెంట సచివాలయం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి .లక్షి ్మ మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో జరుగుతున్నాయని తెలిపారు.సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పి కోటి, కనకరాజు, భాస్కర్ రావు, మహంకాళి, కృష్ణ, వంశి, జెరి రాము, సారీ కి బంగారు నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాసు , కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకోటి రాములు పాల్గొన్నారు .

## ఆర్టీసీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి : టియన్టీయుసి జాతీయ కార్యదర్శి మమ్ము



రామభద్రపురం,డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

గత ప్రభుత్వం ఏపియస్ ఆర్టీసీ సంస్థను బలహీన పరుస్తూ సంస్థ ఆస్తులు అమ్మకాలు చేయాలనే ఉద్దేశంతో మాత్రమే ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, దానితో ఉద్యోగులు పెనంలోనుండి పొయ్యిలో పడ్డారని టియన్టీయుసి జాతీయ కార్యదర్శి,ఏపియస్ ఆర్టీసీ కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు అన్నారు.సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపియస్ ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడానికి క్రుషి చేస్తున్నారని దానిలో భాగంగానే నూతన బస్ లు కొనుగోలుకు, ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలుకు ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు.సిబ్బంది కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిని,అధికారులను ఆదేశించారని, తిరుపతి, విశాఖపట్నం,విజయవాడ వంటి పెద్ద బస్ స్టేషన్లను ఆధునీకరిస్తూ వ్యాపార సముదాయాలుగా మార్చాలని నిర్ణయించడం ఆర్టీసీని బలోపేతం చేయడమేనని తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ అయ్యే అన్ని కేటగిరీల ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగం కానీ,అదనపు ఆర్థిక లాభాలతో నగదు చెల్లింపులు చేయుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణకు,సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 5జి ఫోన్‌లు అందజేత



తెర్లాం డిసెంబర్ 29(ప్రభాత వార్త)

మండలంలో సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండలంలో గల అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన 5జి మొబైల్ ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రేగు రాంబాబు, ఎస్ ఐ సాగర్ బాబు, ఏం ఈ ఓ త్రినాథ్ రావు సి డి పి ఓ వరహాలమ్మ, ఎంపీటీసీ ఆనంద్రావు, సర్పంచ్ రూప కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో పెరుమాలి, తెర్లాం సెక్టార్ సూపర్ వైజర్ ఈశ్వరమ్మ, అపర్ణ ఉన్నారు.

## సంబర గ్రామంలోకి పెద్ద పోలమాంబ



మక్కువ డిసెంబర్ 29 ప్రభాతవార్త

శంబర గ్రామములో ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం 6:30 గంటలకు పెద్ద పోలమాంబ అమ్మవారినీ గ్రామములోనికి కొని తెచ్చుట ఉత్సవ కార్యక్రమము అత్యంత వైభవంగా జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నైదాన చిన తిరుపతి, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ పాల్గొన్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రత్యేక విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మక్కువ సబ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



బుడా చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మి నాయుడు మాతృమూర్తి సత్యవతి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈరోజు పెద్ద కర్మ జరిగిన నేపథ్యంలో మాజీ మంత్రి సుజయ కృష్ణ రంగారావు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, తదితర ప్రముఖులు హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ( బొబ్బిలి - ప్రభాతవార్త )

vsp - 12_vsp - 12.qxd 12/29/2025 11:51 PM Page 1






## గ్రామ పంచాయతీల నిధులు సద్వినియోగానికి అవకాశం కల్పించాలి

వి.ఆర్.పురం,డిసెంబర్ 29,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కోసం 15 వ ఆర్థిక సంవత్సరం 2025, 26 కు గాను గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను, సద్వినియోగం చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని, చిన్నమట్టపల్లి సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు పిట్టా.రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్ రామారావు ప్రభాతవార్తతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదలచేసి నెల రోజులు కావస్తుందన్నారు. నిధులు సైతం సర్పంచ్ ల ఖాతాల్లోను జమా అయ్యాయన్నారు. అట్టి నిధులు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాల్సి ఉందన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్య పనులు, వీధిలైట్లు ఇలా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అభివృద్ధి పనులు చేపిద్దామంటే, అట్టి నిధులు వినియోగించే అవకాశం లేకుండా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమీషనర్ తమ నుండి తదుపరి ఉత్తర్వులు అందేవరకు అభివృద్ధి పనులు చేపట్టవద్దంటు సర్క్యులర్ విడుదల చేసిందన్నారు. అసలే పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతం అయినందున వరదల సమయంలో గ్రామాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. తక్షణమే పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమీషనర్ స్పందించి, గ్రామ పంచాయతీల నిధులను వినియోగంలోకి తేవాలని సర్పంచ్ రామారావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సీపీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి సాంస్కృతిక ఆహార ఉత్సవం

డుంబ్రిగుడ:డిసెంబర్: 29:( ప్రభాతవార్త):



మండలంలోని గుంటగన్నెల పంచాయతీ లక్కలో సిపీఫ్ ఆధ్వర్యంలో ఆదివాసి సాంస్కృతిక ఆహార ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంట గన్నెల, లైగండ, కుజబంగి గ్రామ పంచాయతీల నుండి మొత్తం 40 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి పీ ఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ సుస్థిర జీవనోపాధి పద్ధతులను ప్రోత్సహించడానికి సంస్థ వర్మీకంపోస్ట్ షెడ్ల నిర్వహణ కోసం ఆకుపచ్చ వస్త్రాన్ని వర్మీకంపోస్ట్ సంచులను పంపిణీ చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో అసంస్థ పాడేరు ఆఫీసర్ పి లక్ష్మణరావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కమల, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.శశికుమార్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ బి. లక్ష్మీ, కోఆర్డినేటర్ మాలతి పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం చర్యలు : ఎస్.ఐ శివకుమార్

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్టప్రకారం చర్యలను తీసుకొంటామని రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సూచించారు. సోమవారం సాయంత్రం రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహనను కల్పించారు. ఆన్ లైన్ అప్పులు వల్ల జరిగే నష్టాలు, ఏ పి.కె. ఫేక్ ఫైల్స్‌పై వివరించారు. శక్తి యాప్ ఉపయోగంపై తెలిపారు. మంచి నడవడిక కలిగి తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలుపుదల: రైతులు ఆందోళన

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు నిలుపుదలతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామానికి చెందిన కాకూరి వెంకటేశ్వర్లు అనే రైతులు పొలంలో రూ. 1 లక్ష విలువైన దాన్యం పొలంలో సిద్ధంగా అమ్మడానికి ఉంది. దాన్యం కొంటారని ఎదుచూస్తున్నాడు. ధాన్యం కొనుగోలు అధికారులు అనుమతులు వచ్చేవరకూ తాత్కాలికంగా నిలుపుదల చేసామని ఏ. ఓ చక్రధర్ అన్నారు. జడ్డంగి, శరభవరం, రాజవొమ్మంగి కేంద్రాల్లో దాన్యం కొనడానికి అనుమతులు రావాలన్నారు. జిల్లా డి. యం మోహన్ బాబు వివరణ కోరగా అల్లూరి జిల్లాలో గల 48 ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా రూ.230 కోట్లు విలువైన 10 వేల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 35 వేల మెట్రిక్ టన్నుల దాన్యం లక్ష్యంకాగా, ఇప్పటి వరకూ కొనుగోలు చేసిన వారి వివరాలు ఆన్లైన్ చేసి సొమ్ములు వారి ఖాతాలో జమ చేసే పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇంకా దాన్యం కొనుగోలు చేస్తామన్నారు.

## పారిశుధ్య నిర్మూలన వారోత్సవాలు లక్ష్యం పూర్తికావాలి

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



పారిశుధ్య నిర్మూలన వారోత్సవాల లక్ష్యం పూర్తి కావాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ జనవరి నాలుగో తేదీ నాటికి వారోత్సవాలను పూర్తి చేసి ఐదో తేదీన గ్రామసభ నిర్వహించా న్నారు. బంగారు కుటుంబాల దత్తత పూర్తి అవ్వాలన్నారు. సర్వేలు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎం. పి. డి. ఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు నాగేశ్వర రావు, వరప్రసాద్, రవి, గంగాదర్, చిరంజీవి, శివ, మురళి, కిషోర్, శిరీష, శ్రీనివాస్, సంధ్యారాణి, వెంకటేష్, మహాలక్ష్మీ, బాలురెడ్డి, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు రాజవొమ్మంగి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



మంగళవారం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా రాజవొమ్మంగి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష తులసి దళాలతో పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఉదయం 5 గంటలు నుండీ స్వామివారికి అభిషేకములు, ఉదయం 6.30 ని. ఉత్తర్వార దర్శనము ఏర్పాటు చేయడమైనదని ఆలయ కమిటీ వెల్లడించారు. ఇదే రోజు సాయంత్రము 6గంటలు నుండి వివిధ రక ముల ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసామని కమిటీ అన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అందరూవచ్చి స్వామి వారి దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరుతున్నారు.

## అప్పలరాజుపై అక్రమంగా పెట్టిన పీడి చట్టం వెంటనే ఉపసంహరించుకోవాలి: సిపిఎం

డుంబ్రిగుడ:డిసెంబర్: 29:( ప్రభాతవార్త)



నిరంతరం ప్రజలకోసం పనిచేస్తున్న అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యుడు ఎస్. బి. పోతురాజు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు అప్పలరాజని, అతనిపై కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా పీడీ చట్టం ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించడం దుర్మార్గమన్నారు. భూములు కోల్పోతున్న పేద రైతులు,దళిత,గిరిజన బలహీన వర్గాల వారి కోసం పోరాడుతున్న నాయకుడు అప్పల రాజన్నారు. అరాచ క శక్తులు పాల్పడుతున్న గూండాలు, దొంగలు, మాదక ద్రవ్య నేరస్తులు, స్మగ్లర్లు, భూకబ్జాదారులను పీడిచట్టం పెట్టకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ప్రజా నాయకుడిని పీ డి చట్టం ఉపయోగించడం ఎంతవరకు సమంజసమని పోతురాజు ప్రశ్నించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం పునరాలోచించి అప్పలరాజు పై పెట్టిన పీడి చట్టం ఉపసరించుకోని ఆయనకు బేసరత్తుకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో పేద ప్రజలంతా ఏకమై భారీ ఎత్తున కూటమి ప్రభుత్వంపై ఉద్యమించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఆర్గానిక్ ఉత్పత్తుల సామర్థ్యాన్ని,పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సాహించాలి

- జిల్లా తరపున మాకవరపాలెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు - జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

పాడేరు,డిసెంబర్29 ప్రభాతవార్త





పరిశ్రమల ఏర్పాటులో అధికారులు ప్రత్యేక చొరవ చూపించి పరిశ్రమల యాజమాన్యాలకు సహాయ సహాయకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పటు చేయుటకు జిల్లాకు 250 ఎకరాలు ప్రభుత్వం భూ కేటాయింపు చేయడం జరిగిందని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాలైన అరకు, పాడేరు, మారేడుమిల్లి ప్రాంతాలలో కార్ వ్యాన్‌లు, రిసార్ట్స్, కాటేజీలు , సాహసోపేతమైన ఆటల పార్క్‌ల నిర్మాణాలకు భూ సేకరణ చేపట్టి, గ్రామ సభల తీర్మానాల ద్వారా గ్రామ పంచాయతీల నుండి ఆమోదం తీసుకొని సంబందిత యాజమాన్యాలకు అప్పగించాల న్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ మం డలి అనుమతులు వేగముగా మంజూరు చేయాలనీ అధికారులను ఆదేశించారు. చింతపల్లి, రంపచోడవరం నియోజకవర్గం గంగవరం లో ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులుకు, స్వయం సహాయక సంఘాలకు నైపుణ్య శిక్షణలు, వర్క్ షాప్‌లు, శిక్షణలు ఇప్పించాలన్నారు. ఉద్యమ్ పోర్టల్ నందు శిక్షణ పొందిన వారి సమగ్ర సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా శిక్షణ పొందిన అబ్యర్థులు ఉపాధి పొందుటకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలనీ బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి, రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరన్ రాజ్, చింతూరు ఇంచార్జ్ పివో శుభం నోఖ్వాల్, పాడేరు ఐటిడిఏ ఇంచార్జ్ ఆర్డీవో ఎంవిఎస్ లోకేశ్వరరావు, జిల్లా పరిశ్రమల అధికారి రమణా రావు, జిల్లా వ్యవసాయ అధికారి నందు, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, డిఆర్ డిఏ పిడి మురళి, పరిశ్రమల శాఖ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలకు సామాగ్రి బహుకరణ

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త



లాగరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణ మూర్తి వారి భార్య హేమలత జ్ఞాపకార్థం పాఠశాలకు అవసరమైన మొబైల్ మైక్ సెట్, స్టాండింగ్ ఫ్యాన్ పాఠశాలకు బహుకరించారు. వీరి యొక్క విశాల వితరణకు విద్యార్థులు ఉపాధ్యాయులు వారి యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ రామానాయుడు కె.జంగమయ్య, ఎన్. సత్యనారాయణ పాల్గొన్నారు.

## విధి నిర్వహణతోనే విద్యాభివృద్ధి సాధ్యం: ఎంఈఓ 2 జి. గేన్ను

డుంబ్రిగుడ: డిసెంబర్: 29:( ప్రభాతవార్త):



విధి నిర్వహణతో విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని మండల విద్యాశాఖ అధికారి2 గెన్ను అన్నారు. మండలంలోని మారుమూల సావ్వా ప్రాథమిక పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు బోధన తీరును అడిగి తెలుసుకున్న రికార్డులను పరిశీలించారు. బోర్డుపై చిన్నపాటి గణితాలపై చిన్నారులకు బోధించారు. ఉపాధ్యాయులు సకాలంలో విధి నిర్వహణ చేపట్టి చిన్నారులకు నాణ్యమైన విద్యనందించి వారి పురోగాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని ఆయన ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు అర్జున్ పాల్గొన్నారు.

## బహుళార్థ సాధక స్త్రీ శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ నాయక్

పాడేరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



సోమవారం పాడేరు ప్రభుత్వ గిరిజన బహుళార్థ సాధక స్త్రీ శిక్షణ కేందారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో అందుబాటులో ఉన్న విద్యార్థినుల వివరాలు వారికి అందిస్తున్న పౌష్టికాహారం గూర్చి, అందుబాటులో ఉన్న వసతుల గూర్చి ప్రిన్సిపాల్ కి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓ.శాంతి కుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమిత్ అగర్వాల్

పాడేరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పాడిరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమిత్ అగర్వాల్ కుటుంబ సభ్యులతో సోమవారం దర్శించుకున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమిత్ అగర్వాల్ ఆలయ కమిటీ సాంప్రదాయాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తికి అమ్మ చిత్రపటాన్ని బహుకరించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక న్యాయవాది తమర్భ ప్రసాద నాయుడు పాల్గొన్నారు.

## బంద్ పై తీవ్ర నిర్బంధం తగదు: సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనరస

పాడేరు,డిసెంబర్ 29, ప్రభాతవార్త:

సిపిఐ(యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజుపై పిడి యాక్ట్ పెట్టిఅక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం, నక్కపల్లి మండలాల్లోజరిగిన బందులో పాల్గొన్న సిపిఐ(యం) శ్రేణులను, సాధారణ ప్రజలపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ భూసేకరణకు వ్యతిరేకంగా ప్రజల తరపున నిలబడి పోరాడుతున్న అప్పలరాజును చట్ట విరుద్ధంగాఅరెస్టు చేయడమే కాకుండా దానికి నిరసనగా బంద్ పాటిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం,నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శిజి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, ఆర్. శంకర్రావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, వి.వి. శ్రీనివాసరావు, డి.సత్తిబాబు,ఎం.రాజేష్, ఆర్.రాము, జి.దేముడు నాయుడు, రామకృష్ణ,డి.డి.వరలక్ష్మీ, డి.మాణిక్యం, కాశి తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

గూడెం కొత్తవీధి డిసెంబర్ 29 (ప్రభాతవార్త)



గూడెం కొత్తవీధి మండలంలో ఏర్పాటుచేసిన "బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం" అనే కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారులు కమిడీ రాజశేఖర్,శాంతి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ వలసమ్మ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహ ముక్త భారత్ అవగాహన కార్యక్రమంలో చిన్న వయసులో పెళ్లిళ్ల చేసుకోవడం చట్టరీత్యా నేరమని,దీనివల్ల శారీరక, మానసిక,ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలతో పాటు,(పోక్సో) చట్టం మరియు పాఠశాల స్థాయి రక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను,సమస్యలు ఎదురైనప్పుడు లేదా బాల్య వివాహాల జరుగుతున్నాయనే సమాచారం తెలిసినప్పుడు ఫిర్యాదు చేయడానికి 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిలో కాఫీని 600 రూపాయలుతో కొనుగోలు చేయాలి

- బెర్రీ బోరార్ నష్టపరిహారం ఆదివాసీ కాఫీ రైతులకు చెల్లించాలి

అరకులోయ, డిసెంబర్ 29, ప్రభాతవార్త




అంతర్జాతీయ మార్కెట్ లో అరకు కాఫీ కి గిరాకి ఉందని గొప్పగా ప్రకటిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న ఆదివాసి కాఫీ రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పాడేరు ఐటీడీఏ ఆదివాసీ రైతులు పండిస్తున్న ఆర్గానిక్ పార్చ్ మెంట్ కాఫీ ని 600 రూపాయలు, చెర్రీ కాపీని 300 రూపాయలు, పండు కాఫీ ని 150 రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని, అదే విధంగా బెర్రీ బోరార్ వ్యాధి సోకి నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు చిన్నబాబు, బుజ్జిబాబు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఆదివాసీ ప్రాంతంలో పండిస్తున్న అరకు ఆర్గానిక్ కాఫీకీ అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గుర్తింపు ఉందన్నారు. నష్టపరిహారం ఎకరానికి 50 వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం పాడేరు ఐటిడిఏ ద్వారా అందిస్తున్న ప్రోత్సహకాలు ఆదివాసీ కాఫీ రైతులకు అందటం లేదని, 2023 సంవత్సరంలో కొత్తగా కాఫీ నాటుకోన్న ఆదివాసీ రైతులు మొత్తం 10 వేల మంది 10వేల ఎకరాలు, 2024 సంవత్సరంలో అనుసంధానంగా ఆదివాసీ రైతులు 12 వేల ఎకరాలు 12 వేల మంది రైతులు, 2025 సంవత్సరంలో 8 వేల ఎకరాలు అనుసంధానంగా పనులు చేశారని వీటికి సంబందించిన ప్రోత్సహక నిధులు నేటికీ జమకాలేదని తెలిపారు. ఒక్కొక్క రైతుకు ఎకరాకు అనుసంధానం పనులు గాను ఎకరాకు 9000 రూపాయలు, మూడు సంవత్సరాల ప్రోత్సహక నిధులు సుమారు 2 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని తెలియజేశారు. గతంలో 67 కోట్లు బాయిలు కోసం రైతులు ఐ టీ డి ఏ లో ఆందోళన చేస్తే రైతుల ఖాతాలో లో జమ చేస్తామని చెప్పిన అధికారులు, ఇప్పటి వరకు జమ చేయలేదని, ప్రతి ఏటా నిధులు విడుదల అవుతున్నప్పటికీ రైతుల ఖాతాలో జమ కావడం లేదని, తక్షణమే ఆదివాసి కాఫీ రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి కాఫీ రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో "పోలీస్ నిఘా": ఎస్సై సురేష్

గూడెం కొత్తవీధి డిసెంబర్ 29 (ప్రభాతవార్త)



మండలంలోని నూతన సంవత్సర వేడుకల్లో యువత అప్రమత్తంగా ఉంటూ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని గూడెం కొత్త వీధి పోలీసులు తెలిపారు. డిసెంబర్ 31న వేడుకలు జరుపుకునే యువకులు మద్యం సేవించి అతీ ఉత్సాహం ప్రదర్శించి ఇతరులకు ఇబ్బందులు పెట్టినట్టు ఫిర్యాదులు అందితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,సంబరాల పేరిట జూదం ఆడిన,మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ హెచ్చరించారు. మండలంలో నూతన సంవత్సర వేడుకలపై ప్రత్యేకంగా నిఘ పెట్టామని ఆయన తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ రివార్డులు

పాడేరు,డిసెంబర్29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖలో విధినిర్వహణలో ఉత్తమ పనితీరు,ప్రతిభను కనబరిచిన సిఐలు, ఎస్ఐలు,కానిస్టేబుల్స్ సుమారు యాభై మందికి అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చేతులు మీదుగా క్యాష్ రికార్డులను అందజేశారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఎస్పీ కార్యాలయంలో సోమవారం వార్షిక నేర సమీక్ష సమావేశం సందర్భంగా విధుల్లో చక్కటి ప్రతిభ చూపిన వారందరికీ ఎస్పీ అమిత్‌బర్దర్ అభినందిస్తూ క్యాష్ రికార్డులను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# జిల్లాలో 34 శాతం తగ్గిన నేరాలు

- అందరి సహకారం,సమన్వయంతో జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా నియంత్రణ
- గంజాయి సాగు నిర్మూలన: 74.41 కోట్ల రూపాయలు విలువైన గంజాయి నిందితుల ఆస్తుల స్వాధీనం
- ఏఓబిలో పూర్తిగా దెబ్బతి న్నఎస్జెడ్సి నాయకత్వం
- 16 ఎదురుకాల్పుల్లో 18 మావోయిస్టులు మృతి: అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

పాడేరు,డిసెంబర్29, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ అధికారులతో వార్షిక నేర సమీక్ష సమావేశం సోమవారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ జిల్లాలో ముందస్తు ఇంటలిజెన్స్ సమాచారం, నివారణ చర్యలు, తక్షణ స్పందన, వ్యూహాత్మక ప్రాంతాల్లో బలగాల మోహరింపు, సమర్థవంతమైన బీట్ వ్యవస్థ, ప్రత్యేక డ్రైవ్ లు, విజిబుల్ పోలీసింగ్, ఆధునిక సాంకేతికత వినియోగం తో ఇతర శాఖలతో సమన్వయం వల్ల అల్లూరి సీతారామ రాజు జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని ఎస్పీ స్పష్టం చేసారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 2025లో మొత్తం కేసులు 34 శాతం తగ్గాయనీ ఎస్పీ అన్నారు. నేరాల విశ్లేషణ 2023, 2024 2025 (సారాంశం) అయన వివరించారు. (హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, మహిళలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎన్ డిపిఎస్. ఐపిసి తదితర అన్ని విభాగాల్లో గణాంకాలు నమోదు చేయబడ్డాయన్నారు. ఎన్ డిపిఎస్ చట్టం : ముఖ్యమైన విజయాలు (2025) ఎస్పీ వివరించారు. 2025లో 135 కేసులు నమోదు కాగా 14,484.38 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకునామన్నారు. అలాగే హాషీష్ ఆయిల్: 35.61 కిలోలు స్వాధీనం చేసుకున్నామన్నారు. 358 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు.253 విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఇందులో 1596 విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 1.27 లక్షలు గంజాయి మొక్కలను సాగు నిర్మూలన చేశామన్నారు. డ్రోన్లు మరియు మానవ గూఢచారి సహాయంతో 138 గ్రామాల పరిశీల నచేయగా గంజాయి సాగు ఎక్కడా గుర్తించబడలేదన్నారు.325 కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పన ప్రత్యామ్నాయ పంటలకు 29,841 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి గంజాయి నిర్మూలనపై విజయాలు సాధించడం జరిగిందని ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. 30,005.65 కిలోల గంజాయి, 35.26 కిలోల హాషీష్ ఆయిల్ దహనం చేయడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు. అలాగే 74.41 కోట్ల రూపాయలు విలువైన ఆస్తుల స్వాదీనం చేసుకున్నామన్నారు. 41 పీ ఐటీ ఎన్ డి పి ఎస్ లు అలాగే 11 కేసుల్లో శిక్షలు ఖరారు అయ్యాయన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలు కీలక మలుపు తిరిగాయన్నారు. 2025లో చేపట్టిన భద్రతా చర్యల వల్ల ఎ ఓ బి ఎస్జెడ్సి నాయకత్వం పూర్తిగా దెబ్బతిన్నాదని ఎస్పీ స్పష్టం చేసారు. జిల్లాలో మొత్తం కేసులు: 16 ఎదురుకాల్పుల్లో 18 మృతి చెందగా 9మంది మావోయిస్టులు అరెస్టులు అయ్యారన్నారు. 49లొంగిపోవారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్: సరళతో గిరిజన యువతకు ఉపాధి: నిర్మాణ్ సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, ప్రేరణతో ఉద్యోగ మేళా (టాటా ఎలక్ట్రానిక్స్ కలిసి) నిర్వహించామన్నారు. సమావేశంలో చింతూరు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీన, చింతపల్లి డిఎస్పీ మిశ్రా, చింతూరు డిఎస్పీ బొద్దు హేమంత్,పాడేరు డి ఎస్పీ అర్ వి వి ఎస్.అభిషేక్, రంపచోడవరం డి ఎస్పీ జి. సాయి ప్రశాంత్,ఎస్పి సి ఐ అప్పలనాయుడు, సి ఐ దీన్బందు తదితరులు పాల్గొన్నారు.